ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ  fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 214 పేజీలు: 10+4 వెల: 8.00


పుతిన్‌కు ఐసిసి అరెస్టు వారంటు

మారిన హర్యానా పోలింగ్ తేదీలు

5లో


# ముంచెత్తిన వాన



మొగల్రాజపురం ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇళ్లు ధ్వంసమైన దృశ్యం

## • పొంగుతున్న వాగులు, వంకలు • విజయవాడ, గుంటూరు, విశాఖలో కుండపోత • రవాణాకు తీవ్ర అంతరాయం.. విద్యా సంస్థలకు సెలవులు

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి, భారీ వర్షాల ప్రభావం కృష్ణా, గుంటూరు, విశాఖ ఎన్టీఆర్, ఉమ్మడిగోదావరి జిల్లాలు,ప్రకాశం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలు తడిసి ముద్దయ్యాయి. ఈ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటలకు తీరని నష్టం వాటిల్లింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎపిలో పలు రైళ్లను రద్దు చేసారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసారు. వరద కారణంగా కొండ చరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారు. వారి కుటుంబాలు వొక్కింటి సీఎం చంద్రబాబు రూ.5లక్షలు నష్ట పరిహారం ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లా నల్లవాగులో ముగ్గురు గల్లంతయ్యారు. అయితే వారు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. గుంటూరు జిల్లాలో మరో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని పెదకాకాని మండలం ఉప్పలపాడు,గోళ్ళమూడి మధ్య వరద ఉధృతికి కాల్వలో కారుకొట్టుకుని పోయింది. అందులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయురాలు రఘువేంద్ర, పిల్లలు సాత్విక్, మాణ్విక్ మరణిం చినట్లు సమాచారం. నంద్యాల జిల్లా ఆత్మకూరులో భారీ వర్షానికి ఇళ్ళు దెబ్బతిన్నాయి. వర్షం దాటికి కర్నూలు నుంచి గుంటూరు వెళ్ళే ప్రధాన జాతీయ రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్‌జిల్లా గంపలగూడెం మండలం విన >>2



ఏలూరు ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఎర్రకాలువ



పెదకాకాని మండలంలో వాగులోకి కొట్టుకుపోయిన కారు

## బెజవాడలో విరిగిపడిన కొండచరియలు

### ♦ ఐదుగురు దుర్మరణం ♦ పలు ఇళ్లు నేలమట్టం ♦ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపిలేని వర్షంతో పలు చోట్ల రహదారులు చెరువులను తలిపిస్తున్నాయి. విజయవాడలోని విద్యాధరపురం, ఆర్‌ఆర్ నగర్,మొగల్రాజపురం,కొత్తపేట,కారల్ మార్క్స్, మహాత్మాగాంధీ రహదారులు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల రహదారులపై మోకాళ్ళ లోతు నీరు చేర్చింది. విజయవాడ బస్టాండ్ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో వాహనదారులు,స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామవరప్పాడు రింగ్‌రోడ్డు వద్ద భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిడమానురు వరకు వాహనాలు నిలిచిపోయాయి. భారీ వర్షాలకు మొగల్రాజపురం >>2



శనివారం విజయవాడలో బస్సులోతు వరదనీరు

## కొట్టుకుపోయిన కారు

### ముగ్గురు మృతి: మృతుల్లో ఇద్దరు పాఠశాల విద్యార్థులు

### కుండపోతతో వణికిన గుంటూరు,పల్నాడు,బాపట్ల జిల్లాలు

### కొండ చరియలు విరిగిపడి వృద్ధురాలి మృతి

### చెరువును తలపించిన కాజ టోల్‌గేట్ పరిసరాలు

### సత్తెనపల్లి-అమరావతి మధ్య నిలిచిపోయిన రాకపోకలు

**గుంటూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** గత 48 గంటల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు రాజధాని అమరావతి ప్రాంతమైన గుంటూరు జిల్లాను అతలాకుతలం చేశాయి. ఎడతెరిపిలేని భారీ వర్షంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు చోట్ల రహదారులు చెరువులను తలపించాయి. గుంటూరు జిల్లాలో ప్రధానంగా గుంటూరు–పెదకాకాని–విజయవాడ జాతీయ రహదారులన్నీ నీటమునిగాయి. ఇదిలా ఉండగా కాజ టోల్ గేట్ ప్రాంగణం శనివారం ఉదయం నుంచి వర్షం నీటితో నిండిపోయి చెరువును తలపించింది. దీంతో గుంటూరు–విజయవాడ మార్గంలో ప్రయాణికులు, వాహన >>3

## వరద సహాయక చర్యలకు ప్రత్యేక బలగాలు

### -హోం మంత్రి అనిత



**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై హోం,విపత్తు నిర్వహణ శాఖ అప్రత్తమైంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్‌లో మాట్లాడి సమీక్షించారు. ప్రాణ,ఆస్థి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. బెజవాడలో కొం చరియలు విరిగిపడి నలుగురు మృతి చెందడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు.

**భారీ వర్షాలపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష**

భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించిన ఆయన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. విజయవాడలో పలు ప్రాంతాలు నీట మునగడంపై ఆరా తీశారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో నీరు పారేలా అడ్డంకులు తొలగించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.


మా న్యన్‌హోల్స్,విద్యుత్ స్థంభాల విషయంలో అప్రమత్తం చేయాలన్నారు. ప్రజా ప్రతినిథులంతా అందుబాటులోనే ఉన్నారని, వర్ష ప్రభావం తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వారితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.

### వరద సహాయక చర్యల్లో అలసత్వం వద్దు

### సహాయక శిబిరాలు ఏర్పాటు చేయాలి

### కొండ చరియల వల్ల మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహకారం: సిఎం చంద్రబాబు

## అంతా అప్రమత్తం.. పూర్తి సాయం



**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు,వరదల సమయంలోప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చని సిఎం చంద్రబాబు సూచించారు. ఇరిగేషన్,రెవిన్యూ శాఖలు సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోందన్నారు. వీటిపై దృష్టి పెట్టాలని పరిస్థితికి అను గుణంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు.

రాష్ట్రంలో భారీ వర్షాలపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, మంత్రులు,జిల్లా కలెక్టర్లు.ఎస్పీలు ఆయా శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వర్షాలపై పరిస్థితిని ముఖ్యమంత్రి సమీక్షించారు. భారీ వర్షాలరీత్యా ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సూచనలు చేయాలన్నారు. అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది ఉండాలని చెప్పారు. మ్యాన్‌హోల్,కరెంట్ తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. భారీ వర్షాలున్న ప్రాంతాల్లో విద్యాసంసలకు సెలవు ప్రకటించాలని ఆదేశించారు. వాగులు,వంకల వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలున్నా పంపిణీలో సచివాలయ ఉద్యోగులకు సిఎం చంద్రబాబు వెసులుబాటు కల్పించారు. ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకటి రెండు రోజుల్లో పంపిణీని పూర్తి చేయచ్చని తెలిపారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకురావద్దని,టార్గెట్ పెట్టవద్దని ఆయన కలెక్టర్లను ఆదేశించారు.

వర్షాలు లేని ప్రాంతాల్లో యథావిధిగా పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉంటే ప్రజలు ఇబ్బందులను తగ్గించవచ్చును. ఇరిగేషన్, రెవెన్యూశాఖలు సమన్వయంతో చెరువులపరిస్థితిని ఎప్పటి >>2

## భారీ వర్షాలతో పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 31 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రానున్న 3 రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని వాతావరణశాఖ ఇచ్చిన ముందస్తు హెచ్చరికలతో దక్షిణ మధ్య రైల్వే నేడు, రేపు (ఈనెల 1,2 తేదీల్లో) రెండు రోజులపాటు అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ–తెనాలి–విజయవాడ మధ్య తిరిగే నంబర్ 07279/75 మెమో ప్రత్యేక రైలు సర్వీసును, గూడురు–విజయవాడల మధ్య తిరిగే నంబర్: 07458 ప్రత్యేక రైలును ఆదివారం రద్దు చేశారు.

వీటితోపాటు తెనాలి–రేపల్లె–తెనాలి మధ్య తిరిగే నంబర్: 07874/75 మెమో ప్రత్యేక రైలును, గుడివాడ–మచిలిపట్నం–గుడివాడల మధ్య తిరిగే నంబర్: 07868/69 మెమో ప్రత్యేక రైలును, భీమవరం–నిడదవోలు–భీమవరం మధ్య తిరిగే నంబర్: 07885/86 డెమో ప్రత్యేక రైలును, ఒంగోలు–విజయవాడ మధ్య తిరిగే నంబర్: 07576 మెమో ప్రత్యేక రైలును, విజయవాడ–మచిలిపట్నంల మధ్య తిరిగే నంబర్: 07898 మెమో ప్రత్యేక రైళ్లను ఆదివారం రద్దు చేయగా, మచిలిపట్నం – విజయవాడ >>2



శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కొట్టుకుంటున్న కమిషనర్ కనకారావు, డిఇ భవాని శంకర్

## మున్సిపల్ కౌన్సిల్‌లో బాహాబాహీ

### ఉపముఖ్యమంత్రి ఊరిలో ఉద్యోగుల కొట్లాట

### కమిషనర్ కనకరావు, డిఇ భవాని శంకర్ మధ్య ఘర్షణ

### నివ్వెరబోయిన కౌన్సిలర్లు, పిఠాపురం ప్రజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 31, ప్రభాతవార్త:** పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అజెండా అంశాలపై చర్చ జరుగుతుండగా, కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. కమీషనర్ కనకారావు, మున్సిపల్ డిఇ భవాని శంకర్ తీవ్ర వాగ్వాదానికి దిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఎన్నికలు సమయంలో డిఇ భవాని శంకర్ సెలవుపై వెళ్లడంతో కొంతకాలంగా ఇద్దరి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. డిఇ విధి నిర్వహణలో ఉండగా మున్సిపల్ కాంట్రాక్టర్ బిల్లులకు సంబంధించి ఇఛే ఫైల్స్‌పై కమీషనర్ సంతకాలు చేయించుకోవడం వివాదానికి దారి తీసింది. ఈ విషయంలో ఇద్దరి మధ్య మాటలు యుద్ధం చోటుచేసుకుని, చివరికి కౌన్సిల్ సభ్యులందరూ చూస్తుండగా బాహాబాహికి దిగారు. వ్యక్తిగత దూషణలు చేసుకుని కొట్టుకునే స్థాయికి దిగజారారు. కౌన్సిలర్లు ఉన్నారని కూడా చూడకుండా ఒకరిపై ఒకరు పరస్పర దాడులు చేసుకుని సమాజం సిగ్గుపడేలా ప్రవర్తించారు. సమావేశంలో ఉన్న కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఏమి చేయాలో అర్థం కాక అయోమయం పరిస్థితిలో ఉండిపోయారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి పరస్పర విభేదాలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం మంచి పని కాదని కౌన్సిలర్లు మండిపడ్డారు. ఇదిలా ఉంటే పిఠాపురం నియోజకవర్గంగా చేసుకుంటానని పిఠాపురాన్ని తన ఊరుగా మార్చుకుంటానని మాట ఇచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊరులో మున్సిపల్ ఉద్యోగులు కొట్లాట రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ కనకారావు, డిఇ భవానీ శంకర్ ఒకరిపై ఒకరు సభ్య సమాజం సిగ్గుపడేలా అధికారులు తీరు కొట్లాటతో తేటతెల్లమయ్యింది. పోరా యూజ్‌లెస్ ఫెల్లో అంటూ ఒకరు.. పనికిమాలిన వెధవ అంటూ మరొకరు పత్రికలలో వాడరాన్ని బూతులు తిట్టుకుని ఉప ముఖ్యమంత్రి ఊరుకు చెడ్డపేరు తెచ్చారని కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు వాపోయారు. ఒకరిపై ఒకరు కలబడి కొట్టుకోవడంతో ఇద్దర్ని విడదీసిన కౌన్సిలర్లు అధికారులు తీరును చూసి నివ్వెరబోయారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు వెంటనే విచారణచేపట్టారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు తీరుని తప్పు పట్టిన పిఠాపురం ప్రజలు విచారణ >>2

## చీటీ డబ్బు అడిగితే చితకబాది చంపేశారు!

### నలసానిపల్లెలో దారుణం.. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన భార్య

**గంగవరం,ఆగస్టు 31, ప్రభాతవార్త :** కష్టపడి చీటీలు కట్టి అవసరానికి చీటి పాడుకొని ఆ డబ్బు అడిగిన పాపానికి ఓ వ్యక్తిని చితకబాది చంపేసిన దారుణ సంఘటన చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటు చేసుకుంది. మృతుని భార్య ధనమ్మ ఫిర్యాదు మేరకు వివరాలిలా..వి కోట సత్యసాయి నగర్‌లో నివాసం ఉంటున్న ప్రకాష్ చెట్లు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రకాష్, ధనమ్మ దంపతులకు మండలంలోని కీలపట్ల పంచాయతీ నలసానిపల్లె గ్రామంలో బందువులు ఉన్నారు. దీంతో నలసానిపల్లె గ్రామానికి చెందిన జి.ఎస్.శంకరయ్య చీటీలు నడుపుతుండడం,అతను ఈ దంపతులకు సమీప బందువు కావడంతో శంకరయ్య వద్ద ప్రకాష్ రూ.10 లక్షలు చీటీను వేశాడు.

ప్రకాష్ తన కుటుంబ అవసరాల నిమిత్తం ఏడాది క్రితం తన చీటిని రూ.10 లక్షలకు గాను రూ.6 లక్షలకు పాడుకున్నాడు. చీటిఎత్తి ఏడాది గడుస్తున్న శంకరయ్య ప్రకాష్‌కు చీటి డబ్బులు ఇవ్వలేదు. ఇది ఇలా ఉండగా ప్రకాష్ బావ మర్ధి శోభన్‌బాబు, శారదమ్మ దంపతులకు కూడా శంకరయ్య వద్ద చీటిల డబ్బులు రూ.40లక్షలు ఇవ్వాల్సి ఉండగా శోభన్‌బాబు,శారదమ్మ దంప తులు ఈ నెల 28న నలసానిపల్లె గ్రామానికి వచ్చి శంకరయ్య తమకు ఇవ్వాల్సిన చీటి డబ్బులు గురించి అడిగితే శంకరయ్య కుటుంబ సభ్యులు సుబ్రమణ్యం స్వామి, చిన్నబిడ్డ, రాజేష్, మహేష్, సుధాకర్, రాజేంద్ర,స్వప్న,పార్వతీ,శోభలు ఆ దంపతులపై దాడి చేశారు.

దీనిపై శోభన్‌బాబు,శారదమ్మలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ >>2



మృతుడు ప్రకాష్ (ఫైల్)



ధ్వంసమైన ఇంటి శిథిలాలను తొలగిస్తున్న సహాయక బృందాలు

# కొండచరియలు

>> సున్నపుబట్టి సెంటర్ వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి.ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు.పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో శాసనసభ్యుడు గద్దె రామ్మోహనరావు పర్యటించి,బాధితులకు సహాయక చర్యలు అందజేసారు.బెంజ్ సర్కిల్ ఫ్లైఓవరు కింద భారీగా వర్షపు నీరు చేరింది.దీంతో జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు ఇబ్బంది తలెత్తింది.విజయవాడలోని దుర్గగుడి ఫ్లైవోవర్‌ను తాత్కాలికంగా మూసివేసారు.బ్రిడ్జి దగ్గర వర్షపు నీరు నిలవడంతో మూడు బస్సులు,ఒక లారీ అందులో చిక్కుకున్నాయి. దాంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. గుంటూరు నగరంలో భారీ వర్షం తీవ్ర ప్రభావం చూపిస్తోంది.గడ్డిపాడు చెరువు పొంగిపోర్లుతుంది.దీంతో సమీపంలోని ఇళ్ళలోకి నీరు చేరింది. టోల్‌ప్లాజా వద్ద జాతీయరహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గుంటూరు ఆటోనగర్,పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలు నీటమునిగాయి.వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎన్టీఆర్ జిల్లా ప్రాంతాల్లో విజయవాడ నగరం పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టరు జి.సృజన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు.జరిగిన నష్టంపై ఆరా తీసారు.కొండ ప్రాంతాలు,నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విజయవాడ సమీప ప్రాంతాలు గన్నవరం,మైలవరం,తిరువూరు,నున్న,కీసరపల్లి,గొల్లపూడి ప్రాంతాల్లో భారీ వర్షాలు ప్రభావం జనంపై తీవ్రంగా ఉంది.వర్షం తగ్గే వరకు ప్రజలు బయటకు రావొద్దని అధికారులు ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నారు.ప్రకృతి విపత్తుల శాఖ అలెర్ట్ మేసేజ్‌లు ఎప్పటికప్పుడు వేస్తున్నారు.

**ప్రకాశం బ్యారేజీకి భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు**

భారీ వర్షాలు కారణంగా ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతుంది. ప్రస్తుతం బ్యారేజీకి 3.24లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.దీంతో అప్రమత్తమైన అధికారులు మొత్తం 70 గేట్లు ఎత్తి 3.2లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భారీ వర్షాలు కారణంగా కొండ చరియలు విరిగిపడుతుండటంతో విజయవాడ దుర్గగుడి ఘాట్ రోడ్డును అధికారులు మూసివేసారు. విజయవాడ దుర్గగుడి ఫ్లైవోవరును కుడా తాత్కలికంగా మూసివేసారు.



ధ్వంసమైన ఇళ్లను పరిశీలిస్తున్న పోలీసులు

భారీ వర్షాలు కారణంగా విజయవాడ, గుంటూరు నగరాలను అతాకుతలం చేస్తున్నాయి, ఎడతెరపిలేని వర్షాలు రోడ్లతో పాటు రైలు పట్టాలను ముంచెత్తాయి.దీంతో విజయవాడ డివిజన్ పరిధిలో భద్రతా కారణాల రీత్యా పలు రైళ్ళను రద్దు చేసారు.శని,ఆది,సోమవారాల్లో 20 వరకు రైళ్లు రద్దు చేసారు.

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన మంత్రి పి.నారాయణ**

విజయవాడలో వర్షంపై అధికారులను మంత్రి నారాయణ అప్రమత్తం ఏశారు. నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్రతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజి వ్యవస్థకు ఆటంకం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.బస్‌స్టేషన్ ప్రాంతంలో వరద నీరు చేరుతున్నందున ఆ ప్రాంతాల్లో అలెర్ట్‌గా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# ముంచెత్తిన వాన

>> గడప గ్రామంలోని రాళ్ళచెరువుకు గండిపడింది.ఆయకట్టు కిందపంట పొలాలను వరద నీరు ముంచెత్తడంతో రైతులు,గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.చందర్లపాడు మండలం నందిగామ నడుమ రాకపోకలు నిలిచిపోయాయి. అడవిరావులపాడు,ముప్పాళ్ళ,చందావురం గ్రామాల వద్ద కాజ్‌వేలపైకి నల్లవాగు వరద చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కృష్ణా.గుంటూరు జిల్లాల,నది పరివాహక ప్రాంతాలకు రవాణా సదుపాయాలు లేకుండా పోయాయి. పెనుగంచిప్రోలు, కీసర, అయితవరం వద్ద మున్నేరు పొంగి ప్రవహించడంతో వాహనాల రాకపోకలు మందగించాయి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిందిజ.రెవెన్యూ అధికారులు, పోలీసులు 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను పరిస్థితులను బట్టే అనుమతిస్తున్నారు.దీంతో ట్రాఫిక్ ఇబ్బంది కలిగింది. ఆర్డీవో రవీంద్రరావు ఈ ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షిస్తున్నారు.తెనాలి డివిజన్ వర్షాలు కారణంగా పంటపోలాలు ముంపుకు గురయ్యాయి.,విశాఖ,గుంటూరు.ఎన్టీఆర్,కృష్ణా జిల్లాల్లో వర్షాలు కారణంగా విద్యాసంస్థలకు శెలవు ప్రకటించారు. ఎ,కొండూరు మండలం కృష్ణారావు పాలెం- కేశ్యాతండా మధ్య వాగులో వరద ఉధృతి పెరిగింది,దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.గంపలగూడెం మండలం తోటమూల - వినగడప మధ్య ఉన్న కట్టలేరు వాగుకు వరద పోటెత్తింది.దీంతో సమీపంలోని 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి,మచిలీపట్టణంలో భారీవర్షం పడుతుంది, శ్రీకాకుళం, విజయనగరం,తిరుపతి,నెల్లూరు,చిత్తూరు తదితర జిలాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షం ప్రభావం స్పష్టంగా ఉంది,పంటలకు ఈ వానలు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు వాపోతున్నారు.ఆయా జిల్లాల్లో అధికారులు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.



ప్రకాశం బ్యారేజినుంచి గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదలచేస్తున్న దృశ్యం

# పూర్తి సాయం

>> కప్పుడు పరిశీలించాలి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతోందన్నారు. వీటిపై దృష్టి పెట్టాలన్నారు. పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. వర్షాలు,వరదలు కారణంగా మంచినీరు,ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది.దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.అల్లూరి జిల్లాలో కలుషిత ఆహర ఘటన జరిగింది.వీటిపై అధికారులు సీరియస్‌గా దృష్టిపెట్టాలి.బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలలో జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలలో జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడా లన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు,వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దు,ఈ విషయంల కఠినంగా వ్యవహరించాలన్నారు.వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వివిధ శాఖల అధికారులు నిత్యం సంప్రదింపులు జరుపుకుని సమన్వయంతో పనిచేయాలన్నారు. తద్వారా ప్రజలకు సత్వర సాయం అందుతుంది. క్రైసిస్ మేనేజ్మెంట్ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు వర్షాలపై సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాలు, వరదలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు అలెర్ట్ మేసెజ్‌లు ఇవ్వాలి. విజయవాడలో కొండ చరియలు కూలి మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి,వరద బాధితులను సురక్షప్రాంతాలకు తరలించాలన్నారు.వారి అక్కడ అన్ని సహాయకచర్యలుండాలి.వైద్య ఆరోగ్య సేవలు ఉండాలన్నారు.విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది ఉండకూడదని స్పష్టం చేసారు.ప్రతి కుటుంబానికి కచ్చితంగా నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.ఇక రైళ్లు,బస్సులు రాకపోకలు ఆయా స్టేషన్లలో నిలిచివున్న ప్రయాణికులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.వారికి ప్రత్యామ్నయ ప్రయాణ సదుపాయాలు కల్పించాలన్నారు.అక్కడా వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్నారు.

**వర్షంలోను పింఛన్లు పంపిణీ**

ఉదయం నుండే నగదును లబ్ధిదారులకు అందచేస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాలు మినహా ఇతరచోట్ల పంపిణీ చేపట్టారు. సెప్టెంబరు 1 సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేపట్టారు. వరద ప్రాంతాల్లో ప్రజలు బయటకు రావద్దని మంత్రి సూచించారు. ప్రాణ,ఆస్థి నష్టం జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం,విపత్తు నిర్వహణ శాఖ అలర్ట్ మెసేజ్‌లు గమనించి తగినరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొండ చరియలు విరిగిపడే,లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని తెలిపారు. వర్షాన్ని లెక్కించకుండా సచివాలయ సిబ్బంది సాయంత్రం నాలుగు గంటల సమయానికి 78శాతం లబ్ధిదారులకు పెన్షన్‌ను అందించారు.

# జలదిగ్బంధంలో జడ్చర్ల

## పరవళ్లు తొక్కుతున్న దుందుభి వాగు

## పలుచోట్ల అలుగులు పారిన చెక్ డ్యాములు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త** : ఉమ్మడి మహబూబ్‌నరగ్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు ఎండతెరపి లేని వర్షం కురుసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని నూతనంగా నిర్మించిన 100పడకల దవాఖానలోకి వర్షపు నీరు చేరడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. మహబూబ్‌నగర్, జడ్చర్లలోని లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు కాలనీల్లో డ్రైనేజీలు నిండి వరద నీరు రోడ్లపైకి రావడంతో కాలనీవాసులు, పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి దుందుభీ పరవళ్లు తొక్కుతున్నది. దుందుభీపై నిర్మించిన చెక్ డ్యాంలు అలుగులు పారడంతో నాయకులు సందర్శించారు. దుందుభీ పొడవునా చెక్ డ్యాంలు అలుగు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి పాలమూరులోని చెరువులు అలుగెల్లాయి. లింగాలమండలం చెన్నం పద్మనపల్లి గ్రామాల మధ్య , ఊర్కొండ మండలం మాధారం -సిర్సవాడ మధ్య దుందుభీ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని మన్నెవాగు ఉప్పొంగడంతో ముచ్చింతల వద్ద గండిపడింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధింగా 88.3మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.

# పలు రైళ్లు రద్దు

>> మధ్య తిరిగే నంబర్: 07899 మెమో ప్రత్యేక రైలును, విజయవాడ-ఒంగోలు మధ్య తిరిగే నంబర్ 07461 మెమో ప్రత్యేక రైలు సర్వీసులను ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు రద్దు చేశారు. గుంటూరు-రేపల్లె-గుంటూరు మధ్య తిరిగే నంబర్: 07784/85, గుంటూరు-విజయవాడ మధ్య తిరిగే నంబర్: 07976, విజయవాడ-నర్సాపూర్ మధ్య తిరిగే నంబర్: 17269 ప్రత్యేక రైలు సర్వీసులను సోమవారం రద్దు చేశారు.

# బాహాబాహీ

>> అధికారులు తీసుకునే చర్యలు ఈ విధంగా ప్రవర్తించే ఉద్యోగులందరికీ గుణపాఠం కావాలని కోరుతున్నారు.

**కొట్లాటకు కారుకులపై చర్యలు తీసుకోవాలి**

శనివారం నిర్వహించిన సాధన కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ కనకారావు, డిఈ భవాని శంకర్లు కొట్లాటపై కౌన్సిల్ సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వివాదానికి కారణమైన వారిపై విచారణ అనంతరం తగు చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్లు తెలిపారు.

# దేశవ్యాప్తంగా వారం రోజులు ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలు

## తుపాను తరహాలో వస్తున్న 'ఆస్నా' ప్రభావమే

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారీ వర్షాలు వరదలతో దేశం అతలాకుతలం అవడానికిప్రధాన కారణం తుపానుతరహాలో వస్తున్న ఆస్నా ఈశాన్య అరేబియా సముద్రంలో నెలకొనడం, పాకిస్థాన్‌కోస్తా తీరం వెంబడి కదిలి పశ్చిమదిశగా సాగుతుండటంతో ఆ ప్రభావం భారత్‌పైనా పడుతోంది. దేశంలో దీర్ఘకాలిక సగటు 167.9 మిల్లీమీటర్లలో 109శాతం వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ డైరెక్టర్‌జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. గడచిన ఆరు గంటల్లో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తున్నాయి.

ఈశాన్యం, పరిసరాల్లోని వాయవ్య అరేబియా సముద్రంలో కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. గుజరాత్‌లోని నాలియా, పాకిస్థాన్‌లోని కరాచి, ఆగ్నేయంలో ఉన్న పాస్ని ఒమన్‌లోని మసట్ దేశాల్లోని తీరప్రాంతాల్లో భారీ ప్రభావం చూపిస్తోంది. పశ్చిమదిశగా సాగుతూ వాయవ్యం వైపుకు మళ్లి ఆపై ఈశాన్య, వాయవ్య అరేబియా సముద్రంలోనే కేంద్రీకృతం అవుతుందని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. సెప్టెంబరు రెండవ తేదీవరకూ కూడా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయనిఅలాగే ఆస్నా ప్రభావం కూడా ఉంటుందని వెల్లడించారు. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతాల్లోని బంగాళా ఖాతంలో అల్పపీడనం నెలకొనడంతో వర్షాలు కురుస్తున్నాయి. ఆస్నా ప్రభావంతో వచ్చే ఏడురోజులపాటు తేలికపాటినుంచి ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలుగా మారే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కోస్తా కర్ణాటక, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానామ్, లక్షద్వీప్, కేరళ, మాహే ద్వీపకల్ప ప్రాంతాల్లో భారీ వర్షాలుంటాయి. అలాగే తెలంగాణ, కర్ణాటక లోతట్టు ప్రాంతాలు, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్‌ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖప్రకటించింది. ఆదివారం తెలంగాణ, కోస్తా ఆంధ్ర, యానామ్ ప్రాంతాల్లో భారీ వర్షాలుంటాయి. అలాగే రానున్న రెండుమూడురోజులపాటు కోస్తా కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలుంటాయి. వచ్చే ఏడురోజుల్లో కేరళ, మాహేప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మృత్యుంజయ్‌కోరారు. పశ్చిమ, మధ్యభారత్‌లో వారం మొత్తం ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలుంటాయి వెల్లడించారు.

పశ్చిమమధ్యప్రదేశ్; మరాట్వాడా ప్రాంతాల్లో ఒకటి, రెండు తేదీల్లోను, విదర్భలో మరో రెండురోజులపాటు, ఛత్తీస్‌ఘర్, గుజరాత్ రీజియన్‌లో నాలుగో తేదీవరకూ వర్షాలుంటాయి. ఇక అండమాన్ నికోబార్‌దీవులు, ఒడిశాల్లో కూడా వర్షాలుంటాయి. ఈశాన్య భారత్‌తోపాటు పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్‌లలో కూడా ఈ వారంలో భారీవర్షాలుంటాయని అంచనావేసారు.

బెంగాల్‌సిక్కిం, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవుల్లో ఐదో తేదీ వరకూ చెదురుమదురు వర్షాలతోపాటు భారీ అతిభారీ వర్షాలుంటాయి. వాయవ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గంటకు 45నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు 65 కిలోమీటర్లవరకూ పెరుగుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశాప్రాంతా లకు ఈ ప్రభావం ఉంటుంది. జమ్ముకాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్టాన్; ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్ ప్రాంతాలతోపాటు ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, పంజాబ్ పశ్చిమరాజస్థాన్‌లలో ఈవారం మొత్తం వర్షాలుంటాయని అంచనావేసారు. రానున్న ఏడురోజుల్లో తూర్పురాజస్థాన్ ప్రాంతంలో భారీ వర్షాలుంటాయి.

# చితకబాది చంపేశారు!

>> నెల 29న ప్రకాష్,ధనమ్మ దంపతులు కూడా తమకు ఇవ్వాల్సిన చీటి డబ్బు తమకు ఇవ్వాలని చీటి నిర్వాహకుడు శంకరయ్య ఇంటి వద్దకు వెళ్లి అడగగా ఆగ్రహించినశంకరయ్య కుటుంబ సభ్యులు ప్రకాష్,ధనమ్మ దంపతులను కూడా విచక్షణ రహితంగా చితకబాదారు.దీంతో ఆ దంపతులు జరిగిన విషయాన్ని వారి కుటుంబసభ్యులకు, గ్రామ పెద్దలకుచెప్పగా ఏదో ఆవేశంలో పొరబాటు జరిగిందని నచ్చచెప్పి ఈనెల 30న రాత్రి నలసాని పల్లె గ్రామంలో ఇరుగ్రామాల పెద్దలసమక్షంలో పంచాయతీ మాట్లాడుతుండగా ప్రకాష్ ఒక్కసారిగా కుప్పకూలి కిందకు పడిపోయాడు.దీంతో కుటుంబ సభ్యులు వెంటనే పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ప్రకాష్ మృతి చెందాడు.దీంతో మృతుని భార్య ధనమ్మ,కుటుంబ సభ్యులు శంకరయ్య కుటుంబ సభ్యుల దాడి కారణంగానే తనభర్త మృతిచెందాడని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి తె.5.22
ఆశ్లేష రా.9.48
వర్జ్యం ఉ.9.35-11.20
దు.సా.4.46-5.36
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి - వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** ఉద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మిథునం:** పారిశ్రామిక, కళారంగాలవారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**సింహం :** సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** ఉద్యోగావకాశాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం:** ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహనయోగం.

**కుంభం :** రాజకీయ, కళ, పారిశ్రామిక రంగాలవారికి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/08/2024
M.R.P. `.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 362700
2nd Prize Rs.7000/- 29173
3rd Prize Rs.3500/-
11460 24940 36899 49084 52324
57519 59414 63982 85603 92441
4th Prize Rs.200/-
1045 1702 2512 2530 2895
2940 3265 4242 4431 8380
5th Prize Rs.100/-
0066 1106 1542 3949 4550
4739 4802 7693 8008 9318
6th Prize Rs.50/-
0021 2029 3728 4983 6626 8002
0167 2064 3796 5008 6754 8191
0263 2126 3818 5079 6789 8253
0935 2186 3848 5095 6918 8273
0938 2468 3975 5207 6946 8359
1142 2596 3996 5277 7080 8501
1169 2668 4049 5506 7257 8575
1186 2692 4084 5538 7322 8757
1258 3078 4229 5626 7508 8779
1326 3165 4312 5671 7677 9236
1379 3439 4364 5990 7688 9431
1487 3453 4435 5996 7742 9514
1629 3475 4471 6169 7927 9595
1706 3547 4519 6284 7934 9754
1852 3611 4643 6402 7957 9841
1867 3624 4726 6454 7967
1896 3657 4932 6575 7979

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 408752
2nd Prize Rs.7000/- 88971
3rd Prize Rs.3500/-
01965 15927 31204 37661 39541
50806 55870 66457 94621 96891
4th Prize Rs.200/-
0523 2040 2942 3660 4542
5592 5789 5814 7093 7724
5th Prize Rs.100/-
0452 0704 1333 3206 5895
7131 7790 8046 8223 9860
6th Prize Rs.50/-
0009 2618 3836 5003 6580 8883
0243 2639 3890 5296 7132 8940
0350 2679 3957 5334 7323 9070
0422 2743 4115 5399 7385 9219
0440 2912 4131 5461 7422 9231
0451 2914 4133 5466 7637 9387
0593 3129 4183 5485 7672 9402
0761 3171 4185 5507 7817 9417
0942 3207 4196 5724 7847 9420
1275 3209 4225 5866 7947 9477
1307 3378 4278 6003 7958 9602
1503 3623 4368 6094 8166 9708
1610 3641 4607 6185 8227 9787
1742 3738 4774 6254 8542 9794
1761 3752 4914 6319 8778 9887
2212 3818 4998 6362 8809
2260 3824 4999 6572 8875

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 830562
2nd Prize Rs.7000/- 97366
3rd Prize Rs.3500/-
06809 12203 26193 28168 42204
62676 72880 74426 75083 76621
4th Prize Rs.200/-
0460 2051 2352 3667 4042
7107 7295 7441 7804 8804
5th Prize Rs.100/-
1732 1888 2216 2453 4821
5410 7130 7290 7719 8793
6th Prize Rs.50/-
0018 1743 4522 5731 6964 7669
0120 2015 4575 5757 7004 7671
0283 2018 4622 5775 7038 7980
0335 2150 4630 5789 7050 8045
0427 2179 4740 5932 7095 8117
0513 2388 4794 6042 7117 8170
0628 2523 4798 6236 7154 8287
0673 2557 4880 6333 7175 8593
0735 2774 5255 6355 7200 8751
0971 2816 5321 6356 7237 9275
1107 3474 5425 6441 7280 9336
1228 3717 5470 6509 7321 9568
1316 3795 5488 6669 7374 9682
1370 3888 5558 6737 7477 9824
1548 4320 5662 6771 7552 9878
1559 4456 5663 6826 7562
1620 4513 5695 6907 7623

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 289418
2nd Prize Rs.7000/- 06526
3rd Prize Rs.3500/-
02877 08065 10398 10805 12590
19297 21236 34379 58952 65445
4th Prize Rs.200/-
0526 0889 2467 3031 4998
5100 6509 6718 7823 8384
5th Prize Rs.100/-
0086 0298 0593 0715 1702
5049 5944 6566 8977 9199
6th Prize Rs.50/-
0118 1995 3635 4737 6569 8358
0399 2020 3639 4990 6646 8429
0562 2033 3668 5042 6647 8479
0700 2237 3800 5043 6730 8590
0753 2276 3962 5061 6768 8707
0771 2690 3981 5092 6949 8727
0828 2711 4124 5132 7176 8756
0835 2785 4209 5243 7713 8821
0906 2802 4273 5330 7804 8854
1027 3099 4309 5472 7859 9034
1031 3140 4342 5802 7968 9095
1111 3204 4382 5854 7976 9375
1136 3205 4383 6008 8016 9710
1432 3503 4481 6013 8108 9747
1462 3583 4515 6063 8226 9976
1689 3592 4563 6354 8235
1912 3603 4566 6388 8279

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 556960
2nd Prize Rs.7000/- 66608
3rd Prize Rs.3500/-
10272 11054 26340 31228 47860
51022 52191 76942 95905 98930
4th Prize Rs.200/-
0158 1045 1406 1866 2001
2858 5068 5892 7179 9678
5th Prize Rs.100/-
0421 2253 2575 3250 4122
4162 6084 7965 8052 8997
6th Prize Rs.50/-
0027 2083 3965 5888 6927 8489
0104 2251 4045 5895 6990 8577
0183 2264 4277 5933 7041 8606
0325 2390 4334 6023 7580 8644
0442 2597 4438 6110 7587 8795
0666 2609 4620 6134 7783 8848
0690 2698 5006 6188 7820 8849
0859 2777 5173 6348 7947 8883
1000 2838 5322 6356 8021 9025
1137 3154 5373 6396 8079 9253
1142 3389 5550 6450 8089 9452
1666 3404 5639 6477 8138 9472
1800 3473 5652 6488 8267 9768
1876 3498 5701 6528 8360 9841
1900 3641 5824 6575 8361 9853
1946 3739 5865 6738 8450
1971 3797 5877 6757 8481

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 982841
2nd Prize Rs.7000/- 22983
3rd Prize Rs.3500/-
09801 12552 46347 47065 47745
48042 59741 59749 64601 77885
4th Prize Rs.200/-
0508 1530 2663 3494 4778
5011 6118 6892 7447 8594
5th Prize Rs.100/-
1303 1593 1790 1859 3261
4614 5833 7091 7754 8630
6th Prize Rs.50/-
0046 1705 3540 5324 6491 8414
0134 1941 3648 5498 6547 8479
0250 2012 3748 5501 6568 8528
0326 2043 3867 5511 6816 8774
0428 2059 3988 5637 6826 8782
0803 2172 4114 5649 6915 8944
0869 2312 4383 5656 6948 8950
1028 2554 4384 5663 7036 8956
1109 2593 4424 5679 7188 9042
1346 2882 4711 5695 7242 9169
1372 2923 4814 5875 7723 9187
1455 2930 4851 5898 7911 9376
1464 3011 5058 5920 8061 9439
1475 3140 5134 5923 8146 9596
1546 3311 5164 6185 8194 9832
1617 3394 5251 6322 8223
1634 3473 5293 6360 8297

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/08/2024
M.R.P. `.2/-

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 782704
2nd Prize Rs.7000/- 93567
3rd Prize Rs.3500/-
05574 15034 35222 57492 80123
90832 92003 95156 95190 99787
4th Prize Rs.200/-
0854 0917 1018 1865 2726
3910 5202 7922 9264 9425
5th Prize Rs.100/-
2102 3572 4365 6686 7243
7507 8229 9008 9502 9964
6th Prize Rs.50/-
0106 1477 3491 5085 6507 8538
0110 1491 3708 5433 6710 8583
0263 1626 3892 5504 6746 8676
0388 1830 3895 5579 6762 8806
0428 1845 3916 5657 6825 8829
0590 1874 3923 5669 7154 8964
0746 1927 3968 5758 7269 9355
0795 2232 4026 5826 7397 9456
0813 2473 4133 5841 7848 9462
0831 2556 4140 6033 7849 9585
0964 2767 4232 6074 7852 9601
1068 2788 4265 6082 7917 9811
1071 3084 4612 6107 7951 9888
1158 3096 4627 6182 8064 9947
1248 3234 4763 6283 8080 9993
1329 3433 4935 6319 8265
1443 3471 5046 6483 8467

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 879627
2nd Prize Rs.7000/- 71310
3rd Prize Rs.3500/-
13355 15313 21995 27270 58363
61052 65567 70284 75697 88893
4th Prize Rs.200/-
0494 1916 1962 2607 3683
4791 5860 6282 6976 8167
5th Prize Rs.100/-
1269 1575 2207 2649 2851
3901 4253 4737 5651 7837
6th Prize Rs.50/-
0063 1292 3307 5070 6716 8004
0155 1538 3761 5072 6730 8173
0303 1693 3790 5453 6843 8373
0440 1872 3876 5463 6868 8440
0526 1890 3877 5544 7043 8592
0592 1900 3922 5602 7328 8667
0838 1907 4032 6013 7339 8668
0842 2258 4037 6055 7352 8737
0929 2282 4124 6090 7488 8964
0940 2340 4353 6176 7584 9045
0957 2349 4386 6225 7652 9602
0984 2532 4457 6385 7657 9697
1048 2683 4524 6387 7672 9704
1084 2738 4565 6471 7728 9849
1204 2742 4654 6524 7883 9983
1211 3005 4962 6549 7936
1245 3168 4982 6654 7970

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 984167
2nd Prize Rs.7000/- 34072
3rd Prize Rs.3500/-
09703 13081 26882 27025 32724
36946 44014 58736 61206 97983
4th Prize Rs.200/-
0590 0940 1754 2361 2546
5033 5054 5125 7798 8618
5th Prize Rs.100/-
0535 0720 2038 3304 5534
5925 6874 8343 8369 9954
6th Prize Rs.50/-
0172 1631 3157 4702 6974 8291
0239 1655 3297 4786 6999 8296
0270 1697 3442 5028 7137 8383
0299 1751 3491 5032 7143 8458
0422 1766 3492 5432 7249 8510
0494 1843 3538 5438 7379 8711
0495 1870 3604 5793 7499 9129
0551 2000 3619 6064 7587 9184
0572 2212 3678 6166 7607 9457
0690 2388 3804 6377 7958 9481
1110 2485 4081 6550 7998 9603
1137 2507 4147 6573 8015 9691
1232 2639 4164 6784 8097 9731
1355 2777 4246 6785 8104 9816
1470 2791 4306 6844 8169 9983
1516 2919 4609 6884 8204
1598 2981 4623 6904 8264

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 874536
2nd Prize Rs.7000/- 55050
3rd Prize Rs.3500/-
03085 06604 07510 35830 47571
49415 67316 86703 94588 96183
4th Prize Rs.200/-
0983 1586 2786 2861 2923
3930 4032 5513 6551 6590
5th Prize Rs.100/-
1077 1271 1280 2607 3109
3911 4702 6016 6063 6856
6th Prize Rs.50/-
0079 1666 2955 5486 6755 8214
0097 1670 3025 5594 6780 8599
0101 1750 3055 5622 6783 8720
0163 1769 3067 5627 6803 8904
0173 1780 3261 5671 6817 9077
0178 1867 3299 5777 6844 9115
0384 1913 3414 5947 7066 9120
0447 2095 3474 6037 7091 9153
0715 2197 3765 6211 7269 9511
0725 2295 4001 6241 7336 9605
0967 2297 4063 6317 7384 9668
1055 2306 4358 6361 7434 9767
1158 2411 4529 6454 7493 9865
1222 2439 4593 6493 7965 9883
1283 2475 5193 6572 7970 9970
1295 2585 5196 6584 8022
1466 2801 5296 6585 8212

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 153101
2nd Prize Rs.7000/- 97586
3rd Prize Rs.3500/-
18202 29569 31259 42176 53852
64695 75464 75741 86748 97754
4th Prize Rs.200/-
0637 0770 1656 2846 5244
6291 6382 8548 8557 9028
5th Prize Rs.100/-
2037 3216 4563 5386 5414
5459 6822 7049 7316 7636
6th Prize Rs.50/-
0043 0830 3401 4808 6486 8224
0112 0924 3635 4885 6722 8306
0160 1127 3710 4898 6763 8784
0177 1484 3792 4996 6829 8793
0240 1587 3851 5074 6945 8863
0323 1672 3985 5103 7032 8940
0375 1731 4023 5216 7111 9044
0424 2049 4069 5265 7115 9203
0481 2325 4115 5332 7155 9257
0485 2344 4125 5440 7312 9430
0557 2540 4148 5745 7356 9541
0561 2614 4249 5753 7381 9810
0602 2960 4450 5803 7462 9848
0643 2965 4473 5818 7482 9945
0728 3021 4486 6087 7506 9959
0782 3133 4637 6378 7866
0805 3311 4647 6421 8038

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863450
2nd Prize Rs.7000/- 96443
3rd Prize Rs.3500/-
17431 17924 28468 39661 41533
52625 63611 74246 74752 85652
4th Prize Rs.200/-
0707 1948 2473 2769 5186
6665 6949 7194 7321 8180
5th Prize Rs.100/-
0244 1462 2209 2744 4658
4781 7344 8442 8716 8846
6th Prize Rs.50/-
0411 1724 3692 5092 6980 8652
0473 1787 3926 5121 7083 8772
0670 1880 4154 5207 7162 8785
0687 1932 4201 5289 7164 8801
0728 2031 4219 5334 7178 8968
0821 2089 4329 5523 7474 9122
0893 2394 4353 5580 7503 9141
1149 2508 4470 5660 7570 9162
1166 2615 4558 5993 7650 9210
1244 2624 4592 6109 7693 9211
1410 2643 4640 6280 7795 9271
1445 2694 4731 6377 8003 9311
1515 2743 4739 6420 8113 9530
1518 2817 4750 6541 8168 9604
1615 3209 4795 6677 8223 9634
1636 3313 4883 6756 8338
1653 3502 5063 6890 8357

# మంగళగిరిలో పరిస్థితుల పర్యవేక్షణ

## - మంత్రి లోకేష్ ఆదేశాలతో సహాయక చర్యలు

### - కొత్తపేటలో కొండచరియలు విరిగిపడి మృతిచెందిన నాగరత్నమ్మ కుటుంబానికి రూ.5లక్షల పరిహారం

**గుంటూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో వరద సహాయక చర్యలను అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తునాననరు. టిడిపి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ద్వారా గంట గంటకు పరిస్థితిని మంత్రి లోకేష్ సమీక్షిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. మంత్రి ఆదేశాలతో వరద ముంపు ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన ఆహారం, మంచినీరు సరఫరా చేశారు. స్థానిక నాయకుల ద్వారా తాడేపల్లి నులకపేట క్వారీ ఏరియాలో భోజనాలు పంపిణీ చేయించారు. డోలాస్ నగర్‌లో రోడ్డుపై అడ్డంగా చెట్లు పడిపోవటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచరం తెలుసుకున్న వెంటనే చెట్లు తొలగించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో రోడ్డుపై పడిన చెట్లను సిబ్బంది తొలగించారు. ఆత్మకూరులో కాలువ కట్ట తెగి నిర్వాసితులైన దాదాపు వందమందికి ఆత్మకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతోపాటు నియోజకవర్గంలోని మరికొన్ని పాఠశాలల్లో ఆశ్రయం కల్పించారు. వారికి అవసరమైన ఆహారాన్ని టిడిపి నాయకులు, సచివాలయం సిబ్కబ్బంది అందించారు. నవులూరులో పోతురాజు చెరువు నిండి కట్టపై నుంచి నీరు కారవటంతో పగిలిన తూములను తొలగించి నీరు సులభంగా బయటకు పోయేలా చర్యలు చేపట్టారు. బకింగ్‌హాం కెనాల్‌కు పెద్దఎత్తున చేరిన వరదనీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. టిడ్కో గృహ సముదాయాల్లో పెద్దఎత్తున వరదనీరు చేరటంతో క్రేన్స్ల వినియోగించి వరదనీటిని మళ్లించారు.


నది కాదు రోడ్డె!(కుంపిని వాగు ప్రభావం)

# ఏలూరు జిల్లాలో కుంభవృష్టి

## హోరెత్తిన వర్షం పోటెత్తిన ఏర్లు

## జిల్లా కేంద్రంలో వాన బీభత్సం

**ఏలూరు,ఆగష్టు 31 ప్రభాతవార్త:** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గడిచిన 48 గంటల్లో భారీ వర్షపాతం నమోదయ్యింది.ఏజెన్సీ నుండి తీరం వరకు వర్షం హోరెత్తడంతో ఏర్లుపోటెత్తాయి. ఏలూరు,జంగారెడ్డిగూడెం,కైకలూరు,నరసాపుర, భీమవరం డివిజన్లలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది.ఆకాశం చిల్లుపడిందా! అన్న ట్లుగా తెల్లవార్లు వర్షం జోరుగా కురిసింది దీంతో శనివారం ఉదయానికి పశ్చిమ గోదావరిలో అత్యధిక వర్షపాతం పాలకొల్లు,నరసాపురంలో నమోదయ్యింది 15 నుండి 20 సెం.మీ మధ్య వర్షంపడగా యలమంచిలి,భీమవరం, పెను మంట్ర, వీరవాసరం మండలాలలో 10సెం.మీ పైగా వర్షపాతం నమోదయ్యింది. ముదినేపల్లిలో 18సె.మీ వర్షపాతం నమోదు కాగా కైకలూరు,మండవల్లి,కలిదిండి,ఆగిరివల్లి మండలాల్లో 11 నుండి 13 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది. శనివారం అంతా వర్షం పడుతూనే ఉంది. భారీ వర్షాలతో రెండు జిల్లాలలోను జలాశయాలు,మురుగు కాలువులు పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల రోడ్లపై చేపలు దొరకడంతో నెట్లతో చేపలను పట్టడం మొదలుపెట్టారు. ఏలూరు జిల్లా దాదాపుగా కొల్లేరుగా మారింది. ఎర్రకాలువ జలాశయం పోటెత్తడంతో డ్యాం నుండి గంటకు 2022 క్యూసెక్కుల నీరును విడుదల చేసారు. చాట్రాయి,ఆగిరివల్లి,నూజివీడు మండలాలలో వర్షం కారణంగా రోడ్లు చెరువులుగా మారాయి.కైకలూరు, ముదినేపల్లి, ఏలూరు, నూజివీడు ప్రాంతాలలో పలు రహదారుల రాకపోకలు నిలిచిపోయాయి. నల్గొండపల్లి వద్ద కుంపిని వాగు పొంగడంతో రహదారి నదిగా మారి రాకపోకలు నిలిచి పోయాయి.భారీవర్షం కారణంగా మార్కెట్లు వెలవెలపోయాయి. బస్‌స్టాండ్‌లు ఖాళీగా కనబ డ్డాయి కాగా సార్వా వరిచేలు పల్లపు ప్రాంతా లలో చెరువులుగా మారాయి.దాదాపు 10వేల పైగా ఎకరాలు ముంపు బారిన పడ్డాయని అధికారులు తెలిపారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం - తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఉన్న సవాళ్లలో మత్తుపదార్థాలు ఒకటని, ఈ పెనుభూతాన్ని సమూలంగా పారద్రోలాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం "నాషా ముక్త్‌భారత్ అభియాన్"మాదకద్రవ్యాల రహిత భారత్‌గా తీర్చిదిద్దాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం తిరుపతి జిల్లాలో ఎస్వీయూనివర్సిటీ, వివిధ కళాశాలల విద్యార్థులతో, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పోలీసుశాఖ సంయుక్తంగా మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్‌గా ,మాదక ద్రవ్యరహిత తిరుపతిగా ర్యాలీని చేపట్టామన్నారు. ఈ ర్యాలీని ఎస్వీయూనివర్సిటీ నుండి ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుపతి డిఎస్పీ జె.వెంకటనారాయణ, రామకృష్ణమాచారి, అధ్యాపకులు పాల్గొన్నారు. సే నోటుడ్రగ్స్-డ్రగ్స్



కిల్స్ యు స్లోలీ నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. తిరుపతి జిల్లాలో మత్తుపదార్థాలు, డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం ఉంటే హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

# టోల్‌గేట్‌లో లారీ యజమానులు ధర్నా

## - మంత్రి ఆదేశాలతో టోల్‌ఫీజులు తగ్గింపు


టోట్‌గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న లారీ యజమానులు

**లేపాక్షి, ఆగస్టు 31 ప్రభాతవార్త** శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి మండలంలోని చోళసముద్రం టోల్‌ప్లాజాలో వాహనాలకు సంబంధించి రుసుమును అధికం చేశారని నిరసిస్తూ లారీ యజమానులు, కార్మికులు టోల్‌గేట్ వద్ద లారీలను రహదారికి అడ్డు పెట్టి శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యజమానులు మాట్లాడుతూ ప్రస్తుతం డీజిల్‌తో పాటు ట్యాక్స్ లు కూడా అనూహ్య రీతిలో పెరిగాయని ప్రస్తుతం వాటికి తోడు టోల్‌ఫీజులు కూడా పెరగడంతో తమకు భరించడం తడిసి మోపడవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు రెండు గంటల పాటు లారీ యజమానులు నిరసన వ్యక్తం చేశారు. చిలమత్తూరు పర్యటనకు విచ్చేసిన మంత్రి సవితమ్మ విషయం తెలుసుకుని టోల్‌గేట్ వద్దకు చేరుకుని జాతీయ రహదారి టోల్ నిర్వాహకులతో చర్చించి టోల్ ఫీజులు తగ్గే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు లారీ యజమానులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి:మంత్రి అనగాని



**సచివాలయం,ఆగస్టు 31,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.అత్యవసరం అయితే తప్పించి ఎవరూ బయటకు రావోద్దు,జలమయమైన లోతట్టు ప్రాంతాల్లో రోడ్డు,రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడకుండా రెవెన్యూ,యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడిన చోట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలి,వర్షాలకు ఉధృతంగా ప్రవహించే వాగుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏరా ్పటు చేసిప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి.పలు చోట్ల విష జ్వరాలు ప్రబలిన నేపధ్యంలో మున్సిపల్ సిబ్బంది అలర్ట్‌గా ఉండాలి.గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి.ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలి.

అలాగే ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో చెరువులు నిండుతాయి.అలాంటి చోట్ల నీటిపారుదల శాఖ అధికారులు చెరువులను నిత ్యం పర్యవేక్షించాలి.

అవసరమైతే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి.అలాగే పెన్షన్ పంపిణీ సమయంలో ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా రెవెన్యూ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి.భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో పాఠశాలలకు శెలవు ప్రకటించాలి.

మత ్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళకుండా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్ళినవారు జాగ్రత్తగా తీరం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

# నూజివీడు ట్రిపుల్ ఐటిని దారిలో పెడతాం

## కళాశాల వ్యవహారంలో సిఎం సీరియస్, పనిచేయని కాంట్రాక్టర్లకు గుడ్‌బై:మంత్రి పార్ధసారధి

**ఏలూరు,ఆగష్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కళశాలలు, హాస్టల్స్ కొన్ని తీవ్రమైన సమస్యల్లో చిక్కుకున్నాయి. ఒక దాని వెంట ఒకటి తెరపైకి వస్తున్నాయి.ఇందులో నూజివీడు ట్రిబుల్ ఐటీ వ్యవహారం తెలిసిందే దీనిపై రాష్ట్ర సమాచార శాఖామంత్రి కొలుసు పార్ధసారధి దృష్టిపెట్టారు. ప్రతీష్ఠాకరమైన ట్రిబుల్ ఐటీ జ్వరాలు, పారిశుద్యం,క్యాంటీన్ సమస్యలతో అప్రతిష్టగా మారింది.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖా మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారు.ఈ క్యాంపస్‌లో శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కూడా కలవడంతో విద్యార్థుల సంఖ్య 8వేలకు పెరిగింది. సంఖ్యాపరంగా విద్యార్థులు పెరగడం,వసతులు తగ్గడంతో సమస్యలు జోరందుకున్నాయి.ట్రిబుల్ ఐటీని దారిలో పెట్టేందుకు మంత్రి పార్ధసారధి నడుం బిగించారు. శనివారం ఆయన ఆకస్మికంగా క్యాంపస్‌ను తనిఖీ చేసారు. త్రాగునీరు, అల్పాహారం,పారిశుద్యం,వాష్‌రూమ్స్ తనిఖీ చేసారు. మెస్‌హాలు,కిచెన్ రూం పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చారు. సాంకేతికతను జోడించి అన్నీ విభాగాలలోను మెరుగైన పరిస్థితి తేవాలన్నారు. ప్రతి మెస్‌కు ఔట్‌సోర్సింగ్ పద్దతిలో ఫుడ్ టెక్నాజిస్ట్‌ను నియమించ మన్నారు. ఆహార పదార్థాలను రుచి చూసారు.ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి పర్యవేక్షన జరిపారు. నాణ్యమైన త్రాగునీరు అందించమని సూచన చేసారు.


విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న మంత్రి

# వాగులోకి కొట్టుకుపోయిన కారు

>> దారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొనాల్సి వచ్చింది. కాగా భారీ వర్షాలకారణంగా గుంటూరులోని గడ్డిపాడు చెరువు పొంగిపోర్లుతోంది. సమీంలోని ఇళ్లన్నీ వర్షపునీటితో నిండిపోయాయి. ప్రజలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇక్కట్లకు లోనయ్యారు. దీంతో కాలనీలో స్థానిక తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ పర్యటించిన ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా గుంటూరు ఆటోనగర్, పెదకాకాని పోలీసు స్టేషన్ ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి.నంబూరు గ్రామంలోని చెరువు పొంగిపోర్లటంతో గ్రామంలోని నివాస గృహాల్లోకి వాన నీరు చేరింది. అంతేకాకుండా గ్రామంలోని వీధులన్నీ జలమయం అయ్యాయి.

**గుంటూరు కార్పొరేషన్ రోడ్డులో మోకాళ్లలోతు నీరు:**

గుంటూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద భారీ వర్షాలకు మోకాళ్లలోతు నీరు చేరుకుంది. దీంతో ప్రజల రాకపోకలు, వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. అంతేకాకుండా నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉండేఈ ప్రాంతం శనివారం నాటి భారీ వర్షం కారణంగా మరింత జఠిలమైంది. సిటీలోని శివారు కాలనీలు భారీ వర్షం నీటితో ముంచెత్తింది. ఇళ్లలోకి వర్షం నీరు చేరటంతో నివాసితులు ఇబ్బందులు పడ్డారు. అయితే విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు.

**వాగులోకి కొట్టుపోయిన కారు: ముగ్గురు మృతి**

పెదకాకాని మండలం ఉప్పలపాడు సమీపంలోని వాగులో కారు కొట్టుకుపోయింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిసునతన్న ముగ్గురు మృతిచెందారను. నంబూరులోని ఓ పాఠశాలలో



ఉప్పలపాడుకు చెందిన రాఘవేంద్ర టీచర్‌గాపనిచేస్తున్నారు. శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కారణంగా పాఠశాల యాజమాన్యం శెలవు ప్రకటించటంతో అదే పాఠశాలకు చెందిన ఉప్పలపాడు వాస్తవులు అయిన ఇద్దరు విద్యార్థులను తీసుకుని రాఘవేంద్ర స్వగ్రామానికి బయలుదేరారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికీ ఆగకుండా కారును నడపటంతో వరద ఉధృతికి కారు కొట్టుకు పోయింది. ఈ దుర్ఘటనలో రాఘవేంద్రతోపాటు కారులో ఉన్న విద్యార్థులు సాత్విక్, మాన్విక్‌లు మృతిచెందారు. స్థానికుల సహకారంతో కారుతోపాటు వాగులో కొట్టుకుపోయిన మృతదేహాలను వెలుపలికి తీశారు.

**ప్రమాదకరస్థాయిలో పొట్టేళ్ల వాగు ప్రవాహం:**

భారీ వర్షాల కారణంగా మంగళగిరి నియోజకవర్గం, రాజధాని ప్రాంతం అమరావతిలోని పొట్టేళ్ల వాగు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. రత్నాల చెరువులోని నీరు సమీప నివాస గృహాలకు చేరటంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. టిడ్కో, తాడేపల్లిలోని ప్రాంతాల్లోని నివాస గృహాలు నీటమునిగాయి. బాపట్ల జిల్లాలో శనివారం తెల్లవారుజామునుంచి భారీ వర్షం కురుస్తోంది. వేమూరు నియోజకవర్గం కొల్లూరలో రహదారులన్నీ జలమయం అయ్యాయి. అదేవిధంగా చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, చినగంజాం, మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, అద్దంకి, కారంచేడు, రేపల్లె, నగరం ప్రాంతాల్లో భారీగా కుండపోత కురుస్తూనే ఉంది. దళితవాడలోని రైతు సేవా కేంద్రంలోకి భారీగా వర్షం నీరు చేరింది.

**వర్షం నీటిలో దిగ్బంధమైన ఆర్టీసీ బస్సు:**

పల్నాడు జిల్లాలో భారీ వర్షం నమోదైంది. ప్రధాన రహదారున్నీ పూర్తిగా జలమయం అయ్యాయి. ప్రధానంగా వాగులు, వంకలు పొంగిపోర్లు తున్నాయి. అచ్చంపేట రహదారిపై 4 అడుగల మేర నీరు ప్రవహిస్తోంది. దీంతో శనివారం నాడు ప్రయాణికులు, స్థానికులు, పలువురు విద్యార్థులతో వచ్చిన ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకు పోయింది. దీంతో ఆఘమేఘాల మధ్య ట్రాక్టర్ సాయంతో బస్సును వరద నీటి ఉధృతి నుంచి బయటకు చేర్చారు. పల్నాడు జిల్లాలోని కొన్ని గ్రామాలు కూడ నీట మునిగాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి-అమరావతి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇక్కడి వంతెనపై నీరు ప్రవహించటంతో తీవ్ర అంత రాయం ఏర్పడింది. మరోవైపు పంటపొలాల్లో వర్షపునీరు చేరటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# తిరుమల సమాచారం

## నేడు శ్రీవారి పుష్కరిణి పునఃప్రారంభం

### - పుష్కరిణి హారతి పునరుద్ధరణ



**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగవైకుంఠం తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణి ఆదివారం ఉదయం నుండి భక్తులకు అందుబాటులోకి రానుంది. వెంకన్నసాలకట్ల వార్షిక బ్రహ్మో త్సవాల నేపథ్యంలో నెలరోజులుగా స్వామి వారి పుష్కరిణిని టిటిడి మూసివేసిన విషయం విదితమే. నెలరోజులపాటు స్వామి పుష్క రిణిని మరమ్మతులు చేపట్టారు. దాదాపు వందమంది కార్మికులు రాత్రింబగళ్ళు కష్టపడి స్వామిపుష్కరిణి శుద్ధి కార్యక్రమం పూర్తి చేశారు. పుష్కరిణి చుట్టూ మెట్లకు బంగారు రంగులు వేశారు. శోభాయమానంగా తీర్చి దిద్దారు. దాదాపు కోటిలీటర్ల నీటితో స్వామి పుష్కరిణిని నింపారు. అక్టోబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్స వాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు చేస్తారు. ఈ సమయంలో పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్‌పనులు చేప ట్టారు. ఆదివారం ఉదయం నుండి భక్తులను పుష్కరిణి స్నానానికి అనుమతినించ నున్నారు. సాయంత్రం పుష్కరిణి హారతి పునరుద్దరణ జురుగుతుంది.

## అంగప్రదక్షణ టోకెన్లు లక్కీడిప్‌కు!

### - ఉచిత టోకెన్లకు రూ.500 డిపాజిట్! - భక్తుల్లో గందరగోళం

**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమెుక్కులవాడు...అనాధరక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిశనివారం వేకువజామున స్థానికులు అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్ల విధానం మళ్ళీ గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్త మవుతోంది. సాధారణంగా ఆఫ్‌లైన్‌లో జారీ చేసే 750 అంగప్రదక్షణ టోకెన్లను మూడేళ్ళ నుండి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. శనివారం రోజుమాత్రం 250 టోకెన్ల ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమల, రేణిగుంట వాసులకు అందజేసేవారు. అయితే ఈ విధానాన్ని రెండువారాలుగా మార్పుచేసి ఆన్‌లైన్‌లో ఉంచడంతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలో శనివారంరోజు 250 టోకెన్లను మాత్రం ఇప్పుడు తాజాగా లక్కీడిప్‌కు టిటిడి అధి కారులు మార్పుచేశారు. అదీ భక్తులు ముం దుగా 500 రూపాయలు డిపాజిట్ చేయాలి. లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు రాకుంటే డిపాజిట్ స్థానికేతరులకు తిరిగి ఇవ్వబడదని టిటిడి పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో 250 అంగప్రదక్షణ టోకెన్లకు భక్తులు ఇకనుండి ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వీరికి సాయంత్రం 5గంటలకు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు కేటాయిస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు వారి ఫోన్‌లకు మెసేజ్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచుతారు. లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు 500రూపాయలు డిపాజిట్ చేయాలి. టిక్కెట్లు పొందిన భక్తులు తిరుపతి లోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 8గంటల వరకు అంగప్రదక్షణ టిక్కెట్లు పొందవచ్చు. తిరుపతి అర్బన్, తిరుమల స్థానికులు కాని భక్తులు టోకెన్లు పొందని వారికి డిపాజిట్ నగదు తిరిగి చెల్లించబడు తంది. స్థాని కేతరులు లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు పొందకుంటే వారికి డిపాజిట్ నగదు తిరిగి చెల్లించరు. అంగప్రదక్షణకు అనుమ తించరని టిటిడి పేర్కొంది. ఇప్పటికే ఈ అంశంపై ఈనెల 9న "వార్త"కథనం ప్రచురించింది. శని వారం ఒక్కరోజుమాత్రం స్థానికులు తిరుమల వేంకటేశ్వరస్వామికి పూర్వీకుల నుండి చేసుకుంటున్న సేవలకు గాను తరతరాలుగా శనివారం అంగప్రదక్షణ చేసి మొక్కులు తీర్చు కోవడం పరిపాటిగా వస్తోంది. దీంతో శనివారం ఒక్కరోజు మాత్రం పూర్తిగా లేకున్నా 500 వరకు టోకెన్లు స్థానికులకే ఆఫ్‌లైన్‌లో జారీ చేసేలా టిటిడి అధికారులు చూడాలని పలు వురు భక్తులు కోరుతున్నారు. ప్రస్తుతం టిటిడి అధికారుల తాజా నిర్ణయంతో అంగప్రదక్షణ టోకెన్లుకు డిపాజిట్ చేయాలన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు

**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడు కున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఆరోగ్య శాఖ ప్రాంతీ య కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ అనురాధమేడోజు, పిసిసిఎఫ్ ఆర్ కె సుమన్, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెందిల్‌కుమార్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రెడ్‌బుక్ రాజ్యాంగం కాదు

### ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలి

### ముచ్చుమర్రి ఘటనలో ఘోరవైఫల్యం :మాజీమంత్రి రోజా



**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడునెలలకాలంలోనే విద్యార్థినులు, యువతులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని, ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తూ పాలనలో వైఫల్యం చెందిందని వైసిపి మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటువ్యాఖ్యలు చేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో పాలన అస్తవ్యస్తంగా తయారైందని, పోలీసు అధికారులు యువతులపై దారుణాలు జరుగుతున్నా స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గుడ్లవల్లేరులోని కళాశాల హాస్టల్‌లో హిడెన్ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినులు ఫిర్యాదు చేసినా, ఏమీ జరగలేదని ఎస్పీ చెప్పడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వపాలనలో ర్యాగింగ్ విపరీతంగా జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. ముచ్చుమర్రిలో 9వతరగతి విద్యార్థినిపై దారుణంగా అత్యాచారంచేసి హత్యచేసి శవాన్ని కనిపించకుండా చేసిన నేరస్థులను ఇప్పటి వరకు పట్టుకోలేదని, కనీసం శవాన్ని కూడా కనిపెట్టలేకపోయారన్నారు. మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగితే ప్రత్యేక విమానంలో డిజిపి, అడిషనల్ డిజిని పంపిన సిఎం చంద్రబాబునాయుడు .ముచ్చుమర్రి ఘటనపై కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శ కూడా చేయలేదని విమర్శించారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి జగన్ పాలనలో యువతులు, మహిళలపై నేరాలకు పాల్పడాలంటే భయపడ్డారని, ఆ దిశగా చట్టం అమలుచేశామన్నారు. గత మూడునెలల్లో పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని రోజా ఆరోపించారు. తాను పార్టీమారుతున్నట్లు వస్తున్న ఆరోపణలను ఆమె ఖండించారు.తాను ఏ పార్టీలోకి వెళ్ళనని, వైసిపితోనే ఉంటానని రోజా స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.

## లోతట్టు, కొండ ప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త** గురువారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్ని జలమయమై ఉన్నందున,రాగల 2 రోజులు భారీ వర్షాలు పడే సూచన ఉన్నందున లోతట్టు,కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలందరూ సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్ళాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ప్రజలను కోరారు. ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావద్దని ప్రజలు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని ఎక్కడైనా గృహాలు బలహీనంగా ఉంటతే వెంటనే పునరావాస కేంద్రానికి తరలి వెళ్ళాలన్నారు.

# ఆర్థిక సంక్షోభంలో విద్యుత్ సంస్థలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సంస్కరణలు విద్యుత్ సంస్థలను సమస్యల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నాయి. విద్యుత్ సంస్థలకు ప్రోత్సాహక విధానాలు అమలు చేయకపోగా, వాటిని రాజకీయాలకు వేదికలుగా ఉపయోగించుకుంటున్నాయి. విద్యుత్ సంస్థలను అడ్డంపెట్టుకుని అవసరం ఉన్నా లేకున్నా ప్రజలకు అలవికాని హామీలను ఇస్తున్న రాజకీయ పార్టీలు, తదుపరి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం తప్పనిసరి అవుతోంది. ఈ క్రమంలో విద్యుత్ సంస్థలపై మరింత ఆర్థిక భారంపడి వాటి మనుగడే ప్రశ్నార్థకమవుతోంది. అసలే అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ సంస్థలకు ఆర్థిక చేయూత నివ్వాల్సిన ప్రభుత్వాలు తమ స్వార్థ నిర్ణయాలతో వాటి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యుత్ రంగం నిర్లక్ష్యానికి గురైంది. తెలంగాణ కరెంటు సమస్యలను అధిగమించేందుకు వ్యూహరచన అనేది జరుగలేదు. ప్రభుత్వాల నిర్ణయాలు కారణంగా తెలంగాణ విద్యుత్ రంగంలో వచ్చిన మార్పులు, జరిగిన నిర్ణయాలు సంబంధిత సంస్థలకు మేలు కంటే ఎక్కువ నష్టాలనే కలుగచేస్తున్నాయి. వివిధ వర్గాలకు ఉచిత విద్యుత్ పేరుతో తాయిలాలు అందిస్తున్నప్రభుత్వాలు, వాటి నిమిత్తం సంబంధిత సంస్థలకు చెల్లించాల్సిన రాయితీలు,సబ్సిడీలను మాత్రం సకాలంలో, పూర్తిస్థాయిలో విడుదల చేయడంలేదు. దీంతో విద్యుత్‌కు డిమాండ్ పెరగడం, దీన్ని అధిగమించేందుకు బయట మార్కెట్లో అధిక ధరలకు కొను గోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా విద్యుత్ సంస్థలకు వస్తున్న ఆదాయం, నిర్వహణ వ్యయానికి మధ్య తీవ్ర అంతరాలు ఏర్పడుతున్నాయి. విద్యుత్ సక్రమ సరఫరా, నిర్వహణ కోసం కొత్తగా అప్పులు చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో విద్యుత్ సంస్థలు రానురాను మరింత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అధికారంలోకి వస్తున్న రాజకీయ పార్టీలు డిస్కంలను ఆర్థికంగా బలపరచే ప్రయత్నాలు చేయకపోగా, తమకు అనుకూలంగా ఉపయోగించుకునేందుకే ప్రాధాన్యత ఇవ్వడంతో వాటి పరిస్థితి దయనీయంగా తయారైంది. విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల మొత్తం అప్పులు 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.22,423 కోట్లు ఉండగా, 2023-24 చివరి నాటికి అవి రూ.81,516 కోట్లకు పైగా చేరాయి. ఇందులో విద్యుత్ కొనుగోలు చేసినందుకు బిల్లుల చెల్లింపుల కోసం డిస్కంలు తీసుకున్న స్వల్పకాలిక రుణాలే రూ.30,406 కోట్లుగా ఉన్నాయి. ఈ స్వల్పకాలిక రుణాలకుగాను నెలకు వడ్డీ కింద రూ.1,000 కోట్ల అదనపు భారం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నెల నెలా కరెంటు బిల్లులుపై రూ.2,800 కోట్లఆదాయం వస్తోంది. ఇది కాకుండా ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా వివిధ వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాయి. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతీనెలా సుమారు రూ.1,000 కోట్లను మాత్రమే డిస్కంలకు విడుదల చేస్తోంది. ఇవన్నీ కలిపితే మొత్తం నెలవారీ ఆదాయం రూ.3,800 కోట్లగా ఉంది. వ్యయానికి సంబంధించి విద్యుత్ కొనుగోలు చేస్తున్నందుకు డిస్కంలు ప్రతీ నెలా దాదాపు రూ.3,305 కోట్లు చెల్లిస్తున్నాయి. ఇవి కాకుండా విద్యుత్‌కు డిమాండ్ పెరిగిన సమయంలో కొనుగోలుకు అదనంగా నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి. తగినంత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం రాష్ట్రానికి సొంతంగా లేకపోవడంతో బయట పవర్ ఎక్స్చేంజ్‌లు, ఇతర జెన్కోల నుండి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఎక్స్చేంజ్‌లో కరెంటు కొనుగోలు కోసం నెలకు దాదాపుగా రూ.500 కోట్లను ఖర్చు చేస్తున్నాయి. అలాగే థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును రోజూ దాదాపు 50 వేల టన్నుల వరకూ జెన్కో కొనుగోలు చేస్తోంది. ఈ బొగ్గును గనుల రవాణా చేసినందుకుగాను టన్నుకు రూ.240 చొప్పున అదనపు ఖర్చవుతోంది. ఇలా బొగ్గు నిమిత్తం ఒక్క సింగరేణిసంస్థకే రూ.6,800 కోట్లను జెన్కో బకాయిలు పడింది.వీటితో పాటుగా, గతంలో తీసుకున్న అప్పులు, వడ్డీల వాయిదాలకు గాను నెలకు రూ.1,457 కోట్లను విధిగా విద్యుత్ సంస్థలు కట్టాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ డిస్కంలకు అదనంగా దాదాపు రూ.3వేలకోట్ల వరకూ భారం అవుతోంది. ఇలా విద్యుత్ కొనుగోలు, అప్పులు చెల్లించేందుకు డిస్కంలకు వార్షిక సబ్సిడీగా రూ.25 వేల కోట్లను ప్రభుత్వం



సమకూర్చాలి. ఇక వ్యవసాయ ఉచిత విద్యుత్ నిమిత్తం ఏటా రూ.11 వేలకోట్ల వరకూ సబ్సిడీ కింద ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే రాష్ట్రంలో 6 లక్ష వ్యవసాయ బోర్లకు ఎంత కరెంట్ అవుతుందనే దానిపై కచ్చితమైన లెక్కలు అధికారుల వద్ద లేవు. ఇప్పటి వరకూ వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్‌పై అంచనాల లెక్కలే చెబుతున్నారు తప్ప స్పష్టమైన, కచ్చితమైన వివరాలను మాత్రం లేవు. ఈ అంచనాలతోనే వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, గృహ అవసరాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఇందులో సగటున 36 శాతం మేర వ్యవసాయానికి ఇస్తున్నట్లు లెక్కకడుతున్నాయి. సాగుకు వాస్తవంగా ఎంత కరెంట్ అవుతుందో కచ్చితమైన లెక్కలు ఉన్నట్లయితే ఆ మేరకు సబ్సిడీ కిందప్రభుత్వం నుండి వసూలు చేసే వీలుంటుంది. కానీ ఇది జరగడం లేదు. అందుకే ఈ లెక్కలు నిర్ధారణ నిమిత్తం రైతుల మోటార్లకు కాకుండా టాన్స్ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ డిస్కంలను పలుమార్లు ఆదేశించినా అవి పట్టించుకోవడం లేదు.ఇక ఎత్తిపోతల పథకాలు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇలా ప్రభుత్వ శాఖల నుండి దాదాపు రూ.25వేలకోట్లకు పైగా విద్యుత్ బకాయిలు డిస్కంలకు రావాల్సి ఉన్నాయి. కాగా చత్తీస్‌గఢ్ విద్యుత్‌తో దాదాపు రూ.6 వేలకోట్లకు పైగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నష్టపోయాయి. చత్తీస్‌గఢ్ ఒప్పందం మేరకు ఒక్క యూనిట్ ధర రూ. 3.90 అని చెబుతున్నప్పటికీ వాస్తవ విరుద్ధంగా ఉంది. చత్తీస్‌గఢ్ నుండి రాష్ట్ర డిస్కంలు 17996 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కొనుగోలు చేశాయి. ఇందుకుగాను రూ.7,719 కోట్లు చెల్లించాయి. అంతేకాకుండా ఇంకా రూ.1,081 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. అలాగే ట్రాన్స్‌మిషన్ చార్జీ కింద మరో రూ.1,362 కోట్లు బకాయిలు పడింది. వీటన్నింటిని లెక్కలోకి తీసుకుంటే ఒక్క యూనిట్ విద్యుత్‌కు అయినఖర్చు రూ.5.64 గా తేలుతోంది. ఇలా డిస్కంలపై సుమారు రూ.3,110 కోట్ల అదనపు భారం పడింది. ఇక బకాయిలపై చతీస్‌గఢ్, తెలంగాణ మధ్య వివాదం ఇంకా పెండింగ్‌లోనే ఉంది.తెలంగాణ నుండి రూ.1,715 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని చత్తీస్‌గఢ్ చెబుతుండగా, రూ.1,081 కోట్లే చెల్లించాలని రాష్ట్ర డిస్కంలు అంటున్నాయి. ఈ వివాదం ఇప్పటికే చత్తీస్‌గఢ్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉంది. అలాగే ఒప్పందం ప్రకారం విద్యుత్ సరఫరా చేయలేదు. దీంతో రాష్ట్ర డిస్కంలు మార్కెట్‌లో అధిక ధరకు కొనుగోలు చేయడంతో 2017 నుండి 2022 వరకూ రూ.2,083 కోట్ల అదనపు భారంపడింది. విద్యుత్ సరఫరా చేసినా, చేయకపోయినా కారిడార్ నిమిత్తం పవర్‌గ్రిడ్‌కు రూ.638కోట్ల చొప్పున సరఫరా చార్జీలు చెల్లించాల్సి వచ్చింది. ఇక రాష్ట్రంలో వ్యవసాయం పేరుతో దాదాపు 10 లక్షల అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. పంపిణీ సంస్థల పరిధిలో మొత్తం 27.50 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా, వీటిలో 36శాతం మేర అక్రమ కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్ల ద్వారా అనధికారికంగా కరెంట్‌ను ట్యాపింగ్‌చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలిగుర్తించింది. కరెంటు సరఫరా నిమిత్తం పంపిణీ సంస్థలకు సగటున యూనిట్‌కు రూ.7.07 వ్యయం అవుతోంది. ప్రస్తుతం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ నిమిత్తంఏటా దాదాపు 9వేల కోట్ల నుండి రూ.10 వేల కోట్ల వరకూ డిస్కంలు భరిస్తున్నాయి. ఇందులో అక్రమ విద్యుత్ వినియోగం వల్ల దాదాపు రూ.3 వేల కోట్ల వరకూ భారంఅవుతోంది. ఇక గృహోపయోగానికి సంబంధించి విద్యుత్ చౌర్యం మరింత పెరుగుతోంది.కొందరు విద్యుత్ ఉద్యోగులతో కుమ్మక్కవుతూ కరెంటును దొంగచాటుగా వినియోగిస్తున్నారనే వాదన ఉంది. విద్యుత్ చౌర్యానికి సంబంధించి రాష్ట్రంలో గతఎనిమిదినెలల్లో 46,480 కేసులు నమోదయ్యాయి. మరోపక్క పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ డిస్కంలకు ఆంధ్రప్రదేశ్‌కు మధ్య బకాయిల వివాదం నడుస్తోంది. ఎపి డిస్కంలు 2014 జూన్ 2 నుండి 2017 జూన్ 10 వరకూ విద్యుత్ సరఫరా చేయగా, దీనికి సంబంధించి రూ.3,441.78 కోట్లు చెల్లించాల్సి ఉందని, అది 2022 జూలై 31 నాటికి ఆలస్య రుసుం కింద మరో రూ. 3,315కోట్లు మొత్తంగా రూ.6వేల కోట్లకు పైగా చెల్లించాలని కేంద్రం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై రాష్ట్రప్రభుత్వం అభ్యంతరం వ్యక్తంచేస్తోంది.ఎపి నుండితమకు రూ.12,900 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని వాదిస్తోంది. విద్యుత్‌తో పాటు, బకాయిలు, పిపిఎలలోనూ తమకు నష్టమే చేసిందని అంటోంది.విద్యుత్ బకాయిలు రూ.6వేలకోట్లుపోను ఇంకా తమకు రూ.5 వేలకోట్లకు పైగా ఎపినుండి రావాల్సి ఉందని ప్రభుత్వమంటోంది.అన్ని రకాలుగా తెలంగాణ విద్యుత్ సంస్థలు ఆర్థికంగాసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ●

# వెండి తెర వెనుక..

కేరళ

వెండి తెరమీద వినోదాల హరివిల్లు విరిస్తే, ఆ తెర వెనుక గుండె ఝల్లుమనే విషాదాల జల్లు కురుస్తూంటుంది. ఇలా చాలా మంది అభిప్రాయం. జాగ్రత్తగా పరిశీలిస్తే దానిలో ఎంతో కొంత వాస్తవం ఉందనే అనిపిస్తుంది. కేరళలో జస్టిస్ (రిటైర్డ్) హేమ కమిషన్ సమర్పించిన నివేదికను చూస్తే ఆ అభిప్రాయం పూర్తి వాస్తవమని కూడా అర్థమవుతుంది. కేరళ చిత్ర పరిశ్రమ (మాలీవుడ్)లోని నీలినీడలపై జస్టిస్ హేమ కమిషన్ నివేదిక దాదాపు రెండువారాల క్రితం (19, ఆగస్టు)బహిర్గతమైనప్పటి నుంచి సినిమా ప్రపంచంలో ప్రకంపనలు మొదలయ్యాయి. ఎంతో మంది అగ్రశ్రేణి నటులు, దర్శకులు, నిర్మాతలు ఆ నివేదికపై తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న దారుణమైన పరిస్థితులన్నీ వెలుగులోకి వస్తున్నాయి. కొందరు సీనియర్ నటులు, దర్శకులపై సైతం లైంగిక ఆరోపణలు రావడంతో వాటిపై క్షుణ్ణంగా విచారణ జరిపేందుకు గత వారం ముఖ్యమంత్రి పినరై విజయన్ ఒక 'సిట్'ను కూడా ఏర్పాటు చేశారు. మలయాళ చిత్ర పరిశ్రమలో వెల్లువలా వస్తున్న లైంగిక ఆరోపణలు,లైంగిక దోపిడీపై విచారణ జరిపేందుకు కేరళ సౌత్ జోన్ ఐజి జి. స్పర్జన్ కుమార్ నాయకత్వంలో ఏడుగురు సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. దానిలో నలుగురు మహిళా ఐపిఎస్ అధికారులు కూడా సభ్యులుగా ఉన్నారు.ఇది జరిగిన నాలుగు రోజులకే 'అసోసియేషన్ ఆఫ్‌మలయాళీ మూవీ ఆర్టిస్ట్స్' (అమ్మా)లోని అధ్యక్షుడైన అగ్ర నటుడు మోహన్ లాల్ సహా 17మంది సభ్యులు రాజీనామా చేశారు. దానితో మొత్తం దొంకంతా కదిలింది.తమ యూనియన్‌లోని పలువురుసభ్యులపై వచ్చిన లైంగిక ఆరోపణల కారణంగామొత్తం కమిటీనే రద్దుచేస్తూ, నైతిక బాధ్యతగా తాను కూడా తప్పుకొంటున్నట్లు మోహన్ లాల్ ప్రకటించారు.దానిపై ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న మరో సీనియర్ నటుడు సురేష్ గోపి కూడా స్పందించారు. అంతకుముందే కేరళ చలన చిత్ర అకాడమీ చైర్మన్ రంజిత్, మరో సీనియర్‌నటుడు సిద్దిఖి కూడా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటూ రాజీనామాలు చేశారు. పదవుల్లో ఉన్నవారుఇలా రాజీనామాలు చేయడంతో అనుమానాలు అందరి

**ఎ.వి.వి ప్రసాద్**

లో మరింత బలపడ్డాయి. ప్రభుత్వం సిట్‌వేసిన తర్వాత పలువురిపై మరింత అధికంగా లైంగిక ఆరోపణలు రావడంతో అసలు మలయాళ చిత్ర పరిశ్రమలో ఏం జరుగుతోంది? అనే ప్రశ్న మిగిలిన రాష్ట్రాల చిత్ర పరిశ్రమ నాయకుల నుండి కూడా మొదలయింది.నిజానికి రకరకాల 'వుడ్'లు అంటే టాలీవుడ్ (తెలుగు), కోలీవుడ్, బాలీవుడ్ ఇంకా మరికొన్ని భాషల చిత్ర పరిశ్రమలు కూడా మాలీవుడ్ కంటె భిన్నమైనవేవీ కాదు. 'మీటూ'



మోహన్ లాల్

ఉద్యమం కొన్ని సంవత్సరాల క్రితమే తెలుగు సినీ పరిశ్రమలో మొదలై చల్లారింది.తమిళ,కన్నడ,హిందీ చిత్ర పరిశ్రమల నుంచి కూడా పలువురు మహిళా నటులుహీరోలు,దర్శకులు, నిర్మాతలను టార్గెట్‌చేస్తూ దుమ్మెత్తి పోసిన సందర్భాలున్నాయి. తాము ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులను 'తార'లు బహిర్గతం చేయడంతో తెర వెనుక ఎటువంటి ఘోరాలు జరుగుతుంటాయో తెరముందు కూర్చునేవారికి కూడా బాగా అర్థమైంది. మహిళలకు సినిమా ప్రపంచంలో కనీస భద్రతలేదనీ, శ్రమ దోపిడీయేగాక లైంగిక దోపిడీ కూడా అధికమనీ తెరముందు ప్రపంచంలోని వారికి కూడా బాగా అర్థమైంది. అయితే దానికి పరిష్కారమే ఎవరూ కనుగొనలేకపోతున్నారు. ఏమైనా ఆరోపణలు వినిపించినప్పుడు ఒక కమిషనో, కమిటీయో వేయడం, ఆ కమిటీ నివేదిక ఇస్తే కనీసందానిలోని అంశాలైనా వెలుగు చూడకుండా తొక్కిపెట్టడం ఒక అలవాటుగా మారింది. నిజానికి జస్టిస్ హేమకమిషన్ నివేదిక విషయంలో కూడా అదే జరిగింది. 2017లో మలయాళ నటి భావనామీనన్‌పై జరిగిన లైంగికదాడి అప్పట్లో పెను సంచలనం కలిగించింది. కొచ్చి శివారులో కొందరువ్యక్తులు నడుస్తున్న కారులోనే ఆమెపై అత్యాచారం జరిపినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఆ ఘటన అప్పట్లో పెను సంచలనం కలిగించడం, ఇతర భాషల సినీ ప్రముఖులు కూడా స్పందించడంతో సమగ్రదర్యాప్తు కోసంప్రభుత్వం వెంటనే జస్టిస్ హేమకమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్‌లో 'ఊర్వశి' శారద కూడా సభ్యురాలిగా ఉన్నారు.కమిషన్ 233 పేజీల నివేదికను 2019లోనే సమర్పించింది.కానీ అదినాలుగు సంవత్సరాలుగా తెరవెనుకే ఉండిపోయింది.నటి భావనపై జరిగిన లైంగిక దాడి తర్వాత చాలా మంది మహిళా నటులు ముందుకు వచ్చితమకు పరిశ్రమల్లో ఎన్నిరకాల వేధింపులు,కష్టాలు ఎదురవుతున్నాయో ఏకరువు పెట్టడంతో మిగిలిన చిత్రపరిశ్రమల నుంచి అదే స్పందన మొదలైంది. అప్పట్లోనే బాలీవుడ్ నటి తనుశ్రీ దత్తా సీనియర్ నటుడు నానాపటేకర్‌పై చేసిన ఆరోపణలుకూడా సంచలనం కలిగించాయి. అప్పుడే 'మీటూ' ఉద్యమం వివిధ చిత్ర పరిశ్రమల్లో మొదలయింది. ఆ తర్వాత హేమ కమిషన్ నివేదిక వివరాలు బహిర్గతం చేయాలని చాలా మంది డిమాండ్‌చేసినా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది.ఆ నివేదికలో కొందరు ప్రముఖుల పేర్లుఉన్నాయనీ, మహిళా నటులు పలువురు తాము ఎన్ని రకాల లైంగికవేధింపులకు గురయ్యామో కమిషన్‌కు వివరించారనీ, అందుకే ప్రభుత్వం ఆ నివేదికను దాచి ఉంచిందనీ అంటున్నారు.ఒక మహిళా ఉద్యమ సంస్థ సమాచార హక్కు చట్టం కింద కోరడంతో విధిలేని స్థితిలో ప్రభుత్వం నివేదికను బహిర్గతం చేసిందనీ, అయితే ఆ నివేదిక నుంచి కొన్ని ముఖ్యమైన పేజీలు మాయమయ్యాయనీ తెలుస్తోంది.ఆ వివరాలుకూడా బయటికొస్తేఅప్పుడు మాలీవుడ్ అసలురంగు మరింతగా బయటపడుతుంది.మహిళానటులపై జరుగుతున్న వేధింపులపై విచారణజరగడానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని ఆ నివేదికలో కమిషన్ సిఫారసు చేసింది.విజయన్‌ప్రభుత్వం ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కమిషన్ నివేదికలోని ఆ 'రహస్య' పేజీలు కూడా బయటకు రావాలి.మోహన్‌లాల్,మమ్ముట్టివంటి అగ్రనటులు తలుచుకుంటే అది అంత కష్టమైనదేమీకాదు. ●

# హసీనా పోయె, ఖలీదా వచ్చె!

బంగ్లాదేశ్

ఆర్థిక సంక్షోభం, రాజకీయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న బంగ్లాదేశ్‌లో ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఏపార్టీ అధికారంలోకి రాగలన్నది అక్కడ నలుగుతున్న చర్చ. ఉవ్వెత్తున ఎగిసిపడిన నిరసనల్లో సుమారు వెయ్యిమంది వరకూ చనిపోయినట్లు అనధికారిక లెక్కలు చెపుతున్న దేశంలో ఎగిసిన విద్యార్థి ఆందోళనలు చివరకు ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి హెలికాప్టర్‌లో భారత్‌కు వచ్చేసి ఆశ్రయం పొందేటట్లు చేసింది. ఈనేపథ్యంలో నోబెల్ పురస్కార గ్రహీతమహ్మద్ యూనస్ తాత్కాలిక సారథిగా పగ్గాలుచేపట్టి 15 మంది సభ్యులతో కమిటీని అంటే ఇంచుమించు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుచేసుకున్నా ఎన్నికలు అనివార్యం. అసలు బంగ్లాదేశ్ చరిత్రలోకే వెళ్లితే కేవలం ఇద్దరే ఇద్దరు మహిళా నేతలు బంగ్లా రాజకీయాలను శాసిస్తున్నారనే చెప్పాలి. వారిలో ఒకరు అవామీ లీగ్‌పార్టీ అధినేత షేక్ హసీనా కాగా మరొకరు షేక్ ఖలీదా జియా. ఇద్దరూ రాజకీయ వారసత్వంగా పదవులు నిర్వహించినవారే. ఇప్పటివరకూ అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుశిక్ష అనుభవించిన ఖలీదాహసీనా ప్రభుత్వం రద్దు అయిన వెంటనే గృహనిర్బంధం నుంచి విముక్తిపొందారు. హసీనా హయాంలో ఆమె పార్టీ నేతలు కార్యకర్తలపై ఒకవిధంగా నిర్బంధం నడిచింది. అంతేకాకఉండా దేశద్రోహ కార్యకలాపాలు, ఇస్లామిస్టు నేతలతో చేతులు కలుపుతున్నారన్న అభియోగాలపైనే హసీనా ఆమెను జైలుకు పంపించడంలో సఫలీకృతురాలైంది. ఇప్పుడు మళ్లీ ఎన్నికలంటూ వస్తే హసీనా, ఖలీదాజియాల మధ్యనే పోటీ నెలకొంటుంది. మాకు తెరవెనుక మద్దతు ఇచ్చిన నాయకులు పార్టీలు ఇప్పుడు క్రియాశీలకం కావడంలో తప్పేముందని ఉద్యమం నడిపిన నాయకుడు చెపుతున్న తీరు చూస్తుంటే ఖలీదాజియా లేదా ఆమె తనయుడు తప్పక ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా ఉంటారని తెలుస్తోంది. ఎన్నికలంటూ ఎప్పుడు వచ్చినా బంగ్లాదేశ్‌లో ఇక ఖలీదాపార్టీ బిఎన్‌పి ఆధిక్యంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. అయితే ఈసారి ప్రధాని పదవి చేపట్టేందుకు జియాకు కొన్ని చిక్కులున్నాయి. ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నది. సుదీర్ఘకాలం గృహ నిర్బంధంలో మగ్గడంతో

**గన్ని మోహన్**

ఆమెకు అనారోగ్య సమస్యలు పెరిగాయి. 2018లో అవినీతికేసులో ఆమెకు శిక్షపడింది. అప్పటి నుంచి ఆమె గృహనిర్బంధం తరహాశిక్షను అనుభవిస్తున్నారు.హసీనా గద్దెదిగిన వెంటనేయూనస్ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం విపక్ష,హక్కుల నేతలు మొత్తం జైళ్ల నుంచి విడుదలయ్యారు. అందులో భాగంగానే ఖలీదాజియాకు కూడా స్వేచ్ఛలభించింది. అయితే బిఎన్పీ ఢాకాలో నిర్వహించిన ర్యాలీలో ఆమె



ఖలీదాజియా


చికిత్స పొందుతున్న ఆసుపత్రి బెడ్‌పైనుంచేవీడియో సందేశం పంపించారు. ఆ సమయంలో ఆమె ఎంతో అ స్వస్థతగాను, నిస్సత్తువతోను ఉన్నట్లు కనిపించారు. మనదేశ పునర్నిర్మాణానికి మనం ప్రేమ, శాంతికాముకులం కావాలని ఆమెపిలుపునిచ్చారు. ఆమెపార్టీ మద్దతు దారులు ఇప్పుడు ఆమెను మెరుగైన చికిత్స కోసం విదేశాలకు తీసుకెళ్లే యోచనలో ఉన్నారు. ఆమె స్థానంలో ఆమె పెద్దకుమారుడు తారిక్ రెహమాన్ పార్టీపగ్గాలు చేపడతారని అంచనా. తనతల్లితోపాటు తనపై నమోదైన కేసుల నుంచి తప్పించుకునేందుకు తారిక్ లండన్‌కు వెళ్లిపోయారు. న్యాయపరమైన సమస్యలు తొలగి పోగానే బంగ్లాకు వచ్చి ప్రత్యక్షరాజకీయాల్లో పాల్గొంటారని పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు. బిఎన్‌పి సీనియర్ నాయకులు, వేలాదిగా ఆపార్టీ కార్యకర్తలను షేక్ హసీనా ప్రభుత్వం జైళ్లకు పంపించింది. అసలు ప్రతిపక్షమే లేనివిధంగా జరిగిన ఎన్నికల్లోహసీనా మళ్లీ పాలనచేపట్టిన సంగతి తెలిసిందే. వాస్తవానికి బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఇద్దరు రాజకీయ ఉద్దండులు, ఆపై వారి వారసుల మధ్యనే దశాబ్దాలుగా రాజకీయవైరం నడుస్తోంది. 1971 బంగ్లాదేశ్ విముక్తి పోరాటం తర్వాత ఖలీదా జియా భర్త జియావుర్ రెహమాన్,హసీనాతండ్రి షేక్ ముజిబుర్ రహమాన్‌లు ఒకరితర్వాతఒకరు ప్రధానులుగా పని చేసారు.ఇద్దరూకూడాహత్యకు గురయ్యారు.దీనితో ఇక తప్పనిసరిగా వారసులు పగ్గాలుచేపట్టా ల్సి వచ్చింది. 1990లో మిలిటరీ నియంతను కూలదోసి తదనంతరం జరిగినఎన్నికల్లో అటుహసీనా,ఇటు ఖలీదాజియా ఒకరిపైఒకరు పోటీచేసారు.అప్పటినుంచి ఒకరితర్వాతఒకరు బంగ్లా పాలన పగ్గాలుచేపట్టారు. మొదటిసారిగా 1991లో పాలనచేపట్టిన ఖలీదాజియాప్రభుత్వం ప్రశంసలందుకుంది. బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థలో వచ్చిన సరళీకృత విధానాలకు బీజం వేసారు. అయితే రెండోసారి 2001లో పాలనచేపట్టినప్పుడు ఆమెను అనేక కుంభకోణాలు చుట్టుముట్టాయి. కొన్నింటిలో తనయుడు తారిక్ పేరుకూడా వచ్చింది.వీటికితోడు ఇస్లామిక్ దాడులు కూడా పెరిగాయి. వీటిలో ఒక ఇస్లామిస్ట్ దాడిలో అవామీలీగ్ అధినేత షేక్‌హసీనా మృత్యు వునుంచి రెప్పపాటులో తప్పించుకోగలిగారు. దీనితో ఇక మతపరమైన రాజకీయాలు మొదలయ్యాయి. ఇస్లామిస్ట్ పార్టీజమాతే ఇస్లామితో చేతులు కలిపి ఉగ్రవాదం పెంచిపోషిస్తున్నారన్న వాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఉగ్రవాదంపైతాను అలుపెరగని పోరాటంచేస్తానని ప్రకటించేందుకు జియావైఖరికొంత తోడైంది.హసీనాప్రకటన తర్వాత ఆమె పార్టీ కార్యాలయంలోను, తన పాలనా కాలంలోను అనేకసార్లు ఇస్లామిస్టుదాడులు జరిగాయని ఇప్పటికీ చెపుతారు. అయితే హసీనా భారత్‌లోనే కాలక్షేపం చేయాల్సినపరిస్థితి అలుముకోవడంతో ఇప్పుడు బంగ్లాలో ఎన్నికలంటూ జరిగితే అవామీ లీగ్‌తరఫున హసీనా కుమారుడే కీలకబాధ్యతలు తీసుకోవాల్సిఉంటుంది. హసీనాను రాజకీయపతనం చేసేందుకు ఆమెపై సుమారు 58కిపైగా కేసులునమోదయ్యాయి. వీటిలో హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, అవినీతికేసులే అధికంగా ఉన్నాయి. హసీనాను బంగ్లాకు అప్పగించడం మాట అటుంచితే ఇప్పుడు బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ కుత్తుకపై కత్తిమోపిన చందంగా సవాళ్లు ఎదుర్కొనక తప్పదనిపిస్తోంది. ●

# దేశ ప్రగతికి బౌద్ధ ధర్మమే సరైన మార్గం



డాక్టర్ కత్తి పద్మారావు

ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ రష్యాలో పర్యటించిన సందర్భంగా మరి ఇతర దేశాల దౌత్య సంబంధాల సమన్వయ చర్చల సందర్భంగా బౌద్ధంలోని శాంతిమాత్రమే భారతదేశ ప్రధాన సూత్రంగా చెపుతున్నారు. నిజానికి ఇదే సూత్రాన్ని భారతదేశంలో అనుసరించమని అనేక సందర్భాలలో చెప్పారు. నరేంద్రమోడీ కాని, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కానీ భారతదేశ సాంస్కృతిక, తాత్వికాంశాలు ప్రస్తావించడం అరుదుగా జరుగుతుంది. ఒక పార్టీని మరొకరు ఆర్థికాంశాల పరంగా, దోపిడీ పరంగా, కార్పొరేట్ విధానాల పరంగా, విమర్శించుకోవడం విశ్లేషించుకోవటం తప్ప భారతదేశ లేక భారత ఉపఖండ సంస్కృతి పునరుజ్జీవనం జరగాలంటే బౌద్ధ జీవనం పునరుజ్జీవనం జరగడం వలనే సాధ్యం అవుతుందని అంబేద్కర్ చెప్పారు. నిజానికి బౌద్ధం అందుకే ఒక విప్లవంగా సాగింది. బౌద్ధం ఒక మతానికుండే కోణం కంటే ఒక సంస్కృతికుండే విశాలతను ఎక్కువ సంతరించుకొంది. అందుకే బౌద్ధం వచ్చాక చారిత్రక దృక్పథం బలపడింది. చరిత్రకు ఉండవలసిన ఆధార సంపత్తి అంతా బౌద్ధ యుగం సంతరించుకొంది. సామాన్యుల భాషలో అది ప్రచారం కావడంతో గ్రామ పునాదులను బౌద్ధం తాకింది. సామాన్య జనాన్ని తత్వశాస్త్రం మాట్లాడుకొని,పాడుకొనే దశకు బౌద్ధ ఉద్యమం తీసుకువెళ్లింది. భాష అనేది మనిషికి మనిషికి మధ్య ప్రవహించే భావవాహిక అవుతుంది. ఆ భావాలు కేవలం జన జీవనంలోనివే కాకుండా మనిషికి, ప్రకృతికి మధ్య ప్రభవించిన అనుమానాలను కూడా తీర్చగలగాలి. పాళీ, ఇతర భారతీయ భాషల్లో చెప్పబడిన బౌద్ధం మానవ మేధస్సును సుసంపన్నం చేసింది. ఒక మనిషికి, ఏదో అధినేతకుమధ్య నడిచేది తత్వశాస్త్రంగా జరిగిన ప్రచారాన్ని బౌద్ధం తిప్పికొట్టింది. అది ఎంత జటిలమైనదైనా, అది ఎంత మృదువైనదైనా మానవుడికి, మానవుడికి మధ్య జరిగే సంభాషణే తత్వశాస్త్రానికి పునాది అని ఆచరణలో రుజువు చేసింది. అందుకే ఎందరితోనో చర్చించిన క్రమాన్ని మతానికి ధమ్మకి ఉన్న తేడాలని బుద్ధుడు సునక్షత్రకునితో, పాత్రపాదుడనే బ్రాహ్మణుడితో చేసిన సంవాదంలో ఈ విధంగా విశదపర్చుతాడు. 'అనంత విశ్వాన్ని గూర్చి తెలుసుకోవడానికి నాకు శిష్యులుగా ఉండవలసిన పనిలేదు. సంఘ జీవనం గురించి, సహజీవనం గురించి తెలుసుకోవడానికి నా శిష్యులుగా ఉండవలసిన పనిలేదు. దుఃఖమేమిటో, దుఃఖానికి మూలమేమిటో నేను వ్యాఖ్యానించాను.దుఃఖానికి నివారణ మార్గమేమిటో వ్యాఖ్యానించాను. దుఃఖం నుండి ఎవరైనావిముక్తి సాధించేందుకు నేను పద్ధతులు చెప్పాను' బుద్ధుడు ఇంకా 'మతంఉద్దేశ్యం ప్రపంచ ఆవిర్భావాన్ని వివరించడమే,ధర్మం ఉద్దేశ్యం ప్రపంచాన్ని పునర్నిర్మించడం' అని చెప్పాడు. మనిషి వ్యక్తిత్వంలో నీతి పాత్ర ముఖ్యమైంది. 'మతంలో నీతికి స్థానంలేదు, దేవుడు, ఆత్మ, పూజలు, భక్తి, ప్రార్థన, ఆచారాలు, కర్మలు, యజ్ఞాలతో మతం కూడి ఉంటుంది. మనిషి మరో మనిషితో సంబంధం కలిగి ఉన్న చోట నీతి ఉంటుంది' అని బుద్ధుడు బోధించాడు. అందుకే 'నీతే ధమ్మం ధమ్మమే నీతి' అని సూత్రీకరించి నా బోధనలోని ముఖ్య సారాంశం మనిషిని మనిషి ప్రేమించడం అని చెప్పాడు. మతానికి ప్రత్యామ్నాయంగా 'ధమ్మ'ని ముందుకు తెచ్చిన బుద్ధుని తాత్వికసారాన్ని మరే ఇతర బౌద్ధుని అనుయాయులు చెప్పనంత విపులంగా, లోతుగా అంబేద్కర్ తన 'బుద్ధ అండ్ హిజ్ ధమ్మా'లో వివరించి చెప్పారు. విశ్లేషించారు. భాష మూల ప్రకృతిని బౌద్ధం నిజంగా ఇద్దరి మనుష్యుల మధ్య అనువర్తింపచేగలిగింది. దీనికి ప్రధాన కారణం ఆనాడు సామ్రాజ్యాధిపత్యం కంటే ప్రజాస్వామిక జనపదాలు విస్తరించాయి. అవి ఈ జాతి మూలవాసులవి అవ్వడం విశేషం. వారి భాషలోనే బౌద్ధం చర్చించబడింది. బుద్ధుని పదాల స్వభావంలోనే సామాజిక ప్రజాస్వామ్యం ఉంది. అంతకుముందు సామాజిక చలనం ఘర్షణలో ఉంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇతర దేశాల సంబంధ బాంధవ్యాల విషయానికి వచ్చినప్పుడు భారతీయ తత్వశాస్త్రంగా బౌద్ధాన్నే ఎందుకు మాట్లాడగలుగుతున్నారు,చాలా



దేశాలకు హిందూ మతంతోపాటు దానిలో వర్ణవ్యవస్థ, కుల వ్యవస్థ, స్త్రీ అణచివేత ఉన్నట్లు తెలుసు. అందుకే ఆయన ఇతర దేశాల్లో బౌద్ధం గురించి ప్రస్తావిస్తున్నారు. బౌద్ధం గురించి ప్రపంచ దేశాల్లో రెండు వందల దేశాలకు తెలుసు. అందుకే జవహర్‌లాల్‌నెహ్రూ భారత ఉపఖండ చరిత్రలో బుద్ధుని, మహావీరుని బౌద్ధ, జైన సిద్ధాంతాలు ఎంత ఆదర్శపాత్రమో చెప్పారు. ఇండియాలో మహావీరుడు బుద్ధుడు ఉండేవారు. నేడున్న జైనమతమును స్థాపించిన పురుషుడు మహావీరుడు. అతని అసలు పేరు వర్ధమానుడు. మహావీరుడను బిరుద మాతని గొప్పతనమును సూచించునది. పశ్చిమ హిందూస్తానంలోను, కథియవారులోను,, జైనులకధికముంగా నివసిస్తున్నారు. నేడు వారిని తరుచు హిందువులలో చేర్చుదురు. కథియవారులోను, రాజపుత్రస్థానంలోని ఆబూపర్వతమందును వారికి సుందరమగు దేవాలయములు ఉన్నాయి. అహింస పరమధర్మమని వారు నమ్ముదురు. ఎట్టి ప్రాణికి హాని కలుగు విధంగా ఎట్టి కార్యమును వారు చేయరు. జైనుల బౌద్ధుల తాత్విక సామాజిక గ్రంథాల వల్లే భారతదేశ చరిత్రకు ప్రామాణికతలు లభించాయి. బౌద్ధుల మౌలిక మత గ్రంథాలైన త్రిపీటకాలు, జాతక కథలు, దివ్యవాదన, మహావంశ, దీప వంశాలు జైన మత గ్రంథాలు ఆచరంగ సూత్రాలు, సూత్రకృతనలు చారిత్రక ఆధారాలుగా నిలిచాయి. ఇకపోతే గ్రీక్ ల్యాటిన్ భాషలోని కొన్ని గ్రంథాలు స్ట్రాబో, డియోడోరస్, అరియన్ గ్రంథాలను మెగస్తనీస్ ఇండికాలోని అంశాలు కౌటిల్యుని అర్థశాస్త్రం, నాణాలు, శాసనాలు, పురావస్తు అవశేషాలు వీటన్నింటిని క్రోడీకరించి చంద్రగుప్త మౌర్యుడి నుంచి ఒక కాలక్రమ పద్ధతిలో చరిత్రను పేర్కొనగలిగారు. మౌర్యుల వంశ క్రమం మొత్తం చారిత్రక నిర్దేశతను ప్రకటించింది. భారతదేశంలో గజిబిజిగా ఉన్న చరిత్రకు చారిత్రక ఆధారాలను మనముందు ఉంచగలిగింది. మౌర్యుల పాలన ఏ దిశగా చూసినా అత్యున్నత స్థాయిలోనే జరిగింది. నిజానికి మౌర్య రాజ్యవిస్తరణ ప్రభావం భారతదేశం మొత్తంగా పడింది. భారతదేశం బౌద్ధ దేశంగా ఆవిర్భవించబడింది. ఇతర దేశీయులు భారతదేశ చరిత్రకు, సంస్కృతికి, సంపదకు, పరిపాలనా విధానానికి అబ్బురపడ్డారు. భారతదేశ చరిత్రకారులు గుప్తవంశాన్ని కీర్తించారు. కానీ మౌర్య చరిత్రకే ఈ కీర్తి దక్కుతుంది. మౌర్యవంశ పాలనా విధానాలు శాతవాహన విధానాలు పోల్చి కంభం పాటి సత్యనారాయణ ఆంధ్రుల చరిత్ర సంస్కృతిలో ఇలా విశ్లేషిస్తున్నారు 'మౌర్య సామ్రాజ్యంలాగ శాతవాహన సామ్రాజ్యం అంతరంతరువులుగా ఉన్న అసంఖ్యాక అధికారవర్గం గలదికాదు, కేంద్రీకృత ప్రభుత్వాధికారం కలది కాదు. గూఢచారి వర్గం కలది కాదు. ప్రధాన ఉత్పత్తి సాధనాల మీద ప్రభుత్వ యాజమాన్యంకలదీకాదు. వ్యవసాయం, వాణిజ్యం మీద పెత్తనం కలది కూడా కాదు. దీనికి కారణం ఉత్పత్తి సాధనాలలో ఉన్న బేధమేనని పైన చెప్పేను.ఉత్తరాన గ్రామాలు చిరకాలంగా స్థిరస్వయం పూర్ణ వ్యవస్థ కలిగి ఉన్నాయి. దక్షిణాన వ్యవసాయం బాగా విస్తరించాక గ్రామాలుకూడా అంతమాత్రంగానేఉన్నాయి.స్వయం పూర్ణ గ్రామాలలో వృత్తిశ్రేణులు ఉత్పత్తి యూనిట్లుగా ఉండవు. కాని దక్షిణాన అవి ప్రముఖ పాత్ర నిర్వహించాయి. ఇక్కడ బలమైన వర్తకబృందం కూడా వృద్ధి పొందింది. పశ్చిమ కోస్తా మీద ఉన్నకార్లే, భాజే మొదలైన బౌద్ధగుహాలయాలూ, తూర్పుకోస్తా మీద ఉన్న అమరావతి,ఘంటసాల, నాగార్జున కొండ,భట్టిప్రోలు మొదలైన చోట్లగల బౌద్ధ విహారాలూ వాణిజ్యమార్గాల కూడలులో ఉన్నాయి. నిజానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కానీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కానీ భారతదేశంలోసామాజిక, రాజకీయ విశ్లేషకులుగా పేరు పొందుతున్నారు. చిదంబరం, మల్లిఖార్జున ఖర్గే వంటివారు గాని బౌద్ధపునరుజ్జీవనం గురించి ఆలోచించగలిగితే దేశంలో సామరస్యమే కాక ఆర్థిక సామాజిక సాంస్కృతిక సమతుల్యత రూపొందుతుంది. భారత రాజ్యాంగ కర్త డా॥బి.ఆర్ అంబేద్కర్ ఎందుకు భారత రాజ్యాంగంలోని ఆదర్శసూత్రాలను బౌద్ధం నుంచి స్వీకరించి భారతదేశ సార్వభౌమత్వానికి సామాజిక సమతుల్యతకు బాటలు వేశారనేది నేటిపాలకవర్గం రాజకీయవేత్తలు అందరూ గుర్తించాలి.మతం కాదు, అది ఒక రాజ ధర్మం కాదు. ఒక ప్రపంచ మానవాళికి విశ్వశాంతిని బోధించేధర్మం.మానవాళికి శాంతిని, ధాంతిని, కాంతిని సమానతను, స్వేచ్ఛతత్వాన్ని ప్రసాదిస్తుంది.యుద్ధాలు,ఉన్మాదాలు తగ్గుతాయి. ●

# మారిన హర్యానా పోలింగ్ తేదీలు

## పండుగల కారణంగా తేదీలు మార్చినట్లు ప్రకటించిన ఇసి

**చండీగఢ్, ఆగస్టు 31:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఓట్లలెక్కింపు తేదీలను ఎన్నికల సంఘం మార్పులుచేసింది. బిష్ణోయ్‌కులస్తులు తమకు పండుగ ఉన్నందున పోలింగ్ తేదీలు మార్చాలని చేసిన విజ్ఞప్తిని అనుసరించి ఎన్నికల సంఘం సవరించిన తేదీలను ప్రకటించింది. హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలకు సంబంధించి ముందుప్రకటించిన తేదీలు కాకుండా కొత్త తేదీలను ప్రకటించింది. అక్టోబరు ఎనిమిదవ తేదీకి హర్యానా ఎన్నికల పోలింగ్ తేదీలను మార్చింది. గతంలో నాల్గవ తేదీగా ప్రకటించిన ఈ మార్పులు ఇక అమలుకు వస్తాయని వెల్లడించింది. బిష్ణోయ్ సామాజిక వర్గం శతాబ్దాలుగా మాకు అసోజ్ అమావాస్య పండుగ నిర్వహించుకుంటామని, గురు జాంబేశ్వర్ జ్ఞాపకార్థం జరిగే ఈ వేడుకలకు పోలింగ్ అంతరాయం కలిగిస్తోందని వారు విజ్ఞప్తిచేసారు. అఖిలభారత బిష్ణోయ్ మహాసభ ఇందుకు సంబంధించి హర్యానా పోలింగ్ మార్చాలని కోరింది. పంజాబ్, రాజస్థాన్, హర్యానాల్లో శతాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటామని అందువల్ల విధిగా తేదీలు మార్చాలని కోరింది. అసోజ్ మాసంలో వచ్చేఅమావాస అత్యంత పవిత్రంగా భావిస్తామని చెప్పారు. ఈ ఏడాది ఈ అసోజ్ అమవాస్య అక్టోబరురెండవ తేదీ వచ్చిందని, వేలాదిగా బిష్ణోయ్ కుటుంబాలు సిర్సా, ఫతేహాబాద్; హిసార్‌లలో నివసిస్తున్నారని, ఇపుడు పోలింగ్‌కోసం రాజస్థాన్‌కు రావాల్సి ఉందని ఈ వేడుకతో ఓటుహక్కు వినియోగించుకోలేకపోతున్నామని అందువల్ల పోలింగ్ తేదీలు మార్చాలని కోరారు. 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్నికల సంఘం బిష్ణోయ్‌కులస్తుల విజ్ఞప్తిమేరకు వారం రోజులపాటు వాయిదావేసింది. గురురవిదాస్ జయంతికోసం భక్తులు వారణాసికి వెళుతుండటంతో ఎన్నికలను వాయిదావేసింది. అలాగే 2022లో మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలను మార్చింది. క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రార్థనలు ఉండటంతో పోలింగ్ వాయిదావేసింది. 2023లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే మార్పులుజరిగాయి. దేవుతని ఏకాదశిరోజున పోలింగ్ రావడంతో ఆరోజు రాజస్థాన్‌లో గణనీయంగా వివాహాలున్నాయి. దీనితో అప్పుడు కూడా ఎన్నికలను మార్చారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాగే 2012లో మార్పులుజరిగాయి. బరవాఫత్ సందర్భంగా భారీ ఎత్తున సామూహిక వివాహాలు జరుగుతాయి. ఆరురోజుల పోలింగ్ విధుల తర్వాత సెప్టెంబరు 30వ తేదీ శెలవుదినంగా తీసుకోవచ్చని ఈసారి ఎన్నికల సంఘం కూడా ప్రకటించింది.




# అమెరికా పర్యటనకు రాహుల్‌గాంధీ

## కీలక సమావేశాల్లో పాల్గొననున్న కాంగ్రెస్ నేత



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబరు 8నుంచి 10 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. వాషింగ్టన్ డిసి, డల్లాస్‌లలో జరిగే పలు ముఖ్య సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో టెక్సాస్ విశ్వవిద్యాలయంలో ఒక కార్యక్రమం జరగనున్నది. రాహుల్ పర్యటనపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ శ్యామ్ పిట్రోడా తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత నియామకమయ్యాక రాహుల్ అమెరికా వెళ్లడం ఇదే తొలిసారి. రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేత అయినప్పటి నుంచి ఆయనతో మాట్లాడాలని ఎన్నారైలు, దౌత్యవేత్తలు, వ్యాపార ప్రముఖులు, అంతర్జాతీయ మీడియా నుంచి చాలా అభ్యర్థనలు వచ్చాయని పిట్రోడా పేర్కొన్నారు. సెప్టెంబరు 8న డల్లాస్‌లో, 9-10 తేదీల్లో వాషింగ్టన్‌డిసిలో ఉంటారని తెలిపారు. డల్లాస్‌లో టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులతో, విద్యా సంఘం ప్రతినిధులతో కలిసి సంభాషించనున్నట్లు తెలిపారు. అలాగే, పలువురు సాంకేతిక నిపుణులను కలువనున్నట్లు తెలిపారు. రెండోరోజు వాషింగ్టన్‌డిసికి వెళ్లారని చెప్పారు. అక్కడ థింక్ ట్యాంక్స్, నేషనల్ ప్రెస్‌క్లబ్‌తో పాటు పలువురితో సంభాషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటన చాలా విజయవంతమవుతుందని భావిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ఐదుసార్లు ఎంపిగా గెలుపొందారు. ప్రస్తుతం రాయ్‌బరేలీ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో ఆయన తల్లి సోనియాగాంధీ ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాయ్‌బరేలీతోపాటు కేరళ వయనాడ్‌లోని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికల్లోఆయన సోదరి ప్రియాంకగాంధీ వాద్రా పోటీ చేయ నున్నారు. రాహుల్‌గాంధీ తొలిసారిగా 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేధీ నుంచి గెలిచి లోక్ సభకు వెళ్లారు.

# పుతిన్‌కు ఐసిసి అరెస్ట్ వారంటు

## మంగోలియాలో అరెస్ట్ చేసే అవకాశం



**మాస్కో, ఆగస్టు 31:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారి చేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించడం వంటి యుద్ధ నేరాలకు బాధ్యుడిగా పేర్కొంటూ ఈ మేరకు వారెంట్ జారీ చేసినట్లు ఐసిసి స్పష్టం చేసింది. అయితే రెండో ప్రపంచయుద్ధం జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 2న పుతిన్ మంగోలియా వెళ్లనున్నారు. అయితే పుతిన్‌ను ఐసిసికి తరలించాలని మంగోలియా అధికారులను ఉక్రెయిన్ కోరినట్లు సమాచారం. అంతేకాకుండా ఐసిసిలో మంగోలియా సభ్యదేశంగా ఉండటంతో పుతిన్ అక్కడికి వెళ్లినప్పుడు ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పుతిన్ అరెస్ట్‌పై గత యేడాది పలు వార్తలు వచ్చాయి. అయితే రష్యాలో ఉన్నంతవరకు పుతిన్‌కు అరెస్టు భయం లేదని, ఒకవేళ రష్యాను వీడితే మాత్రం ఆయన్ను అదుపులోకి తీసుకోవచ్చని పలు నివేదికలు వెల్లడించాయి. అయితే ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పుతిన్‌పై దాదాపు అన్ని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో ఆయన ఇతర దేశాలకు వెళ్లడం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో పుతిన్ మంగోలియాను సందర్శిస్తుండటం ప్రాముఖ్యం సంతరించుకుంది. ఈ అనుమానాలపై క్రెమ్లిన్ స్పందించింది. పుతిన్ అరెస్టు వారెంట్‌పై చింతించాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. మంగోలియాతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని ధీమా వ్యక్తంచేశారు. కాగా భారత్ ప్రధాని మోడీ ఇటీవల రష్యా పర్యటనకు వెళ్లారు. అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమై ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం గురించి మాట్లాడుతూ శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని మోడీ హామీ ఇచ్చారు. యుద్ధభూమిలో దేనికీ పరిష్కారాలు లభించవు. చర్చలు, దౌత్యమే ముందుకెళ్లే మార్గాలు అని ఈ సందర్భంగా ఆయన పుతిన్‌కు సూచించినట్లు సమాచారం.



### రష్యాలో 22 మందితో ప్రయాణిస్తున్న

# హెలికాప్టర్ అదృశ్యం

**మాస్కో, ఆగస్టు 31:** రష్యా తూర్పు ప్రాంతంలోని కమ్‌చత్కా ద్వీపకల్పంలో 22 మందితో ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అదృశ్యమైంది. వీరిలో 19 మంది ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది ఉన్నారు. ఈ విషయాన్ని ఫెడరల్ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ కూడా ధ్రువీకరించింది. ఎంఐ-8టి శ్రేణికి చెందిన ఈ హెలికాప్టర్ వచ్కజెట్స్ అగ్నిపర్వతం సమీపం నుంచి బయల్దేరింది. కానీ, గమ్యస్థానానికి చేరలేదు. అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ డబుల్ ఇంజిన్ హెలికాప్టర్‌ను 1960ల్లో డిజైన్ చేశారు. ఈ మోడల్‌ను రష్యా, పొరుగు దేశాల్లో అత్యధికంగా వినియోగిస్తుంటారు. ఈ యేడాది ఆగస్టులో కూడా కమ్‌చత్కాలో ఇటువంటి హెలికాప్టరే 16 మంది ప్రయాణికులతో సహా కుప్పకూలిపోయింది. ఈ హెలికాప్టర్‌ను విట్యజ్ ఏరో కంపెనీ నిర్వహిస్తోంది. ఈ హెలికాప్టర్ నాడు మాస్కో పర్యాటకులను సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు తరలిస్తోందని ప్రభుత్వరంగ న్యూస్ ఏజెన్సీ ఆర్ఐఎ పేర్కొంది.

# వందేభారత్‌తో అన్ని వర్గాలకు సౌకర్యవంతమైన ప్రయాణం: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ఏళ్లతరబడి నెలకొన్న సమస్యలకు పరిష్కారంచూపించడంలో భారతీయ రైల్వేలు ఎంతో ప్రగతిని సాధించాయని ప్రధాని మోడీ ప్రశంసించారు. సమాజంలోని అన్ని వర్గాలవారికి సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని అప్పటివరకూ ఆగేది లేదని అన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా రైల్వే కొత్త ఆశలు చిగురింపచేస్తోందని అన్నారు. లక్నో, మీరట్, మదురై బెంగళూరు, చెన్నై నాగర్‌కోయిల్‌ల మధ్య వందేభారత్‌రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోడానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధిచెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపులవల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్‌రైలు వల్ల మీరట్, లక్నో మధ్య ప్రయాణసమయం గంటమేర ఆదా అవుతోందన్నారు. అలాగే చెన్నై ఎగ్మోర్ నాగర్‌కోయిల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌వల్ల రెండు గంటలు, మదురై బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వల్ల గంటన్నరవరకూ ప్రయాణ సమయం ఆదా అవుతుందని మోడీ చెప్పారు.

# భారత్-బంగ్లా సంబంధాల్లో హసీనా అప్పగింతే కీలకం

## బిఎన్‌పి ప్రధాన కార్యదర్శి మిర్జాఫఖ్రూల్ ఇస్లాం అలంగిర్



**ఢాకా, ఆగస్టు 31:** భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల సరికొత్త అధ్యాయం ప్రారంభంలో మాజీ ప్రధాని హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధానకార్యదర్శి మిర్జా ఫఖ్రూల్ ఇస్లాం ఆలంగిర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బిఎన్‌పి కోరుకుంటోందని ఆయన తెలిపారు. గతంలో ఉన్న విభేదాలను మరిచి తాము ముందుకు వెళ్లాలనుకుంటున్నామన్నారు. భారత భద్రతకు ముప్పు కలిగించే ఎటువంటి చర్యల నైనా తమ భూభాగంపై అనుమతించబోమన్నారు. ఒకవేళ బిఎన్‌పి ప్రభుత్వం బంగ్లాదేశ్‌లో అధికారం చేపడితే అదానీతో గతంలో అవామీలీగ్ కుదుర్చుకున్న ఒప్పందాన్ని పునః సమీక్షిస్తామని ఆలంగిర్ తేల్చిచెప్పారు. ఆ ఒప్పందం బంగ్లాదేశ్ ప్రజలపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోందన్నారు. ఇక బంగ్లాదేశ్ ప్రజలను అర్థం చేసుకోవడంలో భారత్ దౌత్యం విఫలమైందని అభిప్రాయపడ్డారు. ప్రజా తిరుగుబాటుతో హసీనా ప్రభుత్వం కూలిపోయినా.. న్యూఢిల్లీ బిఎన్‌పితో సంప్రదింపులు జరపడంలేదని తెలిపారు. ఇప్పటికే అమెరికా, చైనా, యుకె, పాకిస్థాన్ తమను సంప్రదించాయని గుర్తుచేశారు. మైనారిటీల రక్షణ బంగ్లాదేశ్ అంతర్గత విషయమని తేల్చిచెప్పారు. హిందువులపై దాడులు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. వాటిల్లో చాలావరకు రాజకీయ ప్రేరేపితమైనవి వెల్లడించారు. యేడాదిలోగా దేశంలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో చేసిన నేరాలు, అవినీతికి షేక్ హసీనా ఢాకాలో కచ్చితంగా విచారణను ఎదుర్కొని తీరాల్సిందేనని పేర్కొన్నారు. ఆమెకు, అవామీలీగ్ పార్టీకి అండగా నిలిస్తే.. తమ దేశంలో భారత్‌పై అభిప్రాయం దెబ్బతింటుందన్నారు. ఇప్పటికే పలుమార్లు బిఎన్‌పి హసీనా అప్పగింత డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. కొన్ని వారాల క్రితం ఆలంగిర్ డిమాండ్ చేశారు. భారత్ నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని అప్పట్లో ఆరోపించారు. హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు.

# హిమాచల్ వరదలకు 150 మంది మృతి

## రూ.1265 కోట్ల ఆస్తి నష్టం



**సిమ్లా, ఆగస్టు 31:** హిమాచల్‌ప్రదేశ్‌లో సంభవించిన వరదలు వర్షాలకు ఇప్పటివరకూ 150 మంది చనిపోయినట్లు తేలింది. గత జూన్ 27వ తేదీనుంచి నేటివరకూ సంభవించిన భారీ వర్షాలు వరదలకు ప్రాణనష్టంజరిగిందని చెపుతున్నారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ కేంద్రం సమాచారం ప్రకారం మొత్తం 1265 కోట్లమేర నష్టం జరిగిందని 40 రోట్లు మండిజిల్లాలోను, పది రోడ్లు కాంగ్రా, కుల్లులో తొమ్మిది, సిమ్లాలో ఐదు రోడ్లు ఉన్నావ్, సిరౌక్మర్, చంబా, లాహౌల్, స్పిటి ప్రాంతాల్లో కూడా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఐదు విద్యుత్, 19 మంచినీటిసరఫరా స్కీంలు భారీగా దెబ్బతిన్నట్లు తేలింది. స్థానిక వాతావరణశాఖ మండిలో ఆకస్మిక వరదలుంటాయని ముందే హెచ్చరించింది. సిమ్లా, మండి, సిర్మౌర్ ప్రాంతాల్లో ఈ వరదలు రావచ్చని హెచ్చరించింది. అంతేకాకుండా పసుపురంగు హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని సెప్టెంబరు రెండువరకూ ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. నైనా దేవి ప్రాంతంలోనే 66.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సుందర్‌నగర్ 47.1 మిల్లీమీటర్లు, జుమ్మర్‌హట్టిలో 22.8, బర్థరి 16.2మిల్లీమీటర్లు, సిమ్లాలో 16 మిల్లీమీటర్లు, బిలాస్‌పూర్‌లో 15.8 మిల్లీమీటర్లు, మనాలిలో 15 మిల్లీమీటర్లు, ఉనాలో 13 మిల్లీమీటర్లు, ధర్మశాలలో 12 మిల్లీమీటర్లు, కాంగ్రలో 10.4 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. హిమాచల్ వర్షపాతం ఇప్పటివరకూ 23శాతం తక్కువ వర్షపాతమే ఉంది. 608.7 మిల్లీమీటర్లు గతంలో కురిసిన వర్షపాతం కంటే ఈసారి 608.7 మిల్లీమీటర్లుమాత్రమే కురిసింది. రెండు రోజుల క్రితం వరకూ లాహౌల్; స్పిటి జిల్లాలోని కుంకుమ్‌సేరి ప్రాంతంలో 9.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బిలాస్ పూర్‌లో 33.9 డిగ్రీలు ఉంటే కుంకుమ్‌సేరిలో అతి తక్కువ వర్షపాతం నమోదయింది.

# చైనాతో ఇతర దేశాలకు సమస్యే

## విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** పొరుగుదేశం చైనాపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలు చైనా నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. వాటితో పోలిస్తే భారత్‌కు ఉన్న సమస్య ఇంకాస్త ఎక్కువని తెలిపారు. ఆంగ్ల పత్రిక ఎకనామిక్ టైమ్స్ నిర్వహించిన ఈవెంట్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. సరిహద్దు వివాదం కారణంగా చైనాతో మనకు సమస్య ఉంది. అలాగని చైనాతో మనకు మాత్రమే కాదు. ప్రపంచంలోని పలు దేశాలు తలనొప్పి ఎదుర్కొంటున్నాయి. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఆ దేశం గురించి చర్చించుకుంటూ ఉంటారు. యూరప్ వెళితే చైనా నుంచి ఎదురవుతున్న ఆర్థిక, జాతీయ భద్రత ముప్పు గురించి ప్రస్తావిస్తారు. అమెరికా వెళ్లినా చైనా నుంచి ఎదురవుతున్న ఆర్థిక, జాతీయ భద్రత ముప్పుగురించి ప్రస్తావి స్తారు. అమెరికా వెళ్లినా ఇదే సమస్య. కాబట్టి చైనాతో భారత్‌కు మాత్రమే సమస్య అని భావించకూడదన్నారు జైశంకర్. దశాబ్దాల క్రితం ప్రపంచదేశాలు చైనా సమస్యను పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అదే పెద్ద సమస్యగా మారింది. ప్రపంచదేశాలతో పోల్చినప్పుడు చైనాతో మనకున్న సమస్యను మరింత తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా సరిహద్దు పంచుకుంటున్నందున భారత్‌వంటి దేశాలు పెట్టుబడుల గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ చైనా నుంచి పెట్టుబడులు ఆహ్వానించకూడదని గానీ, ఆ దేశంలో వాణిజ్య సంబంధాలు నెరపకూడదనిగానీ ప్రభుత్వం అనుకోవడం లేదని, నిశిత పరిశీలన అవసరమన్నారు. కేవలం చైనా నుంచి వచ్చే పెట్టుబడులు మాత్రమే కాదు, ఏ పెట్టుబడుల విషయంలోనైనా ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు.



# నితీష్‌కుమార్ ఎన్నిక చెల్లందంటూ దాఖలైన పిటిషన్ డిస్మిస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడియు అధ్యక్షుడిగా జరిగిన ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలుచేసిన పిటిషన్‌ను ఢిల్లీహైకోర్టు డిస్మిస్ చేసింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జనతాదళ్ యునైటెడ్ పార్టీకి జాతీయ అధ్యక్షుడుగా నియమించడాన్ని సవాల్‌చేస్తూ పిటిషన్ దాఖలుచేసారు. నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉంటూనే పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం న్యాయసమ్మతం కాదని వాదించారు. అయితే ఈ పిటిషన్ విచారణకు స్వీకరించేందుకు ఎలాంటి ఆధారాలు లేవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుష్పేందర్‌కుమార్ కౌరవ్ కొట్టివేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 29ఎ ప్రకారం ఈ ఎన్నిక చెల్లదంటూ పిటిషన్‌ను దాఖలుచేసారు. ఇరుపక్షాల వాదనలు విన్నతర్వాత న్యాయమూర్తి పుష్పేంద్ర కుమార్ ఈ రిట్‌పిటిషన్ విచారణార్హం కాదని స్పష్టంచేసారు. జెడియులో ఒక వర్గం ఈ పిటిషన్ దాఖలు చేసింది. పార్టీ గుర్తులకు సంబంధించి 15వ పేరాలో జారీచేసిన ఉత్తర్వులను ఉటంకిస్తూ దాఖలయింది. 2017 నవంబరు 17వ తేదీ ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని ఈ ఉత్తర్వులు జారీ చేసింది. నితీష్‌కుమార్ వర్గం భారీ మెజార్టీతో పగ్గాలు చేపట్టింది. జెడియు పార్టీకి అధికారికంగా బాణం గుర్తును ఎన్నికల సంఘం కేటాయించింది. తదనంతరం పిటిషనర్ గోవింద్ యాదవ్‌ను పార్టీనుంచి బహిష్కరించారు. ఎన్నికల గుర్తులు ఉత్తర్వులను అనుసరించి ఈ ఉత్తర్వులు దాఖలుచేసారు. అలాగే నితీష్‌కుమార్ జెడియు అధ్యక్షుడిగా చేసిన ఎన్నిక చెల్లదంటూ యాదవ్‌మరో పిటిషన్ దాఖలుచేసారు. జనతాదళ్‌లో తాను కీలక నాయకుడిని అని పార్టీలో అనేక కీలకపదవుల్లోకొనసాగానని జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడుగా కూడా కొనసాగానన్నారు. జాతీయ మండలి నితీష్‌కుమార్ ఎంపికను సక్రమంగా నిర్వహించలేదని, పార్టీ రాజ్యాంగం అతిక్రమించి అంతర్గత ప్రజాస్వామ్య ప్రక్రియను కూడా ఉల్లంఘించిందని యాదవ్ వాదించారు. అయితే యాదవ్‌దాఖలుచేసిన పిటిషన్‌లో ఆయన డిమాండ్‌చేసినట్లు చెల్లదనేందుకు ఆధారాలు న్యాయమూర్తి అన్నారు.

# సాయం అందడంలేదని ఫినాయిల్ తాగిన యువకుడు



**జామ్‌నగర్, ఆగస్టు 31:** గుజరాత్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగడంతో పలు ప్రాంతాల్లో వరదలు పోటెత్తాయి. తమ నివాసాలు నీటిలోమునిగిపోవడంతోప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమకు తాత్కాలిక వసతి ఆహారం అందించాలని వేడుకుంటున్నా అధికారులు చర్యలు చేపట్టడంలో అలసత్వం చూపిస్తున్నారని ఒక యువకుడు తీవ్ర నిరాశకు గురయి ఫినాయిల్‌తాగి నిరసన వ్యక్తంచేసాడు. పోలీసుల వివరాలప్రకారం బాధితుడు జిల్లా అభివృద్ధి అధికారి భంభీనిఆశ్రయించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనితో అధికారులు ముంపుప్రాంతాలకు వచ్చినపుడు విపుల్ అనే యువకుడు డిడిఒపై వారికి ఫిర్యాదుచేసాడు. కనీస అవసరాలు కూడా తీర్చకపోతే అధికారులు ఉండి ఏం లాభం అంటూ ప్రశ్నించారు. తన నిరసనను తెలుపుతూ వెంట తెచ్చుకున్న ఫినాయిల్ తాగాడు. అధికారులు వెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వరదల కారణంగా చాలామంది ప్రజలు ఇళ్లలోనే చిక్కుకుపోయారని వారిని రక్షించి తాత్కాలిక వసతికల్పించాలని ఆతడు కోరాడు. ఈ సమస్యలపై జిల్లా పంచాయతీకి పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదు. గ్రామంలో కనీస వసతులు లేకపోవడం వల్ల వర్షాకాలం వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయాడు. జామ్‌నగర్ కలెక్టర్ భవిన్ పాండ్యా మాట్లాడుతూ గడచిన కొదినదరోజులనుంచి భారీ వర్షాలు కురుస్తున్నా యని డ్యామ్‌లు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే సహాయ చర్యల్లో పాల్గొన్నాయని వరదల్లో చిక్కుకున్న దాదాపు 20 వేలమందిని రక్షించామన్నారు. వారిని సహాయ శిబిరాలకు తరలించి ఆహారం వైద్యసదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. గుజరాత్‌లో వరదలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇళ్లపైకి చేరుకుని సాయం కోసం ఎదురు చూస్తున్న వారిని ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీ ఆర్ఎఫ్ భారత వైమానిక దళం భారత తీర గస్తీదళాల సాయంతో రక్షిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కేంద్రం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# మేఘాలయ సరిహద్దులో బంగ్లానేత మృతదేహం

## బంగ్లా హైకమిషన్‌కు అప్పగించిన భారత్ అధికారులు



**షిల్లాంగ్, ఆగస్టు 31:** బంగ్లాదేశ్ ఆవామి లీగ్‌కు చెందిన ప్రముఖ నేత ఇషాక్ ఆలీఖాన్ పన్నా మృతదేహం మేఘాలయ సరిహద్దుల్లో లభించడంతో నాయకుడి భౌతిక కాయాన్ని బంగ్లా కమిషన్ అధికారులకు అప్పగించారు. బంగ్లాదేశ్ ఛాత్రాలీగ్‌కు ప్రధాన కార్యదర్శిగాను, ఆవామీ లీగ్‌లో కీలక సభ్యునిగాను కొనసాగారు. ఆయన మృతదేహం బంగ్లాదేశ్ హైకమిషన్‌కు అప్పగించారు. నాయకుడు మృతదేహం ఇప్పటికీ సరిహద్దుల్లోనే ఉందని, డాకీలాండ్‌పోర్టు ద్వారా ఆతని స్వగ్రామం పిరోజ్‌పూర్ జిల్లాకు తరలిస్తారని హైకమిషన్ స్పష్టంచేసింది. కేంద్రంనుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడేంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలదని, ఈ రాజకీయ వేత్త బాడీని తమ రాష్ట్రసరిహద్దుల్లోనే గుర్తించడంతో ఇపుడుకేంద్రం ఆదేశాలతోనే అప్పగించామని మేఘాల ప్రభుత్వం చెపుతోంది. బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత పన్నా బంగ్లాను వీడి భారత్‌కు వచ్చేసారు. అయితే భారత్‌లోకి అక్రమంగా వలస వచ్చారని, డోనా భోయి ప్రాంతంనుంచి భారత్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. భారత సరిహద్దుకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈస్ట్ జైన్‌టియా హిల్స్ జిల్లానుంచి భారత్‌లోప్రవేశించాడని తెలుస్తోంది. ఈనెల 26వ తేదీ ఆయన మృతదేహాన్ని గుర్తించారు. బంగ్లాదేశ్‌పాస్‌పోర్టు ఉండటంతో బంగ్లావాసిగా తెలిపారు. పన్నా కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన వ్యక్తికి మృతదేహం బంగ్లా హైకమిషన్ సమక్షంలో అప్పగించారు. డిప్యూటి సిఎం, హోంశాఖ మంత్రి ప్రెస్టోన్ టైన్సాంగ్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు, బంగ్లా, భారత్ హైకమిషనర్లకు సమాచారం అందించామని కేంద్ర హోంశాఖనుంచి ఉత్తర్వులు అందగానే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పన్నానుంచి ఫోరెన్సిక్ పరీక్షలకు నమూనాలను కూడా సేకరించారు. మృతికి గల కారణాల దర్యాప్తుకోసం వీటిని విశ్లేషిస్తారని హోంమంత్రి తెలిపారు.

# వాయుసేన హెలికాప్టర్‌నుంచి తెగి కూలిపోయిన క్రిస్టల్ హెలికాప్టర్

**కేదార్‌నాథ్(ఉత్తరాఖండ్), ఆగస్టు 31:** కేదార్‌నాథ్‌లో ఇటీవల ఒక క్రిస్టల్ హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో దెబ్బతిన్నది. ఈహెలికాప్టర్‌ను తరలించేందుకు సైన్యం జోక్యం చేసుకని ఆర్మీ ఎంఐ 17 హెలికాప్టర్‌ను రప్పించారు. ఇందుకు ప్రత్యేకమైన కేబుల్స్‌తోక్రిస్టల్ హెలికాప్టర్‌ను కట్టి నేటి ఉదయం తరలించారు. కొద్దిదూరం ప్రయాణించిన వెంటనే కేదార్‌నాథ్ గచౌర్‌మధ్య భీంబాలి ప్రాంతంలో ఎంఐ17 హెలికాప్టర్‌కు అమర్చిన తీగలు తెగిపోయాయి. కొన్నివేల అడుగుల ఎత్తునుంచి క్రిస్టల్ హెలికాప్టర్ కొండపై పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకూ ఎవ్వరూ గాయపడలేదని సమాచారం వస్తోంది. ఉత్తరాఖండ్‌లో భారీవర్షాల కారణంగా కేదార్‌నాథ్ యాత్రను ఆగస్టులోనిలిపివేసారు. దీనితో యాత్రీకులు వాయుమార్గంలో ఇక్కడికి వస్తున్నారు. ఈ క్రిస్టల్ హెలికాప్టర్‌ను యాత్రీకులను తరలించేందుకు వినియోగిస్తున్నారు. మరోవైపు వర్షాల కారణంగా గౌరీకుండ్ కేదార్ నాథ్‌ల మధ్య చిక్కుకుపోయిన వేలాదిమంది యాత్రీకులను రక్షించేందుకు సైన్యం వాయుసేన చినూక్ ఎంఐ17 హెలికాప్టర్లను వినియోగిస్తున్నాయి.

# అమృత్-2 పథకంలో రూ.29కోట్లు మంజూరు

## 20కి.మీలు కొత్త పైప్ లైన్లు:ఎస్‌డికె నగర్, మిట్టకండ్రిగలో రిజర్వాయర్లు


ఎస్‌డికె నగర్‌లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి మున్సిపాలిటికి కేంద్ర ప్రభుత్వం అమృత 2ఓ పథకంలో రూ.29కోట్లు మంజూరు చేసింది.ఈ నిధులతో పనులు చేపట్టటానికి మున్సిపల్ ఇంజనీర్ ఆర్ లలిత ప్రతిపాదనలు రూపొందించారు. టెండర్లు పిలవటానికి అంచనా ప్రతిపాదనలు సిద్దం చేసారు.శ్రీకాళహస్తి మున్సిపాలిటి పుణ్యక్షేత్రంలో ఉంది. ఇక్కడకు నిత్యం దేశ విదేశాల నుంచి ప్రతినిధులు అతిధులు వస్తుంటారు.కాబట్టి ఈ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు స్వచ్ఛ మున్సిపాలిటిగా ప్లాస్టిక్ రహితంగా తీర్చి దిద్దుటకు ప్రభుత్వాలు ఆదేశిస్తున్నారు. తిరుపతి మున్సిపాలిటి అభివృద్ధికి తిరుమలేశుని నిధులను అందిస్తున్నారు.అభివృద్ధి చేపడుతున్నారు.అయితే శ్రీకాళహస్తి మున్సిపాలిటి అభివృద్ధి దేవస్థానం నుంచి పైసా రావటం లేదు. పైగా మున్సిపాలిటికి చెల్లించాల్సిన పన్నులు కూడా సక్రమంగా చెల్లించటం లేదు.మున్సిపాలిటి పరిధిలో పార్కింగ్ నిర్వహించుకుంటూ పాత ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన టెండర్లో వాటాను కూడా ఇవ్వటం లేదు.

**ఎస్‌డికె నగర్ అభివృద్ధికి ప్రాధాన్యత:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో నేడు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు ఎస్‌డికె నగర్.ఇక్కడ పెద్ద పెద్ద అపార్టుమెంట్లు రూపుదిద్దుకుంటున్నాయి. అయితే ఇక్కడ కనీస సదుపాయాల్లేదు.సరైన రోడ్లు లేదు. మంచినీటి సరఫరా లేదు.సరైన లైటింగ్ లేదు.ఈ దుస్థితిని గుర్తించిన అధికారులు అమృత పథకం నిధులతో అభివృద్ధికి నిర్ణయించారు. ఇక్కడ ప్రత్యేకంగా పైప్‌లైన్ వేయించనున్నారు.అంతేకాక మంచినీటి సరఫరాకు ప్రత్యేక రిజర్వాయర్‌ను నిర్మించుటకు ప్రతిపాదించారు. ముఖ్యంగా అమృత నిధులు కేవలం మంచినీటి సరఫరాకు ఉద్దేశించారు.దాంతో ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్దికి కృషి చేస్తున్నారు.ఇప్పటికే ప్రధాన కాలువలు నిర్మించారు.కానీ సబ్‌లేన్లు నుంచి కాలువల్లేదు. ఈ దుస్థితికి అమృతపథకం నిధులతో పరిష్కారం కొంత వరకు అయినా లభిస్తుంది.

**20కిలో మీటర్లు పైప్‌లైన్లు:** అమృతపథకంలో మొత్తం 20కిలో మీటర్లు పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ డిఇఇ లలిత వివరించారు. రాజీవ్‌నగర్‌లో మొత్తం మంచినీటి సరఫరాకు సంబంధించి పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభాతవార్తకు వివరించారు. దాంతో ఇక్కడ పూర్తిగా మంచినీటి సరఫరా సమస్య ఉండదు.ఇది సుమారు 95శాతం ఉంటుంది. మిగిలిన ఐదుశాతం నాలుగుమాడావీధుల్లో పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.2002-2004లో 500 మీటర్ల డయా పైపులు ఏర్పాటు చేసారు. ఇవి ఎక్కడ బడితే అక్కడ లీకేజీలు వస్తున్నాయని వాటిని మార్చనున్నట్లు తెలిపారు.కాగా శ్రీకాళహస్తిలో మూడువేల కొళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఆమె వివరించారు. అయితే ఇందుకు బిపిఎల్ వారికి ఒక కనెక్షన్‌కు రూ.212లు,అంతకు పై బడ్డ వారికి కనెక్షన్‌కు రూ.6వేలు, కమర్షియల్‌కు కనెక్షన్‌కు రూ.9.5వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.అమృత నిధులతో మిట్టకండ్రిగ వద్ద మరో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి మంచినీటి సరఫరాను అందించుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

# దులీప్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ వినోద్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలోని ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే దులీప్ ట్రోఫీని అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే దులీప్ ట్రోఫీపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఆర్డీటి, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురంలో మొట్టమొదటిసారి నిర్వహించే దులీప్ ట్రోఫీ కోసం జిల్లా యంత్రాంగం తరుపున అన్ని రకాల సహకారం అందించాలన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 నుండి 22వతేదీ వరకు నిర్వహించే దులీప్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌కు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని దాని నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఫైర్ సేఫ్టీ, డిజాస్టర్ రెస్పాన్స్ మెకానిజం పాటించాలన్నారు. క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో మెడికల్ అరెంజ్‌మెంట్స్ చేయాలని, మంచి నైపుణ్యం గల డాక్టర్లను నియమించాలన్నారు. అనంతపురం నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల జాబితాను తయారు చేయాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా వుంచాలని, అవసరమైన మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో వుంచాలని, పిహెచ్‌సి సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి టీంకు సంబంధించి ఒక లైజన్ ఆఫీసర్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియచేయాలన్నారు. జిల్లాలోని అధికారులు దులీప్ ట్రోఫీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పి జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఆదిత్యవర్మ, మున్సిపల్ అడిషనల్ కమీషనర్, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిఎస్‌డిఓ షఫీ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, కుమార్, రంజీ క్రికెటర్ షాబుద్దీన్, కోచ్ యుగంధర్, ఆంధ్ర మీడియా కో ఆర్డినేటర్ రాజగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతకు జాతీయ స్థాయి క్రికెటర్ల రాక

### - 5వ తేది నుంచి దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్

### - అరుదైన అనుభూతినిచ్చే వేడుక ఎసిఎ త్రిమెన్ కమిటీ సభ్యుడు మాంచో ఫెర్రర్


మీడియాతో మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,ఆగస్టు31,ప్రభాతవార్త:** అనంతపురంలో క్రికెట్ సందడి మొదలైంది.ఈ సారి దిగ్గజ క్రికెటర్లు క్రీడాభిమానులను అలరించేందుకు సిద్దమవుతున్నారు.జాతీయ స్థాయి క్రికెటర్లతో కూడిన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌కు అనంతపురం దేదికానుంది.అనంతపురం నగర శివారులోని ఆర్డీటీ స్పోర్ట్స్ ఆకాడమీలో 5వ తేది నుంచి 22వ తేది వరకు దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. మ్యాచ్‌లు వీక్షించేందుకు శనివారం పాస్‌లు జారీ చేయడంతో క్రికెట్ అభిమానులు వేలాదిగా ఆర్డీటీ స్టేడియంకు చేరుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు మధ్య దాదాపు 10 వేల పాస్‌లు పంపిణీ చేశారు.

అనంతపురంలో దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప అవకాశమని ఆంధ్ర క్రికెట్ అసోసియోషన్(ఏసీఏ) త్రిమెన్ కమిటీ సభ్యుడు మాంచో ఫెర్రర్ అన్నారు.శనివారం అయన పాస్‌ల పంపిణీతో పాటు స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు.అనంతరం మాంచో ఫెర్రర్ మీడియాతో మాట్లాడుతూ క్రికెట్ ప్రేమికులకు ఇదోక అరుదైన అనుభూతినిచ్చే వేడుక.అంతర్జాతీయ పోటీల తరువాత జాతీయ క్రీడలకు అత్యంత ప్రధానమైనది దులీప్ ట్రోఫీ అన్నారు.స్పోర్ట్స్ విలేజ్‌లో ఒకే సారి రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నప్పటికి ప్రేక్షకులు తిలకించేందకు ఒక మైదానంలోకి మాత్రమే అనుమతిస్తాము.మి గ్రౌండ్‌లో కూర్చునేందుకు ఏలాంటి సౌకర్యలు లేనందున అక్కడికి ఏవరినీ అనుమతించరు.మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్ జియోలో ప్రత్యక్ష ప్రసారం అవుతాయని వెల్లడించారు.మ్యాచ్‌ల నిర్వహణ కోసం క్రికెట్ అభిమానులు సహకరించాలని కోరారు.మ్యాచ్‌లు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరిస్తే మున్ముందు అనంతపురం జిల్లాకు బీసీసీఐ మరిన్ని మ్యాచ్‌లు కేటాయించేందుకు అవకాశం ఉంటుందని మాంచో ఫెర్రర్ పేర్కొన్నారు. క్రికెట్ మ్యాచ్‌లకు పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.మ్యాచ్ నిర్వహించే సమయంలో స్టేడియం చుట్టూ పక్కల పెద్ద ఎత్తున పోలీసు బలగాల పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం రూరల్ డీఎస్పీ ఎం.వి.శివారెడ్డి వెల్లడించారు.స్టేడియం సమీపంలోనే ప్రత్యేకంగా వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేశారు.మ్యాచ్‌లు జరిగే రోజున ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు మాత్రమే గ్రౌండ్‌లోకి ప్రవేశం ఉంటుంది.అ తరువాత గేట్లు మూసివేస్తామని తెలిపారు.

# జగన్ చేతకానితనంతో ఖజానా ఖాళీ

### పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త- వైద్యం :** వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతకానితనంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ చేశాడని, అయినా ముఖ్యమంత్రి నారా చంద్రాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిధులు లేమి ఉన్నా పింఛన్లు సకాలంలో అందజేస్తున్న ఘనత బాబుకి దక్కుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరంలోని 11వ డివిజన్‌లో ఉదయం నుండి పింఛన్లను నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజామున 6 గంటల నుంచే అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులైన వారందరికి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధంగా చెప్పిన సమయానికి పెన్షన్ పంపిణీ చేయడం మూడో నెల అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని ఉన్నప్పటికి ఈ నెలలో మాత్రం ఒకటో తేదీ ఆదివారం రావడంతో అధికారులను ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశంతోనే ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం పెన్షన్ నగదు కోసం కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.36 వేల కోట్లు నగదును వెచ్చిస్తుందన్నారు. గత ప్రభుత్వ అవగాహన పాలన రాహిత్యంతో ఖజానా ఖాళీ అయిందని మండిపడ్డారు. అయినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబునాయుడు సమయానికి పెన్షన్ నగదు ఇంటింటికి తీసుకెళ్లి ఇచ్చేలా ఆదేశించడం కూటమి ప్రభుత్వానికి ఉన్న కమీట్‌మెంట్ అని తెలిపారు. ఉదయం 6గంటల నుంచి పెన్షన్ పంపిణీ మొదలుపెట్టిన అధికారులందరికి తాను అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం గత ప్రభుత్వం రకరకాలుగా డైవర్ట్ చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖలో 2023-24 సంవత్సరానికి గాను మొదటి ఆరు నెలలకు 454 కోట్లు రూపాయలు ఇస్తే ఆ నిధులను మున్సిపాలిటీకి ఇవ్వమని చెబితే గత ప్రభుత్వం ఆ నిధులను కూడా ఏ విధంగా వాడేసారో అర్థం కావట్లేదని మంత్రి నారాయణ ఆగ్రహించారు. వాటిలో పాటు పంచాయతీ డిపార్టుమెంట్‌కు ఇచ్చిన రూ.900 కోట్ల రూపాయలను కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. ఈ నిధులన్ని కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు లోకల్ బాడీలకు ఇస్తుందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారులు వచ్చాక ముందుగా లోకల్ బాడీస్ బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఓ ప్రణాళిక బద్దంగా పరిపాలన విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాహకం కారణంగా ఖజానా ఖాళీ అయినప్పటికి రాష్ట్ర అభివృద్ధి ధ్యేయమని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.454 కోట్ల రూపాయలను మున్సిపల్ శాఖకు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను మున్సిపాలిటీలకు ఇస్తే మళ్లీ కేంద్రం నిధులను మంజూరు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ ఫండ్ లేని వాటిని ఎవరు వదలుకోరని చెప్పారు.

# అండర్ డ్రైనేజీ కి రూ.15 కోట్లు, తాగునీటికి రూ.3కోట్లు

### పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త- వైద్యం ;** అండర్ గ్రౌండ్‌డ్రైనేజీ పనులను పూర్తి చేసేందుకు రూ.15 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని వెంకటేశ్వరపురంలోని పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటిన పున:ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పున:ప్రారంభ పనులను మంత్రి ప్రారంభించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూగర్భ డ్రైనేజీ బ్లూప్రింట్ ప్లానింగ్‌ను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రోడ్ కట్టింగ్‌మిషన్‌తో మంత్రి స్వయంగా పనులు ప్రారంభించారు. దీంతో అక్కడ ఉన్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి నారాయణ చొరవతో పునర్జీవం వచ్చిందంటూ సంతోషించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ 2014-2019 లో తాను మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.580 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. అదే విధంగా రాబోయే తరవాల వారిని దృష్టిలో పెట్టుకుని నగర వాసులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు సంగం బ్యారేజీ నుంచి మరో రూ.550 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 95 శాతం మేర పనులన్ని పూర్తయ్యాయని, కేవలం 5 శాతం పనులు మాత్రమే ఉన్నాయన్నారు. మిగిలిన పనులు చేసి ఉంటే మూడు నెలల్లో అయిపోయి ఉండేవన్నారు. గత ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని సర్వనాశనం చేశారని తెలిపారు. 427 కిలో మీటర్ల లైన్ వేయాల్సి ఉంటే 390 కిలోమీటర్ల టీడీపీ ప్రభుత్వంలోనే ఆయిపోయిందని, మిగిలింది 36 కిలోమీటర్లేనని, అయితే దాన్ని కనీసం టచ్ కూడా చేయలేదన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ పనులను ఎల్ అండ్ టీ కంపెనీ వారితో మాట్లాడి ఆగిపోయిన పనులను పున:ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

ఇందుకు వారు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని చెప్పడంతో తాను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేలా రూ.15 కోట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం, మరో రూ.3 కోట్లు తాగునీటి పథకం కోసం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి మీద నమ్మకంతో ఎల్‌అండ్‌టీ కంపెనీ వారు పనులు ప్రారంభిస్తున్నామని చెప్పినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు.

# బిజెపికి చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలి

### -భూ అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి

### -సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

**తిరుపతిరూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో వడబోతుందని....ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజెపికి మద్దతు ఉప సంహరించుకోవాలని సిపిఐ జాతీయ కార్యధర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు. దేశంలో ప్రధాని మోదీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుందని, మోదీ తీరుపై ఆర్‌ఎస్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. గతంలో పోల్చితే బిజెపికి 60సీట్లు తగ్గాయని, మోదీ నియంతృత్వానికి ప్రజలు విసిగిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతో కాకుండా రాజ్యాంగబద్దంగా ఏ.పి. హక్కులను అడగాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన భూఅక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు. శనివారం బైరాగిపట్టేడలోని గంధమనేని శివయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలతో పాటు ఇంధన వస్తువుల ధరలు పెరగాయని ఆవేదన వ్యక్తం చేసారు. 2014లో రూ.2.25వేల కోట్ల ఎన్‌పీఏ ఉండేదని, ఇప్పుడు రూ.17లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ఆదాని, అంబాని వంటి కార్పోరేట్ శక్తుల ఆస్తులు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని, ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ మాట తప్పారన్నారు. ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అందోళన చేయనున్నట్లు తెలిపారు. ముంబాయి సినీనటి కాదంబరి జెత్వానీని వేధించిన పోలీసు అధికారులను, నేతలను విజయవాడలో కట్ డ్రాయర్లతో ఊరేగిస్తేగాని బుద్ధిరాదన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటీవలకాలంలో యాప్‌ల పేరుతో పేదలకు రుణాలు ఇస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక హైద్రాబాద్‌లో హైడ్రా పేరుతో అక్రమణ తొలగింపును నారాయణ సమర్ధించారు. ఏ.పి.లోను చంద్రబాబునాయుడు అక్రమణలకు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువును మించిన శిష్యుడు అయ్యారని, రేవంత్‌రెడ్డికి ఉన్న ధైర్యంలో 50శాతం చంద్రబాబుకు ఉన్న అలా చేసేవాడని ఎద్దేవ చేసారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, తిరుపతి జిల్లా కార్యధర్శి పి.మురళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధకృష్ణ, నగర కార్యధర్శి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ వెంకటేశ్వరునికి అలంకారాలు: శనీశ్వరునికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనివారం త్రయోదశి కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద , అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులుమిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేసారు.శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

అనూహ్యంగా పెరిగిన రద్దీ:

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'.

కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.

# రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ అధికారులు :ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్‌కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించినట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఏపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భంలో సరఫరా పునరుద్దరణ పనులను నోడల్ అధికారులు పర్యవేక్షిస్తారని అన్నారు. సంస్థ పరిధిలో అనంతపురం సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్ డిఎస్ వరకుమార్, నెల్లూరు సర్కిల్‌కు సిజిఎం కె.ఆదిశేషయ్య, తిరుపతి సర్కిల్‌కు జిఎం సిహెచ్ రామచంద్రరావు,



కడప సర్కిల్‌కు జిఎం పి.మురళి, కర్నూలు సర్కిల్‌కు జిఎం ఎస్‌కె ఇస్మాయిల్‌అహమ్మద్‌లను నియమించామన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సరషరా పునరుద్దరణ పనులను వేగవంతం చేయడం కోసం అధికారులు ,సిబ్బందితో ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షం కురుస్తున్న సమయంలో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్లక్రింద నిల్చోవద్దని కోరారు. విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగడం వంటి సంఘటనలు తెలిస్తే 1912,1800425 155333నంబర్‌లకు కాల్‌చేసి తెలియజేయాలన్నారు. ఇంకా సంస్థ వాట్సాప్ 9133331912 నంబర్‌కు సమస్యను వాట్సాప్‌చాట్ ద్వారా అధికారులకు తెలపాలని సిఎండి కోరారు.

# ఎడతెరిపి లేని వర్షం.. స్తంభించిన జనజీవనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 31, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల ప్పీడనం వాయుగుండంగా మారడంతో శనివారం కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు జనజీవనం స్తంభించింది. అంబాజీపేట మండలంలో శుక్రవారం రాత్రి నుండి శనివారం రాత్రి వరకు కురిసన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొనుగోలుదారులు బయటకు రాకపోవడంతో దుకాణ సముదాయాలు వెలవెలబోయాయి. భారీ వర్షాలు కురుస్తాయని ఉన్నతాధికారుల నుండి సమాచారం రావడంతో ప్రాథమిక, ఉన్నత




పాఠశాలలో, కళాశాలలకు శనివరం సెలవు ప్రకటించారు. సమాచారం తెలియక పాఠశాలలు, కళాశాలకు వచ్చిన విద్యార్థులు వర్షంలోనే వెనుదిరిగి వెళ్లారు.

# ప్రపంచస్థాయి రైఫిల్ షూటింగ్ కు ప్రోత్సాహమందించండి: సిఎంకు అసోసియేషన్ వినతి

**విజయవాడ, ఆగస్టు 31, ప్రభాత'వార్త' :** ప్రపంచస్థాయిలో రైఫిల్‌షూటింగ్ క్రీడాకారులను తయారుచేయడం కోసం 60 ఎకరాల భూమిని కేటాయించి మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ 24వ బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో ముఖ్య అతిథి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా 180 మంది విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.వివిధ నేపథ్యాల నుండి 800 మందికి పైగా పాల్గొని అసాధారణ ప్రతిభను ప్రదర్శించారన్నారు. 10ఎం ఎయిర్ పిస్టల్ సబ్‌యూత్‌లో 1 బంగారు పతకం, జూనియర్ మహిళలు మరియు యూత్‌లో 2 రజత పతకాలు, సీనియర్ మహిళా విభాగంలో 1కాంస్యం సాధించిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

రాప్ (ఆర్‌ఏపి) ప్రెసిడెంట్ సలిలిత్ తొట్టెంపూడి మాట్లాడుతూ రాష్ట్రానికి గర్వకారణంగా గుర్తింపు తెచ్చిన క్రీడాకారుల అసాధారణ ప్రతిభకు వన్నె దిద్దడానికి తమకు ప్రభుత్వం సహకరించాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం: మాజీ ఎంపి చింతామోహన్



**గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని తిరుపతి మాజీ ఎంపి చింతా మోహన్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి మాజీ ఎంపి చింతామోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ దేశానికే ప్రమాదమని పేర్కొన్నారు. వర్గీకరణ విషయంలో జోక్యం చేసుకొని బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం కూలిపోయిందన్నారు. వర్గీకరణ విషయంపై మోడీ, చంద్రబాబు ఇద్దరు కలిసి కుట్రపన్నారని ఆరోపించారు. పవిత్రమైన తిరుపతి తిరుమల దేవస్థానంలో కోట్లాది రూపాయిలు ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. విఐపి బ్రేక్ దర్శనాల టికెట్లను కొంత మంది దళారులు బ్లాక్‌లో అమ్ముకోవడం దారుణమైన విషయమని తెలిపారు. ముంబై స్టాక్ ఎక్స్చేంజ్ కేంద్రంగా బిజేపి రెండు లక్షల కోట్ల రూపాయిల అవినీతికి పాల్పడిందని అన్నారు. చంద్రబాబు అన్న క్యాంటీన్ల పేరుతో పేద ప్రజలను దగా చేస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్ 6న తమ్మిన పట్నంకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విభజన హామీ చట్టంలోని దుగ్గరాజపట్నం ఓడరేవుకు శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి అధికారం కోల్పోవడంతో నాయకులు పార్టీలో ఉండలేక రాజీనామాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామకృష్ణారావు, దర్శి నాగ భూషణం, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

## -పెనుగంచిప్రోలు, వత్సవాయి ప్రాంతాల్లో నిలిచిపోయిన రాకపోకలు

## -ఇండ్లలోకి చేరిన వరదనీరు -పంటకాల్వల్లా మారిన నివాసాలమధ్య రోడ్లు



ఎనుగంచిప్రోలు మండలం లింగగూడెం వద్ద వంతెనపై నుండి ప్రవహిస్తున్న వరద, జెసిబితో చెత్తను తొలగిస్తున్న అధికారులు.

**జగ్గయ్యపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్థవ్యస్తంగా మారింది. శుక్రవారం రాత్రి నుండి శనివారం రాత్రి వరకు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వ ఋ న్న న్న డ్ ా లేనివిధంగా వరద నీరు ఇండ్లలోకి చేరటం, పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోతుండటంతో ప్రజలు తీవ్ర అవస్థలు వ డ ు త ు న్నా ర ు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పల్లపు ప్రాంతాలు నీటి ముంపుకు గురయ్యాయి. శాంతినగర్, చింతలతోపు, తొర్రగుంటపాలెం, వైవై కాలనీ, యానాదుల కాలనీ, ఎన్ఎస్‌పి కాలనీలు వరద నీటి తాకిడికి గురయ్యాయి. ఇండ్లలోకి వరద నీరు వచ్చిచేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. యర్రకాల్వ మురుగు నీరు ఇండ్లలోకి చేరటంతో కుటుంబాలకు కుటుంబాలు కంటికి నిద్రలేక, ఆహారం ఏర్పాటుకాక తల్లడిల్లుతున్నాయి. పెనుగంచిప్రోలు-లింగగూడెం గ్రామాలమధ్య అలాగే గండివాగు పొంగి రహదారిపై ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే వత్సవాయి మండలంలోని పలు గ్రామాలు, జగ్గయ్యపేట మండలంలోని పలు గ్రామాలు వరద తాకిడికి అతలాకుతలం అయ్యాయి. పంటచేలు పూర్తిగా నీట మునిగిపోయాయి. మక్కపేట-పెనుగంచిప్రోలు మధ్య రైల్వే అండర్ పాస్ వద్ద వర్షం వలన నీరు భారీగా నిలిచిపోవటంతో వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య సూచించారు.



జస్టిస్ రఘునందన్‌రావు దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## కొండచరియలు విరిగిపడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్ ఆదేశాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 31, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయ ఘాట్‌రోడ్డుపై ఎటువంటి కొండచరియలు విరిగిపడకుండా ముందస్తు జాగ్రత్తలు పకడ్బందీగా తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు. భారీగా కురుస్తున్న వర్షాలతో పాక్షికంగా దెబ్బతిన్న ఘాట్‌రోడ్డును కలెక్టర్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం భద్రత దృష్ట్యా ఘాట్‌రోడ్డుపైకి ఎటువంటి వాహనాలను అనుమతించరాదని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి కొండచరియలు విరిగిపడకుండా తాత్కాలికంగా పటిష్టచర్యలు తీసుకుని, వర్షప్రభావం తగ్గగానే ఆదునిక సాంకేతికతను వినియోగించి శాశ్వత పరిష్కారాలను తీసుకునే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

– ఆలయాభివృద్ధి పనులు పరిశీలించిన కమీషనర్:

దుర్గమ్మ ఆలయాభివృద్ధిపనులను దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ శనివారం ఇఒ కెఎస్ రామారావుతో కలిసి పరిశీలించారు. వర్షాలవల్ల కొండచరియలు విరిగిపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇఒకు ఆదేశాలిచ్చారు. శాశ్వతంగా కొండచరియలు విరిగిపడే సమస్య పరిష్కారానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మిటిగేషన్ వారితో మాట్లాడామని, వారి సహకారంతో సెన్సార్‌లు, ఇతర టెక్నాలజి వినియోగించి శాశ్వత పరిష్కారం చేపట్టనున్నట్లు మీడియాకు తెలిపారు. ఇక అభివృద్ధి పనుల వివరాలపై ఆయన మాట్లాడుతూ త్వరలో భక్తులకు అందుబాటులోకి నూతన కేశఖండన శాల అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఛీఫ్ ఇంజనీర్ జివిఆర్ శేఖర్, ఆలయ ఇఇలు విఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఏఇఇలు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

– దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి: దుర్గమ్మను శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు దంపతులు దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవ స్త్రం, మెమొంటోలు అందించారు.

### మున్సిపల్ డిఈ సస్పెన్షన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పిఠాపురం మున్సిపాలిటీలో డిఈగా పనిచేస్తున్న ఎస్ భవాని శంకర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. శనివారం కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ కనకారావు, డిఈ భవాని శంకర్‌ల మధ్య జరిగిన ఘర్షణపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జెన్కో ద్వారానే రామగుండం విద్యుదుత్పత్తి కేంద్రం నిర్మించండి

### ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు పవర్ ఎంప్లాయిస్ జెఎసి వినతి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కోతోనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరింది. ఈ మేరకు శనివారం జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, కోచైర్మన్ శ్రీధర్, సదానందం తదితరులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రకటన స్వాగతిస్తున్నామన్నారు. ఇటీవల టిజిజెన్‌కోకి చెందిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసేసి సుమారుగా 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి సింగరేణి చేత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నారన్న ప్రచారంతో విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టే నూతన ప్రాజెక్టలన్నింటిని వందశాతం ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి జెన్‌కో ద్వారానే నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎడ్‌సెట్ మొదటి విడతలో 9,817 మందికి సీట్లు

### సెప్టెంబరు 2 నుంచి 5లోపు కాలేజీల్లో చేరాలి

### అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా శనివారం మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. 14,211 కన్వీనర్ సీట్లకిగానూ .. 9817 సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 2 నుంచి 5 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 26 వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 16,841 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 9,817 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేశారు.

రాష్ట్రంలో ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో పాల్గొనే కాలేజీల సంఖ్య గత ఏడాది కంటే తగ్గింది. గత ఏడాది రాష్ట్రంలో ఉన్న 208 ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 199 కాలేజీలకే యూనివర్సిటీలు అనుమతి ఇవ్వగా.. ఈ ఏడాది వాటిలో కేవలం 166 కాలేజీలకే అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది.గత ఏడాది అనుమతి ఉండి.. ఈ ఏడాది అనుమతి రాని 33 కాలేజీలకి అనుమతి ఇవ్వలేదు. ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 31న జారీ చేయగా.. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఆగస్టు 8 నుంచి 23 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఆగస్టు 24న ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు 24 నుంచి 26 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ అవకాశమిచ్చారు. వారికి శనివారం మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు.

## కెసిఆర్ ప్రజల్లోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల్లో రావడాన్ని స్వాగతిస్తున్నామని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీకి ప్రతిపక్ష నాయకుడిగా హాజరై ప్రజల తరుపున పోరాడాలని ఆహ్వానించామన్నారు. కెసిఆర్ ప్రజల సమస్యల మీద ఎన్ని రోజులు అంటి ముట్టనట్లు ఉన్నారన్నారు. వస్తా వచ్చారు కానీ కెసిఆర్ ఇచ్చిన 2014,2018 ఎన్నికల మేనిఫెస్టోలో ఏం పెట్టారు, ఏం చేశారు, మేము ఏం చెప్పాం,ఏం చేశామో చర్చ పెడతామన్నారు. దళిత సిఎం నుంచి దళితులకు మూడెకరాల భూమి, ఇంటికి ఉద్యోగం, ప్రతి జిల్లాకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎది అమలు చేయలేదన్నారు. ఎవరు ఏం చేశారో యాదాద్రి వేదికగా చర్చ పెడదామన్నారు. బిజెపి మీద ఫైట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ బిజెపి చేసిన అన్యాయం మీద పోరాటం కలిసి చేయాలన్నారు. విభజన హామీలు అమలు చేయాలని అని సిఎం, మంత్రులు ఎన్ని సార్లు కల్పిన మొండి చేయి చూపారు. మిషన్ కాకతీయ కాదు, కమిషన్ కాకతీయ రూపకర్త హరీస్‌రావు చెరువులను కాపాడుతుంటే విమర్శలు చేస్తున్నారన్నారు. 33 జిల్లాలలో పది వేల కోట్లతో నిధులు కేటాయించింది కమిషన్ తీసుకునే కదా అన్నారు. అందుకే ఆ పనులను తొలగించామన్నారు. కెసిఆట్ ఖర్తేకి బుల్డోజర్ ప్రభుత్వం అని ట్వీట్ చేస్తున్నారన్నారు. ఒక మున్సిపల్ మంత్రిగా పనిచేసిన వ్యక్తి అక్రమ నిర్మాణం అని తెలిసి కూడా లీజుకు ఈసుకున్నారన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆవేశంగా మాట్లాడుతున్నారన్నారు. అక్రమ నిర్మాణాలు చేసిన విద్య సంస్థలు కూల్చివేతకు సెలవుల వరకు వేచిచూస్తామని చెప్పారు. అపోజిషన్ అంటే ఎక్స్ వేదికగా ట్వీట్ చేయడం అయిపోయిందన్నారు.

## ఏకీకృత పెన్షన్ విధానాన్ని తెలంగాణలో అనుమతించొద్దు

### ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డికి ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకి భద్రత లేని ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను అనుమతించొద్దని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి చేసింది. 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేలా చూడాలని ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి లచ్చిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం చిన్నారెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులకి భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) జనవరి 1, 2004న ఎన్‌డీయే ప్రభుత్వ హయాంలో కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకి ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. దానికి కొనసాగింపుగా 2013లో నాటి యూపీఏ హ యాంలో చట్టరూపం దాల్చగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబర్ 1 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు.

భద్రత లేని సీపీఎస్ విధానాన్ని దేశ వ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పీఎఫ్ఆర్‌డీఏ మరొకసారి రాష్ట్ర ప్రభుత్వంను.. ఉద్యోగులకి ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంచుకుంటారని ఆప్షన్ కోరగా సీపీఎస్ విధానం నుంచి వైదొలగటానికి అవకాశం వచ్చినప్పటికీ నాటి తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 23, 2014న జీవో 28 ద్వారా సీపీఎస్ విధానాన్ని కొనసాగిస్తూ రహస్యంగా అగ్రిమెంట్ చేసుకుని ఉద్యోగులను మోసం చేసిందని చిన్నారెడ్డికి గుర్తు చేశారు.

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా చూడాలని చిన్నారెడ్డిని కోరారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్టు ఉద్యోగుల జేఏసీ నేతలు తెలిపారు.


## ఇరువర్గాల ఘర్షణలతో ఉద్రిక్తత

### హోటల్ గరిటలు, కట్టెలతో కొట్టుకున్న యువకులు

**కొత్తూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో యువకుల మధ్య విబేదాలు భగ్గుమన్నాయి. మాటమాట పెరగడంతో ఇరువర్గాలు దాడి చేసుకోగా పలువురు గాయపడ్డారు. ఈసంఘటనలో పరస్పర ఫిర్యాదులను స్వీకరించిన కొత్తూర్ పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.

కొత్తూర్ పోలీస్ స్టేషన్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం....దర్గాలో రాత్రి హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో సయ్యద్ రఫీక్, ఫయాజ్ మునవర్ వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇరువర్గాల వారికి రక్తగాయాలు అయ్యినట్లు సీఐ తెలిపారు. ఇరువర్గాల వారి ఫిర్యాదుల మేరకు కేసులు రిజిస్టర్ చేయడం జరిగిందని వివరాలు ఏమనగా.... సయ్యద్ రఫీక్‌కు చెందిన 9మంది సబ్ కాంట్రాక్టర్లు, ప్రధాన కాంట్రాక్టర్ ఖాజాపాషా దగ్గర దర్గా మెయింటెన్స్‌కు సంబంధించి సబ్ కాంట్రాక్ట్ తీసుకుని పనులు నిర్వహిస్తున్నారని, ఫయాజ్ మునవర్ ఓ టీవీ చానెల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడని, ఫయాజ్ తన వర్గం వారికి నెలకు 5లక్షల మాములు ఇవ్వాలని, ఇవ్వకపోతే దర్గా మెయిన్‌టెన్స్ పనులు జరుపుకోనియమని వారిని బెదిరిస్తూ గత కొంతకాలంగా సతాయిస్తుండగా నిన్నటి రాత్రి దర్గాలోని బొమ్మల షాప్ దగ్గర ఫయాజ్ బ్యాచ్ కట్టెలతో హోటల్‌లోని గరిటలతో రఫీక్ వర్గీయులపై దాడిచేయగా వారికి రక్తగాయాలయ్యాయి తెలిపారు. రఫిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

అదేవిధంగా ఫయాజ్ మామ అయినా శౌకత్, నవాజ్ తదితరులకు నిన్నటి సాయంకాలం జరిగిన గొడవ గురించి సయ్యద్ రఫీక్ వాళ్లని అడగడానికి ఫయాజ్ తన మామ వాళ్ల బ్యాచ్‌తో వెళ్లి అడుగగా వారు పాత కక్షలు మనస్సులో పెట్టుకుని కొట్టారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ఇరువర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని కొత్తూర్ పోలీస్ స్టేషన్ సీఐ మీడియాకు తెలిపారు.



హైదరాబాద్ కమిషనరేట్‌లో పదవీవిరమణ చేసిన అధికారులు, సిబ్బందికి సత్కారం చేసి, వీడ్కోలు పలికిన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ పోలీసు కమిషనర్ (కోఆర్డినేషన్) డాక్టర్ గజారావు భూపాల్.

## పదవీవిరమణ చేసిన పోలీసులకు సత్కారంతో వీడ్కోలు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో సుధీర్ఘ కాలం పాటు పనిచేసిన 29 మంది అధికారులు, సిబ్బంది శనివారం నాడు పదవీ విరమణ చేశారు. వీరికి బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఘనంగా సన్మానం జరిగింది. వీరిని జాయింట్ పోలీసు కమిషనర్ (కో..ఆర్డినేషన్) డాక్టర్ గజారావు భూపాల్‌తో పాటు సిటీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి తదితరులు సన్మానించడంతో పాటు పోలీసు శాఖలో ఇంతకాలం వారందించిన సేవలను కొనియాడారు. శేష జీవితం సుఖమయంగా సాగాలని జాయింట్ పోలీసు కమిషనర్ (కో..ఆర్డినేషన్) డాక్టర్ గజారావు భూపాల్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పదవీ విరమణ చేసిన వారిలో ఒక అదనపు డిసిపి, ఏడుగురు ఎస్ఐలు, 17 మంది 17 మంది, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఒక కానిస్టేబుల్ మరో మినిస్టీరియల్ అధికారి వున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీని వాస్, ఎడిఒ శ్రీదేవి తదితరులు కూడా పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి

### వాటి కూల్చివేతలో అందరికి ఒకే చట్టాన్ని వర్తింపచేయాలి

### ప్రజలు, ప్రభుత్వ ఆస్తుల రక్షణలో హైడ్రా బాధ్యతతో వ్యవహరించాలి

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడింది: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** అక్రమ నిర్మాణాలు ఎంత పెద్ద నాయకులకు ఉన్నా అందరికి ఒకే చట్టాన్ని వర్తింపచేయాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నగరంలో చెరువులను పరిరక్షించాల్సి ఉందని, అందులో అక్రమ కట్టడాలు ఉంటే కూల్చివేయాల్సిందే అన్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలన్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించి కట్టిన కట్టడాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలన్నారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు కాపాడటంలో హైడ్రా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌ల పరిధిలో నిర్మించిన ఆక్రమణలకు సంబంధించిన పూర్తి వివరాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలన్నారు. ఆరోపణలు, విమర్శలతో హైడ్రా సెంట్రిక్‌గా డైలాగ్‌వార్‌తో చర్చల్లో నిలిచేలా రగడ సృష్టించి ప్రజాసమస్యలను పక్కదోవ పట్టించడంలో ప్రభుత్వం సఫలీకృతం అవుతుందన్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో కబ్జాకు గురైన అసైన్డ్, ఎండోమెంట్, శిఖం భూముల మీద సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. 20 సంవత్సరాలుగా గ్రేటర్ హైదరాబాద్‌లో కబ్జాలకు గురైన భూముల్లో జరిగిన నిర్మాణాల వివరాలను పబ్లిక్‌డొమైన్‌లో ఉంచి ఆ తరువాత కూల్చివేయాలన్నారు. అప్పుడే హైడ్రా పట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందన్నారు.

రాష్ట్రంలోనప్రజలు విష జ్వరాలతో బాధ పడుతున్నారన్నారు. డెంగీ, వైరల్ ఫీవర్‌తో ప్రజల ప్రాణాలు పోతున్నా యన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది లేరని, పాలన గాడి తప్పిందన్నారు. పడకేసిన ప్రజారోగ్యం నుంచి ప్రజల దృష్టి మరల్చేలా ప్రభుత్వం హైడ్రామాలు సృష్టిస్తుందన్నారు. గ్రామాలు, పట్టణాలలో కనీస సౌకర్యాలు లేక నిధుల లేమితో కొట్టుమిట్లాడుతున్నా యన్నారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారన్నారు. పిఎం విశ్వకర్మ ద్వారా తెలం గాణలో 52వేల మంది లబ్ధిపొందారన్నారు. బి జెపి, బిఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలలో భాగంగానే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిందని సిఎం మాట్లాడారని ఇది సరికాదన్నారు. బిఆర్ఎస్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతిలో కూరుకుపోయాయని, అభివృద్ధి కుంటుపడిందన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధం

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్

### త్రిఫ్ట్ పథకానికి రూ.90 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేనేత కళాకారుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్దంగా ఉందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే త్రిఫ్ట్ పథకానికి సంబంధించి రూ.90 కోట్లను విడుదల చేసింది. రాష్ట్రంలో 36,133 మందికి కార్మికులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే నేతన్నల బీమాకు అవసరమైన నిధులను సైతం భీమా కంపెనీలకు చెల్లించినట్లు శైలజారామయ్య తెలిపారు. సెప్టెంబరు రెండవ వారంలో హైదరాబాద్‌లో ఒక చేనేత సభ నిర్వహించి సిఎం చేతుల మీదుగా త్రిఫ్ట పథకానికి సంబంధించి చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత సంఘం నాయకులు పున్న గణేష్ సచివాలయంలో శైలజరామయ్యను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## ఓపెన్ వర్సిటీ అడ్మిషన్ గడువు పెంపు

### సెప్టెంబరు 30 వరకు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ అడ్మిషన్లకి గడువును పొడిగించారు. రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజు చెల్లించి డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరడానికి సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించినట్టు యూనివర్సిటీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్సిటీలో 2022-23, 2023-24లలో డిగ్రీలో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకుముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేకపోయిన విద్యార్థులు కూడా సెప్టెంబరు 30లోపు ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్‌డెస్క్ నంబర్లు 7382929570/580, 040-23680222/333/444/555 టోల్‌ఫ్రీ నంబర్ 18005990101లో సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు అధికారులు తెలిపారు.

## జంటనగరాలు, శివార్లలో పబ్‌లు, బార్లపై టి.నాబ్, అబ్కారీ శాఖ దాడులు

### 107 మంది మందుబాబులకు డ్రగ్ డిటెక్షన్ పరీక్ష.. ఆరుగురికి పాజిటివ్

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యంతో పాటు మాదక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయనే సమాచారంతో నార్కోటిక్ బ్యూరోతో పాటు అబ్కారీ శాఖ అధికారులు శుక్రవారం రాత్రి జంట నగరాలు, శివార్లలో మెరుపు దాడులు నిర్వహించారు. మొత్తం 25 పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్ల లో జరిపిన దాడుల్లో 107 మంది మందు బాబులపై అనుమానం వచ్చి వీరికి డ్రగ్ డిటెక్షన్ పరీక్ష నిర్వహించగా ఆరుగురికి పాజిటివ్ రిపోర్టు వచ్చింది. మాదకద్రవ్యా లు తీసుకున్నట్లుగా పాజిటివ్ నివేదిక వచ్చిన వారిలో ముగ్గురు గంజాయి సేవించగా మిగతా ముగ్గురు వేరే డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. రాత్రి 11 గంటల నుంచి అర్థ రాత్రి ఒంటి గంట వరకు ఈ దాడులు కొనసాగాయి. దాడుల సందర్భంగా నార్కోటిక్ బ్యూరో, అబ్కారీ శాఖ అధికారులు అనేక మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లకు రెగ్యులర్‌గా వచ్చే కస్టమర్లు ఎవరు? వీరి బ్యాగ్రౌండ్ ఏమిటి? ఎంతకాలం నుంచి వీరు వస్తున్నారు? వీరిపై గతంలో డ్రగ్స్ కేసులతో పాటు ఇంకా ఏమైనా కేసులున్నాయా? అని విచారించారు. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయిన వారిపై అబ్కారీ శాఖ అధికారులు కేసులు నమోదు చేసి విచారణ చేయసాగారు. వీరిపై గతంలో ఏమైనా కేసులున్నాయా? అని విచారిస్తున్నారు. ఎంతకాలం నుంచి వీరు డ్రగ్స్‌కు బానిసలుగా మారారనే దానిపైనా విచారిస్తున్నారు.

#### 500 మందికిపైగా డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు..

#### 50 మందికిపైగా పాజిటివ్ రిపోర్టు

ఇదిలావుండగా జంట నగరాలు, శివార్లలో బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లలో టి.నాబ్, అబ్కారీ శాఖ అధికారులు రెండు నెలలుగా దాడులు వరుసగా దాడులు ని ర్వహిస్తుండడం తెలిసిందే. ఇప్పటి వరకు 500 మందికి పైగా మందు బాబులకు డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించగా ఇందులో 50 మందికి పైగా పాజిటివ్ రిపోర్టు వచ్చింది. వీరిపై కేసులు నమోదు చేసి విచారిస్తున్నారు. ఈ దాడులు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయని నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ సందీప్ శాండిల్యా తెలిపారు.

## గ్రూప్-3 అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్

### సెప్టెంబరు 2 నుంచి 6 వరకు అవకాశం

### టిజిపిఎస్‌సి సెక్రటరీ నవీన్ నికోలస్

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-3 పోస్టుల భర్తీకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) మరోసారి ఎడిట్ సౌకర్యం కల్పించింది. గ్రూప్-3 పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి మరోసారి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని నిర్ణయించినట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఎడిట్ సౌకర్యం కల్పించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 1300కిపైగా గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 30, 2022న టీజీపీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 29/2022ను జారీ చేసింది. ఆ తరువాత ఫిబ్రవరి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. సుమారు మూడున్నర లక్షలకిపైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి గతంలోనే ఒకసారి తమ దరఖాస్తులో తప్పులను సరిచేసుకోవడానికి అవకాశం కల్పించిన టీజీపీఎస్సీ.. మరోసారి ఎడిట్ ఆప్షన్‌ను ఇచ్చింది. సెప్టెంబర్ 2 నుంచి 6వ తేది సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించారు.

## టి-శాట్ ద్వారా గ్రూప్-1కు ఇంగ్లీష్‌లోనూ పాఠ్యాంశ ప్రసారాలు

### నేటి నుంచే క్లాసులు ప్రారంభం: సిఇఒ వేణుగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొన సాగుతున్న టి-శాట్ ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులకు గ్రూప్-1 పాఠ్యాం శాలను ప్రసారం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు తెలుగులో పాఠ్యాంశాలను ప్రసారం చేస్తుండగా.. ఇకపై ఇంగ్లీష్‌లోనూ ప్రసారం చేయ నున్నట్టు టి-శాట్ సిఇఒ బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ఆధ్వ ర్యంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న పోటీ హాజరవుతారన్నారు.

# పవన్‌కల్యాణ్ పుట్టినరోజు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ




హీరో సాయిధరమ్ తేజ్ చేతుల మీదుగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ చేశారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లో లక్ష కాపీలు పంపిణీకి ఏర్పాట్లు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'మార్క్ మీడియా' నుండి ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షల కాపీల పంపిణీకి సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న ఈ సంచికను రామోజీ ఫిలింసిటీలో హీరో ధరమ్‌తేజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. పవన్‌కళ్యాణ్‌పై ప్రచురించిన ఈ ప్రత్యేక సంచికను అభిమానులందరూ తప్పకుండా చదవాలని కోరారు. ఈ ప్రత్యేక సంచిక పవన్ కళ్యాణ్ ఉద్దేశాలు, రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ఆయన పడిన శ్రమ, భవిష్యత్తు తరాల అభివృద్ధి పట్ల ఆయన వ్యూహాలు తదితర అంశాలతో సుమారు 25 మంది సీనియర్ జర్నలిస్టులు రాసిన ఆర్టికల్స్‌తో రూపొందుతున్న ఈ పత్రికను ప్రతి ఒక్కరూ చదవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా.. సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ శ్రీ ప్రభు మాట్లాడుతూ, మెగా ఫ్యామిలీపై ఎడిటర్ అండ్ పబ్లిషర్ పెచ్చెట్టి మురళీ రామకృష్ణా రెడ్డి ప్రత్యేక అభిమానంతో రూపొందిం చిన ఈ పత్రికను ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎడిటర్ అండ్ పబ్లిషర్ పెచ్చెట్టి మురళీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్‌పై ఉన్న ప్రేమ, అభిమానంతో ఈ పత్రికను మీ ముందుకు తీసుకురావడం జరిగిందని, యువత ఆయన గురించి మరింత తెలుసుకొని అనుసరించాల్సి న విషయాలు ఎన్నో ఉన్నాయని, భవిష్యత్ తరాల పట్ల ఆయన పడుతున్న తపన చేస్తున్నటువంటి వ్యూహరచన తెలుసుకొని అనుసరించాలని, ఆయనలా ఆలోచించే నాయకులు బహు అరుదు అని, ఆయనకు ప్రతి ఒక్కరూ తమ యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.

ఎంతో మంది శ్రమకోర్చి రూపొందించిన ఈ పత్రికలో తను భాగస్వామిని అవుతానని పవన్ కళ్యాణ్ అభిమాని వీడియో గ్రాఫర్ చంద్ర తక్షణ స్పందనతో రూ. 20 వేలు విరాళం ప్రకటించారు. హీరో సాయిధరమ్ తేజ్, మార్క్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత పెచ్చెట్టి మురళీ రామకృష్ణా రెడ్డి, పలువురు సీనియర్ జర్నలిస్ట్‌లు పాల్గొన్నారు.

# సస్పెన్స్‌థ్రిల్లర్ ఘటికాచలం

నిఖిల్ దేవాదుల హీరోగా నటిస్తున్న సినిమా 'ఘటికాచలం'. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఓయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ప్రొడ్యూసర్ ఎం.సిరాజు. 'ఘటికాచలం' చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ రోజు 'ఘటికాచలం' సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. 'ఘటికాచలం' ఫస్ట్‌లుక్‌లో రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపిస్తున్నారు. హీరో నిఖిల్ దేవాదుల. ఈ రెండు లుక్స్‌లో ఒకటి ఇన్నోసెంట్‌గా, మరొకటి ఇంటెన్స్‌గా కనిపిస్తోంది. టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ ఆసక్తికరంగా ఉంది 'ఘటికాలచం' సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమా ఈటీవీ ప్రభాకర్, ఆర్వికా గుప్తా, జోగి నాయుడు, సంజయ్ రాయ్ చుర, దుర్గాదేవి ఇతర కీలక పాత్రల్లో కనిపించ నున్నారు. త్వరలోనే 'ఘటికాచలం' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.



నటీనటులు : నిఖిల్ దేవాదుల, ఈ టీవీ ప్రభాకర్, ఆర్వికా గుప్తా, జోగి నాయుడు, సంజయ్ రాయ్‌చుర, దుర్గాదేవి తదితరులు.

# '35-చిన్న కథకాదు' సింపుల్ స్టోరీ

నివేదాథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35 - చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి,సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్, డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నివేదాథామస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'35' చిన్న కథ కాదు'లో మదర్ రోల్‌లో కనిపిస్తున్నారు కదా.. మదర్ క్యారెక్టర్ ఆఫర్ చేసినప్పుడు ఎలా అనిపించింది?**

'35-చిన్న కథకాదు' సింపుల్ అండ్ బ్యూటీఫుల్ స్టోరీ. స్టార్ట్ టు ఫినిష్ ఆ వరల్డ్‌లో కాంప్రమైజ్ లేకుండా రాసిన స్టోరీ. -నివేదాథామస్ కాకుండా సరస్వతి పాత్రే కనిపిస్తుంది. ఇలాంటి పాత్ర చేయడం నాకు చాలా ఇష్టం. ఇండియన్ సొసైటీలో 22 ఏళ్లకే ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని జనరల్‌గా అడుగుతారు. నేను హౌస్ వైఫ్ క్యారెక్టర్ చేయడం పెద్ద ప్రాబ్లమ్ లేదు. యాక్టర్‌గా అన్ని పాత్రలు చేయాలి.మదర్‌గా బాగా చేశాను అనే బదులు సరస్వతి పాత్రని బాగా చేశారని మీరంతా చెబితే సంతోషిస్తాను (నవ్వుతూ). నివేదాథామస్ ఏ పాత్రనైనా చేయగలదని దర్శకులు నమ్మగలిగితే యాక్టర్‌గా అంతకు మించిన ఆనందం మరొకటి వుండదు.



**ఈ కథలో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

'35-చిన్న కథకాదు' వెరీ రూటెడ్ స్టోరీ. డైరెక్టర్ నందకిషోర్ కథని అద్భుతంగా రాశారు. ఇందులో తిరుపతి వేంకన్నస్వామి కూడా కథలో ఒక క్యారెక్టర్. కథ ఇంత రీజనల్‌గా రూటెడ్‌గా వుండటం నాకు చాలా నచ్చింది.ఇన్నోసెంట్ ఫ్యామిలీ స్టోరీ ప్రేక్షకులకు చాలా నచ్చుతుంది.

**ఇది ఎడ్యుకేషన్ స్టోరీనా?**

మ్యాథ్స్ అనేది చిన్న పార్ట్ మాత్రమే. ఇందులో చాలా మాస్ మూమెంట్స్ క్లాస్ రూమ్ నుంచే వస్తాయి. చాలా నోస్టాల్జియా మూమెంట్స్ వుంటాయి. భార్య,భర్త, పిల్లలు, టీచర్ స్టూడెంట్స్ ఇలాంటి రిలేషన్‌షిప్స్ గురించి అందంగా చెప్పడం జరిగింది.

**35- చిన్న కథకాదు.. టైటిల్ మార్కులని ఉద్దేశించి పెట్టినదేనా?**

అవును. మ్యాథ్స్‌లో పిల్లలకి చాలా ఫండమెంటల్ డౌట్స్ వుంటాయి. ఇందులో మా పెద్దబ్బాయికి అన్ని సబ్జెక్ట్స్ వస్తాయి కానీ మ్యాథ్స్‌లో చాలా ప్రాబ్లమ్స్ వుంటాయి. అవి చాలా మంది రిలేట్ చేసుకునేలా వుంటాయి.

**రానా దగ్గుబాటి ఈ సినిమా ప్రెజెంట్ చేయడం ఎలా అనిపించింది?**

రానాకి ఈ సినిమా కథ ముందు నుంచి తెలుసు. సురేష్ ప్రొడక్షన్‌తో ఆయన ఈ సినిమా ప్రెజెంట్ చేయడం చాలా ఆనందంగా వుంది.



న్యూలుక్ నేహాశెట్టి

# బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వానం



**నందమూరి బాలకృష్ణ** నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సర్వోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ సెలబ్రేషన్స్‌ని ప్లాన్ చేశారు. సాయిప్రియ కన్‌స్ట్రక్షన్స్ మెయిన్ స్పాన్సర్‌గా సుచిర్ ఇండియా, వేగా జువెలెర్స్, కెఎల్‌ఎమ్ షాపింగ్ మాల్, శ్రేయాస్ మీడియాకలిసి చేస్తున్న ఈ కార్యక్రమంలో ఎంతోమంది అతిరథ మహారథులు పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే ఎంతోమందికి ఆహ్వానాన్ని అందించారు. అయితే కొంతమందికి ఆహ్వానాలు అందలేదని వస్తున్న వార్తలపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్పందిస్తూ ప్రెస్‌మీట్ నిర్వహించి క్లారిటీ ఇచ్చింది.ఈ ప్రెస్‌మీట్‌లో ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు సినీ రంగంలోని అన్ని శాఖలు కలిసి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నాయి. ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు ఇలా అందరూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా పలువురు ప్రముఖులు పాల్గొంటారు. ఇతర రాష్ట్రాల ఫిల్మ్ ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖులు వస్తారు. ఈవెంట్‌ను శ్రేయాస్ మీడియా నిర్వహిస్తోంది. ఇన్విటేషన్స్ అందలేదని మాకు కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. అన్ని యూనియన్ల ద్వారా సభ్యులందరికీ పీడీఎఫ్ రూపంలో అందరికీ పంపించాము. ఫిజికల్ ఇన్విటేషన్ ఎవరికైనా రాకపోతే తెలుగు ఇండస్ట్రీ మన కుటుంబమని భావించి అందరికీ ఇదే మా వ్యక్తిగత ఆహ్వానం అని భావించిన ప్రతి ఒక్కరూపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. అని చెప్పారు.

స్పాన్సర్ కిరణ్ మాట్లాడుతూ, 'బాలకృష్ణ 50 ఏళ్ల వేడుకలలో భాగం కావడం మా అదృష్టం. ఒక చారిత్రాత్మక ఈవెంట్‌లా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ఒక మంచి వ్యక్తి, ఒక మంచి నటుడు. అజాత శత్రువు అయిన బాలకృష్ణకి ఇలాంటి సన్మానం చేయడం నిజంగా గొప్ప విషయం. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి' అని పిలుపునిచ్చారు. కెఎల్‌ఎం ఫ్యాషన్ మాల్ కల్యాణ్ మాట్లాడుతూ, బాలకృష్ణ నటన ప్రారంభించి 50 ఏళ్లు పూర్తి అవుతోంది. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలోని అన్ని శాఖలు కలిసి ఇలాంటి కార్యాక్రమం చేయడం ఇది మొదటిసారి. ఈ కార్యక్రమానికి మీడియాలో మంచి క్రేజ్ వస్తోంది. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగాలని కోరుకుంటున్నా అన్నారు.

# మీడియా మిత్రుల విషెస్ అందుకున్న కొత్త జంట హీరో కిరణ్ అబ్బవరం, రహస్యకిరణ్



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య ఈ నెల 22న వివాహం చేసుకున్నారు. బంధుమిత్రుల సమక్షంలో కర్ణాటకలోని కూర్గ్‌లో వీరి పెళ్లి వేడుకలు జరిగాయి. ఈ రోజు మీడియా మిత్రుల విషెస్ అందుకున్నారు. హైదరాబాద్ ఎఫ్ఎన్‌సిసిలో జరిగిన కార్యక్రమంలో మీడియా మిత్రులతో కిరణ్ అబ్బవరం, రహస్య ఇంటరాక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిరణ్ అబ్బవరం, రహస్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం, రహస్య మాట్లాడుతూ-మీడియా మిత్రులు మా కెరీర్ ప్రారంభం నుంచీ ప్రోత్సాహం అందిస్తున్నారు. మేము కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మీ బెస్ట్ విషెస్ మాతో ఎప్పుడూ ఉంటాయని భావిస్తున్నాం అని అన్నారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'క' అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో నటిస్తున్నారు. త్వరలో ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'సుబ్రహ్మణ్య' ప్రీలుక్ పోస్టర్ రిలీజ్

అద్వాయ్, పి.రవిశంకర్, తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల, ఎస్‌జి మూవీ క్రియేషన్స్ పాన్ ఇండియా ఫిల్మ్ పవర్‌ఫుల్ టైటిల్ ప్రముఖ నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి. రవిశంకర్ తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేసేందుకు సెకెండ్ టైమ్ మెగా ఫోన్ పట్టారు. 'సుబ్రహ్మణ్య' టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ప్రతిష్టాత్మకంగా ఎస్.జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.2 గా నిర్మిస్తున్నారు. ఈ మూవీ 'గుణ 369' సక్సెస్ తర్వాత, సోషియో - ఫాంటసీ అడ్వెంచర్ జానర్‌లో ప్రొడక్షన్ హౌస్‌కి తొలిచిత్రంగా నిలిచింది. శ్రీమతి ప్రవీణ కడియాల, శ్రీమతి రామలక్ష్మి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

ప్రొడక్షన్ హౌస్ సుబ్రహ్మణ్య ప్రీ -లుక్‌ను రివిల్ చేసింది. పోస్టర్ సినిమాకోసం క్రియేట్ చేసిన ఫాంటసీ వరల్డ్ లోకి స్నీక్ పీక్‌ను అందిస్తుంది. మూవీ ఆర్ట్‌వర్క్ గ్రాండియర్‌గా వుంది. ఈ స్పెల్ బైండింగ్ లుక్ సినిమాపై ఎక్స యిట్మెంట్ క్రియేట్ చేసింది.

ప్రీమియం లార్జ్ ఫార్మాట్, ఐఎమ్ఎక్స్ థియేటర్‌లలోని ప్రేక్షకులకు అడ్వెంచర్ థ్రిల్‌ను అందించడానికి ఈ చిత్రాన్ని బిగ్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ గ్రాండ్ ప్రాజెక్ట్ విజువల్, ఎమోషనల్ ట్రీట్‌గా అద్భుతమైన కథలో సెట్ చేయబడింది. ఈ చిత్రం ఇప్పటికే 60% నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. పోస్టర్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముంబయిలోని ప్రముఖ రెడ్ చిల్లీస్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నాయి.



సుబ్రహ్మణ్య సినిమా టెక్నికల్‌గా ఉన్నతంగా ఉండబోతుంది. దీనికి టాప్ నాచ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కెజిఎఫ్‌సాలర్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, విఘ్నేష్ రాజ్ సినిమాటోగ్రాఫర్. విజయ్ ఎంకుమార్ ఎడిటర్. సప్తసాగరదాచే చార్లీ 777 ఫేమ్ ఉల్లాల్ హైదూర్ ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. పాన్ ఇండియా మూవీ సుబ్రహ్మణ్య తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

సాంకేతిక సిబ్బంది : బ్యానర్ : ఎస్‌జి మూవీ క్రియేషన్స్, సమర్పణ : శ్రీమతి ప్రవీణ కడియాల అండ్ శ్రీమతి రామలక్ష్మి, నిర్మాతలు : తిరుమల్ రెడ్డి, అనిల్‌కడియాల, దర్శకత్వం : పి.రతవిశంకర్, సంగీతం : రవి బస్రూర్, డిఓపి : విఘ్నేష్‌రాజ్, ఎడిటర్ : విజయ్ ఎం కుమార్, ప్రొడక్షన్ డిజైనర్ : ఉల్లాస్ హైదూర్, పీఆర్వో : వంశీ-శేఖర్ తదితరులు.

# 'మత్తువదలరా 2' టీజర్ లాంచ్

బ్లాక్‌బస్టర్ మత్తువదలరా స్వీకెల్‌గా 'మత్తువదలరా 2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహా కోడూరి లీడ్ రోల్‌లో తన సైడ్ కిక్‌గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఈ వీడియోను 10మందికి షేర్ చేయండి, 1 కిలోగ్రామ్ గుడ్‌లక్ కచ్చితంగా ఫ్రీ అంటూ... రితేష్ రానా మార్క్ హ్యూమర్‌తో టీజర్ ఓపెన్ అయ్యింది. వెన్నెల కిషోర్ కామెడీ ప్రెస్‌మీట్ తర్వాత శ్రీ సింహా, సత్య హీ టీమ్ ఏజెంట్లుగా పరిచయం అయ్యారు. అయితే, ఏజెంట్లు దొంగలుగా మారడం ద్వారా నేరేటివ్‌లో ఊహించని మలుపు వస్తోంది. టీజర్ రితేష్ స్టైల్‌లో టీవీ సీరియల్ ఎపిసోడ్‌తో హిలేరియస్‌గా ఎండ్ అయ్యింది. టీజర్ సూచించినట్లుగా, మత్తు వదలరా 2 కథనంలో మరిన్ని మలుపులతో క్రేజీ ఎంటర్‌టైనర్ ఉంటుంది. శ్రీ సింహ కోడూరి, సత్య పాత్రలు హిలేరియస్‌గా వున్నాయి. ఫరియా అబ్దుల్లా, సునీల్, అజయ్, రోహిణి తదితరుల పాత్రలు ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. సురేష్ సారంగం సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలిచింది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. మత్తువదలరా 2 సెప్టెంబర్ 13న విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీ సింహ కోడూరి మాట్లాడుతూ, జనరల్‌గా టీజర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చేటప్పుడు సినిమా గురించి చాలా చెప్పాల్సి వస్తుంది. ఈ సినిమా గురించి పెద్దగా ఏం చెప్పాల్సిన అవసరం లేకుండా పార్ట్ 1ని ఆడియెన్స్ పెద్ద హిట్ చేశారు. ఫస్ట్‌పార్ట్ థియేటర్స్‌లో ఎలా మిస్ అయ్యామని, థియేటర్స్‌లో చూసుంటే ఎక్స్‌పీరియన్స్ ఇంకా అదిరిపోయేదని కొంతమంది మెసేజ్‌లు చేశారు. వారందరి కోసం డబుల్ ది ఫన్, థ్రిల్ ఎక్స్‌పీరియన్స్ వుండేలా సెకండ్ పార్ట్ చేశాం. 13న థియేటర్స్‌లోకి వస్తుంది. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.



హీరోయిన్ ఫరియా అబ్దులా మాట్లాడుతూ, అందరం ఒకే ఫేజ్‌లో వున్నాం, సేమ్ హ్యూమర్‌తో వస్తున్నాం. ఇది చాలా ఫన్ జర్నీ. మూవీ చూసినప్పుడు మీకూ అర్థమౌతోంది. ఈ సినిమాలో ఓ పాట రాయడంతోపాటు పాడాను. అలాగే కొరియోగ్రఫీ కూడా చేశాను. ఆడియన్స్ సినిమాని కచ్చితంగా చాలా ఎంజాయ్ చేస్తారు' అన్నారు. డైరెక్టర్ రితేష్ రానా మాట్లాడుతూ, అందరికే నమస్కారం. మత్తు వదలరా ఫస్ట్ పార్ట్‌లోనే ఒక ఐడియాని ప్లాంట్ చేసి దాని నుంచి డైరెక్ట్ సీక్వెల్‌గా పార్ట్2 చేశాం. అందరం చాలా ఇష్టంతో చేశాం. మీరంతా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, ఆల్ ది బెస్ట్ టూ మత్తు వదలరా 2 టీం. చాలా పెద్ద సినిమా అవుతుందనే కాన్ఫిడెంట్‌గా వున్నాం. టీజర్ చూసాక ష్యూర్ షాట్ అనిపించింది. ఆ వీక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సినిమా ఇదే అవుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ మాట్లాడుతూ, మత్తు వదలరాతో నేను, తమ్ముడు డెబ్యు చేశాం. ఆ సినిమా పని చేసినప్పుడు ఎంత ఉత్సాహంగా అనిపించిందో, ఐదేళ్ల తర్వాత ఈ సినిమాకి పని చేస్తున్నప్పుడు అదే ఉత్సాహం రిక్రియేట్ అయ్యింది. ఈ సెకండ్ పార్ట్‌ని అందరూ థియేటర్స్‌లోనే ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉంది. అన్నారు. నిర్మాత చెర్రీ మాట్లాడుతూ, మత్తు వదలరా 2 కోసం రితీష్ మంచి కథ రాసుకొని వచ్చారు. టీజర్‌లో సినిమా, పాత్రలు ఎలా వుండబోతున్నాయో చూపించాం. రిలీజ్ లోపల ఇంకొంత కంటెంట్ వస్తుంది. సెప్టెంబర్ 13న సినిమాను థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

# తెల్ల మచ్చల నివారణ కోసం..



కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు** ... చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్యలు కలుగుతాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది. నిమ్మ, చక్కెర స్క్రబ్.. చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనేలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వాటర్ మాస్క్ :** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి. □

# సాధించగలమన్న నమ్మకంతో గెలుపు..

గెలుపు ఇచ్చే గుర్తింపు, ఆనందం.. మరెందులోనూ దొరకదు. అప్పటిదాకా పడ్డ శ్రమ కూడా ఇష్టంగానే తోస్తుంది. కానీ సాధించగలమన్న నమ్మకం ఉండాలి. అప్పుడే శ్రమైనా.. గెలుపైనా సాధ్యం! మానసి పరేఖ్.. వయసు, పెళ్లి, పిల్లలు కెరియర్‌కి అడ్డు కాదనుకున్నారు కాబట్టే ఉత్తమ జాతీయ నటిగా నిలిచారు. రిషబ్‌ను తలుచుకున్న ప్రతిసారీ ప్రగతి శెట్టి పేరు వినిపిస్తుంది. అంతా సందేహించినా.. ఆమె అతన్ని నమ్మారు మరి! ఉత్తమ నటుడిగా జాతీయ స్థాయిలో నిలబడటానికి సాయపడ్డారు. వీరి ప్రయాణాలివీ..



**అలసిపోయాకే.. అర్థమైంది....** సాధారణంగా సినిమా తారలకు ఇరవై ఏళ్ల వయసులో కెరియర్‌లో మంచి అవకాశాలు వస్తాయి. ముప్పై ఏళ్లు దాటేసరికి నెమ్మదిగా ఛాన్సులు తగ్గుతాయి. ఇదే పరిస్థితి పెళ్లి చేసుకున్న, తల్లైన నటీమణులూ ఎదుర్కొంటూ ఉంటారు. కానీ తాను మాత్రం ఇందుకు భిన్నం అంటున్నారు నటి మానసి పరేఖ్. పాప పుట్టాకే సినిమా అవకాశాలెన్నో అందుకున్నారు. మానసి.. ముంబయిలో పుట్టి పెరిగిన గుజరాతీ అమ్మాయి. తండ్రి మహేష్, తల్లి మనీష.. కూతురికి సంగీతంపై ఉన్న ఆసక్తి గమనించి అందులో శిక్షణ ఇప్పించారు. దాంతో పాఠశాల స్థాయిలో అనేక కార్యక్రమాల్లో విజేతగా నిలిచారు. గాయనిగా పలు ప్రముఖ ఛానెళ్ల రియాల్టీషోల్లోనూ పోటీపడి నిలిచారు. వాటి నుంచే పలు ప్రకటనలు, లఘుచిత్రాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. అలా ఆమె అడుగులు నటనవైపునకు మళ్లాయి. 'కీత్నీ మస్త్ హైజిందగీ', కసౌతీ జిందగీ కే, గులాల్ అండ్ సుమిత్ సంభాల్ లేగా వంటి టివి షోలతో గుర్తింపు పొందారు. బాలీవుడ్ చిత్రం 'ఉరి'లో నటించాక మరిన్ని ఛాన్స్‌లు అందుకున్నారు. అప్పటికే టివి రంగంలో తనకెంత అనుభవమున్నా.. మరింత నైపుణ్యం కోసం న్యూయార్క్‌లోని 'ద లీ స్ట్రాస్ బర్గ్ థియేటర్ అండ్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్'లో శిక్షణ తీసుకున్నారామె. తిరిగి వచ్చాక గాయకుడైన తన భర్త పార్థివ్ గోహిల్‌తో కలిసి చిత్ర నిర్మాణంపై దృష్టి పెట్టారు. వటిల్లో గుజరాతీ వెబ్ సిరీస్ 'డోంట్ డిస్టర్బ్', 'గోళ్కేరి' కచ్ ఎక్స్‌ప్రెస్ చిత్రాలు ఘన విజయం సాధిం చాయి. మానసి కచ్ ఎక్స్‌ప్రెస్ చిత్రానికే ఉత్తమ నటి అవార్డునూ అందుకున్నారు. రంగుల తెరపై కనిపించే అందమైన పాత్రల వెనక ఎంతో కఠోర శ్రమ దాగి ఉంటుంది. సంతోషంగా ఉన్నా, విచారంగా అనిపించినా, ఫిట్‌నెస్ లేకున్నా, నిద్రపట్టకపోయినా వేర్వేరు పరిస్థితుల మధ్య నటీనటులతో నిలకడగా పనిచేయాలి. ఇది ఒక్కోసారి సైనిక శిక్షణలా అనిపిస్తుంది. ఈ క్రమంలో ఓసారి అనారోగ్యా నికి గురయ్యా. వాచిపోయిన పాదాలు, కళ్లకింద నలుపు చూసి కెరియర్‌ని, జీవితాన్ని సమన్వయం చేసుకోవడంపై దృష్టిపెట్ట మన్నారు. ఇప్పుడు నా కుటుంబం, కూతురు, కెరియర్‌తో పాటు నాకోసమూ సమయం కేటాయించు కుంటున్నా. ఈ ప్రయాణంలో మా వారు పార్థివ్ సహకారం ఎంతో అంటారామె.

**విజయంలో అర్థభాగం ఆమెకే !..** గత ఏడాది రిషబ్ శెట్టి పుట్టినరోజు అభిమానులంతా శుభాకాంక్షలు చెబుతున్నారు. భార్య ప్రగతి ఈ సందర్భంగా ఆయనకో బహుమతి ప్రకటించారు. అది విన్న వారంతా ఆశ్చర్యపోయారు. రిషబ్ పేరుతో ఫౌండేషన్ ప్రారంభించారామె. అంతేకాదు ఆయన్ని ఆనందింపజేయడంలో దీన్ని మించిన బహుమతి లేదన్నారామె. రిషబ్ దాన్ని అంగీకరించడమే కాదు.. నా మనసు ప్రగతికి బాగా తెలుసు అని కితాబిచ్చారు. ఆయన కష్టనష్టాల్లో ప్రగతి నిజంగానే అండగా నిలిచారు.అ ందుకే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అయినా తాజా జాతీయ పురస్కారం ప్రకటించినప్పుడైనా ప్రగతినే తలుచుకున్నారు హీరోహీరోయిన్ల చుట్టూనే అంతా మూగారు. కానీ ఒకమ్మాయి మాత్రం ఆయనే దర్శకుడు.. ఆయన్ని కలుద్దాం రండంటూ స్నేహితు రాళ్లను తీసుకొచ్చింది. నిరాశలో ఉన్న ఆయనలో జీవం పోసిందామె. తనే ప్రగతి. తరవాత వాళ్లిద్దరూ ఒకే ఊరివాళ్లని రిషబ్ గ్రహించాక ఆమెతో స్నేహం చేశారు. అది కాస్తా ప్రేమగా మారింది. ప్రగతి అప్పటికే ఫ్యాషన్ డిజైనర్‌గా స్థిరపడ్డారు. రిషబ్‌ది ఇంకా నిరూపించుకోవాల్సిన దశ. ప్రగతి పట్టుబడటంతోనే వీరి బంధం పెళ్లి పీట లెక్కింది. కొలువుని వీడి రిషబ్ సినిమాలకు డిజైనర్‌గా మారారు ప్రగతి. కాంతార సమయంలో ఇంట్లో చిన్నపిల్లాడు, కడుపులో మరో బుజ్జాయి.. అయినా పిల్లాడిని



రిషబ్. వీళ్ల పరిచయం దగ్గర్నుంచే ఆమె అండగా నిలవడం ప్రారంభమైంది మరి. నటుడి కంటే ముందు రిషబ్ దర్శకుడిగా చేశారు. అప్పుడు నటనావకాశాలు వస్తాయని.. ఆయన నమ్మడమే అందుకు కారణం. రిక్కీ అనే సినిమా విడుదలయ్యాక టాక్ ఎలా ఉందో తెలుసుకోవడానికి బృందంతో కలిసి థియేటర్లకు వెళ్లారు. కొత్త దర్శకుడు కదా! ముందే నిల్చునానన ఎవరూ గుర్తుపట్టలేదు. సెల్ఫీలకోసమంటూ వెంటపెట్టుకుసెట్‌కి వెళ్లారు. పల్లెల చుట్టూ తిరిగి కాంతారా కోసం దుస్తులు డిజైన్లు చేశారు. ఒకటీ రెండూ కాదు ఏకంగా 1000 జతల్ని ఏడుగురు సహాయకులతో పూర్తిచేశారు. ప్రసవమైన కొద్దిరోజులకే తిరిగి పని ప్రారంభించారామె. అంతేకాదు, తెర వెనుక ఉండే ఆమె భర్తకోసం మేకప్ వేసుకున్నారు. పిల్లలతో కలిసి రాణి పాత్రలో నటించారు. 15 రోజులు నటిస్తే తెర మీద కనిపించేది రెండు నిమిషాలే! అయినా భర్తకు అవసరంలో సాయపడ్డానన్న సంతోషం ఆమెది. అన్నింటా ఇలా తోడుగా నడుస్తారు కాబట్టే.. నా విషయంలో అర్థభాగం ప్రగతిదే అంటారు. రిషబ్. □

# చిన్న విషయానికే అబద్ధాలా!



ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.

అంచనా వేయండి.. పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి. వాస్తవాలను వివరించండి.. వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పని చేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నా మని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్దాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి. □

# హద్దులు తప్పనిసరి..

భార్యాభర్తల మధ్య ఎంత ప్రేమైనా ఉండొచ్చు. కానీ కొన్ని హద్దులు మాత్రం తప్పనిసరిగా ఉండాలి.

★ పెళ్లి నిశ్చయం అవగానే అతనితో ప్రతి చిన్న విషయాన్నీ చర్చించడం మొదలు పెడుతున్నారా? ఈ తీరు సరి కాదు. అప్పటికి అవి సంతోషంగా అనిపించినా తర్వాత అవే సమస్యలుగా మారతాయి. మన ఇష్టాయిష్టాలను పంచుకోవడంలో తప్పులేదు. కానీ మన గతం గురించి పూసగుచ్చినట్లు ప్రతిదీ చెబితే భవిష్యత్తులో వైవాహిక జీవితంలో సమస్యలు తలెత్తవచ్చు. ★ మీ బలహీనతలను అవతలి వారితో విపులంగా పంచుకోవడమూ మంచిది కాదు. భవిషత్తులో అవే వారికి ఆయుధాలుగా మారతాయి.

★ మనమధ్యలో డబ్బు ప్రస్తావన రాకూడదు లాంటి మాటలు పక్కనపెట్టి.. ఆర్థికాంశాల గురించి తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. జీతం.. ఖర్చులు వంటివి ముందుగానే ప్రణాళిక వేసుకుంటే మంచిది. ఇద్దరూ ఉద్యోగస్థులైతే ఇంటిపని పంచుకోవడం వంటివి చర్చించు కోవడం తప్పనిసరి. అవతలి వ్యక్తి వీటికి సానుకూలంగానే ఉన్నారా తెలుసుకోండి. లేంటే పెళ్లి తర్వాత చిన్న విషయాలు అనుకున్నవే పెద్దగా మారి ఇబ్బందులు తెచ్చిపెడతాయి. □

# క్షమాపణ వేడుకుందాం



'మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములు గలవాడును, శాంత మూర్తియు అత్యంత కృపగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి. ఒకవేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాపపడి మీ దేవుడై యెహోవాకు తగిన నైవేద్యమును పానార్పణమును మీకు దీవెనగా అనుగ్రహించును, అనుగ్రహింపడని యెవడు చెప్పగలడు? (యోవేలు 2:13,14). నిజంగా ఇదెంత ప్రోత్సాహకరమైన వాక్యమో గమనించవచ్చు. మన పాపం బట్టి, తప్పిదాలను బట్టి మనం నిత్యనరకాగ్నికి చెందినవారం. అయితే దేవుడు తన కృప, ప్రేమను బట్టి మనల్ని తన మరణం ద్వారా రక్షించాడు. రక్షించబడిన మనం అలాగని ఏ పొరపాట్లు చేయకుండా జీవిస్తున్నామా? ఒకవిధంగా చెప్పాలంటే అవిశ్వాసిగా ఉన్నప్పుడు కంటే విశ్వాసిగా మారిన తర్వాత చాలామంది మరిన్ని ఘోరమైన తప్పిదాలు చేసి వుంటారు. మనలో పరిశుద్ధాత్మ దేవుడు ఉన్నాడు కాబట్టి, పొరపాట్లను ఆయన మనకు తెలియచేసి, వాటిని సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంటాడు. ఇదే కదా దేవుడు పైన కూడా హెచ్చరిస్తున్నాడు. సరే తప్పు జరిగిపోయింది, పర్వాలేదు, నిజమైన పశ్చాత్తాపంతో, దేవుడిని క్షమాపణ వేడుకుని, తిరిగి తనతో ఐక్యం కావాలని దేవుడు మనల్ని కరుణతో పిలుస్తున్నాడు. చాలామంది దేవుడు తమల్ని క్షమించలేనన్ని తప్పులు చేశామని, ఆయన చెంతకు వచ్చేందుకు సంకోచిస్తుంటారు. దేవాదిదేవుడు క్షమించలేని పాపమంటూ లేదు. దేవుడికి వేరుగా మనం ఏమాత్రం జీవించలేం. కాబట్టి, తప్పు చేసినవారు ఎవరైనా ఆలస్యం చేయకుండా ఆయన చెంతకు చేరి, క్షమాపణ వేడుకోవాలి. అప్పుడే మనకు నెమ్మది, సంతోషం ఉంటుంది. దేవుడితో మన ఆత్మ పెనవేసుకుని జీవించినప్పుడే మనకు ఆనందం ఉప్పొంగిపోతుంది. దేవుడితో నిత్యం మన అనుబంధాన్ని కొనసాగిద్దాం. ప్రతిరోజు ఎన్ని తప్పులు చేసినా, చేసిన ప్రతిసారి దేవుడిని క్షమాపణ అడగాలి. ఒకవేళ ఇతరులపట్ల తప్పు చేస్తే, కూడా వెంటనే వారిని కూడా క్షమించమని అడగాలి. ఇలా దేవుడితోను మనుష్యులతో సమాధానంతో ముందుకు సాగిపోవడమే అసలైన క్రైస్తవ జీవితం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పప్పులతో కూర రుచులు

పెసలూ శనగల్లాంటివి నానబెట్టి మొలకలొచ్చాక తింటుంటాం కదా! ఈ పోషకాల గనులు ఎంత మంచివని చెప్పినా.. పిల్లలకు పెద్దగా నచ్చవు. మరి వాళ్లు పేచీ పెట్టకూడదంటే.. వాటితో కూరలు చేస్తే సరి.. వద్దనకపోగా, ఇంకా కావాలంటారు. అదిరే రుచి అదనంగా వస్తుంది మరి! ఏ పప్పులనైనా ముందు రోజు రాత్రి కడిగి, నానబెట్టాలి. మర్నాడు ఉదయం ఆ నీళ్ల వడకట్ట, ఉడికించాలి.

## శనగలతో..



**కావలసినవి :** కొబ్బరిపాలు-అర కప్పు, ఉల్లిపాయ ముక్కలు-ముప్పావు కప్పు, శనగలు-రెండు కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, నూనె-5 చెంచాలు, సన్నగా తరిగిన అల్లం-టేబుల్ స్పూన్, వెల్లుల్లి తరుగు-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-అర చెంచా, కారం, గరం మసాలా, కర్రీ పౌడర్, జీలకర్ర పొడి-చెంచా చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-అర చెంచా, ఉల్లి, టొమాటో, నిమ్మచెక్కలు- అలంకరించేందుకు.

**తయారీ :** కడాయిలో నూనె వేడయ్యాక.. ఉల్లి, అల్లం, వెల్లుల్లి తరుగులను వేయించాలి. ఇవి లేత గోధుమ రంగులోకి మారాక.. ఉడికిన శనగలు, కారం, గరం మసాలా, కర్రీ పౌడర్, జీలకర్ర పొడి, ఉప్పు, పసుపు.. ఇలా అన్నీ జతచేసి సన్న సెగ మీద మగ్గనివ్వాలి. ఇందుకు ఐదు నుంచి ఆరు నిమిషాలు పడుతుంది. తర్వాత కొబ్బరి తురుము, కొబ్బరి పాలు జోడించి, మరోసారి కలియ తిప్పాలి. దగ్గరగా అయ్యాక.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి దించేయాలి. ఇక ఉల్లి, టొమాటో, నిమ్మచెక్కలతో అలంకరిస్తే సరి.. ఎప్పుడెప్పుడూ తిందామా అనిపించేట్లు ఊరిస్తుందీ శనగల కూర.

## పెసరలతో...



**కావలసినవి :** నూనె-3 చెంచాలు, పెసలు-ముప్పావు కప్పు, ఉల్లి, టొమాటో తరుగు-పావు కప్పు, చొప్పున, పచ్చిమిర్చి ముక్కలు-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద-టేబుల్ స్పూన్, పసుపు, ఆమ్‌చూర్ పౌడర్, గరం మసాలా, బెల్లంపొడి-అర చెంచా చొప్పున, కశ్మీరీ కారం, ధనియాల పొడి, ఆవాలు, జీలకర్ర-చెంచా చొప్పున, ఇంగువ-చిటికెడు, కొత్తిమీర తరుగు-పావు కప్పు.

**తయారీ:** కుక్కర్‌లో నూనె వేడయ్యాక.. ఆవాలు, జీలకర్ర వేయాలి. అవి చిటపటలాడుతున్నప్పుడు ఇంగువ, ఆ వెంటనే ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చిమర్చి ముక్కలు వేసి కలియ తిప్పాలి. అవి దోరగా వేగి, మంచి వాసన వస్తుండగా టొమాటో తరుగు, పసుపు, ధనియాల పొడి, కశ్మీరీ కారం, ఆమ్‌చూర్ పౌడర్ గరం మసాలా, బెల్లం పొడి, ఉప్పు, ఉడికించిన పెసలు, మూడు కప్పుల నీళ్ల జోడించి ఒక విజిల్ వచ్చేదాకా ఉడికించాలి. ఆవిరి పోయాక.. మూత తీసి, కొత్తిమీర తరుగు చల్లాలి.

## రాజ్మాతో...



**కావలసినవి :** రాజ్మా (రెడ్ బీన్స్) గింజలు-కప్పు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు- ముప్పావు కప్పు, టొమాటో గుజ్జు-కప్పు, అల్లం వెల్లుల్లి పచ్చిమర్చి ముద్ద- టేబుల్ స్పూన్, ఉప్పు-రుచికి సరిపడా, పసుపు- అర చెంచా, కశ్మీరీ కారం-రెండు చెంచాలు, ధనియాల పొడి, జీలకర్ర, జీలకర్ర పొడి, గరంమసాలా, ఆమ్‌చూర్ పౌడర్, పంచదార-చెంచా చొప్పున, మెంతి ఆకులు పొడి-రెండు చెంచాలు, వెన్న-3 చెంచాలు, కొత్తిమీర తరుగు-చారెడు, కీరదోస, టొమాటో స్లైసులు-అలంకరించేందుకు.

**తయారీ :** కడాయిలో వెన్న కరిగాక.. జీలకర్ర, అది వేగాక.. అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉల్లి తరుగులను వేయించాలి. అవి బంగారు రంగులోకి మరాకా.. పసుపు, ఉప్పు, ధనియాల పొడి, కశ్మీరీ కారం, జీలకర్ర పొడి, గరంమసాలా, టొమాటో గుజ్జు వేసి కలియ తిప్పాలి. టొమాటో పచ్చి వాసన పోయేదాకా వేయించాలి. అందులో ఉడకబెట్టిన రాజ్మా, ఆమ్‌చూర్ పౌడర్, అర కప్పు నీరుళ్లు జోడించి, సన్న సెగ మీద ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చివర్లో పంచదార, మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి దించేసి.. కీరదోస, టొమాటో స్లైసులతో అలంకరించాలి. అంతే.. ఘుమఘుమలాడే 'రాజ్మా కూర' తయారైపోతంఉది. ఇది అన్నం, రొట్టెలు ఎందులోకి అయినా అనువుగా ఉంటుంది.

## బఠాణీలతో....



**కావలిసినవి :** బఠాణీలు-కప్పున్నర, ఉల్లి తరుగు, టొమాటో గుజ్జు-కప్పు చొప్పున, జీడిపప్పులు-10, పచ్చిమిర్చి-2, వెల్లుల్లిపాయ-1, వెన్న, నెయ్యి-టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, జీలకర్ర-అరచెంచా చొప్పున, ఉప్పు-రుచికి సరిపడా, బిర్యానీ ఆకు-1, దాల్చినచెక్క-అంగుళం ముక్క, ధనియాల పొడి, గరంమసాలా, పంచదార-చెంచా చొప్పున, కశ్మీరీ కారం-2 చెంచాలు, ఫ్రెష్ క్రీమ్-2 టేబుల్ స్పూన్లు, మెంతి ఆకుల పొడి - చెంచా.

**తయారీ :** జీడిపప్పులను అరగంట నానబెట్టాలి. ఉల్లి తరుగు, నానిన జీడిప్పు, పచ్చిమిర్చి, పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలను జార్‌లో వేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో వెన్న, నెయ్యి వేడయ్యాక.. బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, జీలకర్ర, వేసి సన్న సెగ మీద కాస్త వేయించాలి. అందులో ఉల్లి తరుగు, పచ్చిమర్చి మిశ్రమం జోడించి.. రెండు నిమిషాలు కలియబెడుతూ వేయించాలి. దీనికి టొమాటో గుజ్జు, ఉడకబెట్టిన బఠాణీలు, అర కప్పు నీళ్ల, పంచదార, గరంమసాలా, ధనియాల పొడి, కశ్మీరీ కారం, ఉప్పు, పసుపు జోడించి సన్న సెగ మీద ఉడికించాలి. ఐదారు నిమిషాల తర్వాత.. ఫ్రెష్ క్రీమ్, మెంతి ఆకుల పొడి వేసి, దించేసేనత సరి.. రుచికరమైన బాఠాణీల కూర సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. ఇది చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

## సోయాబీన్‌తో..



**కావలసినవి :** సోయా బీన్-కప్పు, ఉల్లిపాయలు-2, కొబ్బరి తురుము-ముప్పా కప్పు, నూనె-4 చెంచాలు, పసుపు-అర చెంచా, ఉప్పు-రుచికి సరిపడా, మిరియాలు, జీలకర్ర, ధనియాలు-2 చెంచాల చొప్పున, ఎండుమిర్చి-4,వెల్లుల్లి-అరపాయ, ఆవాలు-చెంచా, కరివేపాకు-3 రెబ్బలు.

**తయారీ :** ఉల్లిపాయలు సన్నగా తరగాలి. మిరియాలు, జీలకర్ర, ధనియాలు, వెల్లుల్లి, ఎండుమిర్చిలను మెత్తగా గ్రైండ్ చేసి పక్కనుంచాలి. కడాయిలో 3 స్పూన్ల నూనె కాగనిచ్చి.. ఆవాలు వేయాలి. అవి చిటపట లాడుతుండగా కరివేపాకు, ఉల్లి తరుగు వేయాలి. అది దోరగా వేగాక.. ఉడికించిన సోయాబీన్ గింజలు, పసుపు, నూరిన మసాలా పేస్టు, పావు కప్పు నీళ్లు జతచేసి ఉడికించాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత.. మిగిలిన చెంచా నూనె చల్లి.. కలియ తిప్పి దించేయాలి. అంతే.. నోరూరించే 'సోయా బీన్ ఇగురు' తయారై పోతుంది. ఇది అన్నం కంటే చపాతీలు, పూరీల్లోకి మరింత బాగుంటుంది. □

## ఈ పండ్లలో విటమిన్-సి పుష్కలం

నారింజలో 53 మిల్లీ గ్రాముల సి-విటమిన్ ఉంటుంది. గుప్పెడు వల్ల ద్రాక్ష తింటే 181 మి.గ్రా సి-విటమిన్ లభ్యమవుతుంది. అంటే ★ వంద గ్రాముల నారింజ పండ్లకంటే మూడు రెట్లు ఎక్కువ ★ వంద గ్రాముల ఫైనిపిల్ తింటే 47మి.నరగా. సి-విటమిన్ ఉంటుంది. చిన్న జామకాయ తింటే 228 గ్రాముల అత్యధిక విటమిన్-సి అందుతుంది. □



## బుచ్చిబాబు టోర్నీలో తమిళనాడు ఘన విజయం

**ఢిల్లీ:** దేశవాళ్లీ టోర్నమెంట్ అయిన బుచ్చిబాబు టోర్నీ-2004లో స్టార్లతో కూడిన ముంబై క్రికెట్ జట్టు దారుణ పరాభవానికి గురైంది. తమిళనాడు నిర్దేశించిన 510 పరుగుల భారీ ఛేదనలో ముంబై 223 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తమిళనాడు 286 పరుగుల తేడాతో ఘన విజయం నమోదు చేసి సెమీ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టింది. ముబయి జట్టులో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. ఈ టోర్నీలో ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న అయ్యర్ తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన మ్యాచ్‌లో తీవ్ర నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔటయిన శ్రేయస్ రెండో ఇన్నింగ్స్‌లో 22 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగులకే పరిమితిమైన సూర్యకుమార్ యాదవ్ ఈ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు రాలేదు. ఇక సర్ఫరాజ్ డకౌట్ అయ్యాడు. ముంబై జట్టు బ్యాటర్లలో షామ్స్ ములానీ 68 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. తమిళనాడు బౌలర్లలో అచ్యుత్ 3 వికెట్లు, సాయి కిషోర్ 3 వికెట్లు తీశారు.

## బ్యాడ్మింటన్‌లో భారత్ పతకం ఖాయం

**ఢిల్లీ:** పారాలింపిక్స్-2024లో భారత్ బ్యాడ్మింటన్ ప్లేయర్లు అదరగొట్టారు. సుహాస్ యతిరాజ్, సుకాంత్ కదమ్ ఇద్దరూ ఎస్ఎల్-4 విభాగంలో సెమీ ఫైనల్‌కు చేరుకుని దేశానికి పతకం ఖాయం చేశారు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఎస్ఎల్-4 విభాగంలో సుకాంత్ థాయ్‌లాండ్‌కు చెందిన ప్లేయర్ సిరిపోంగ్ టీమర్రోమ్‌ను ఓడించి గ్రూప్ బిలో చివరి నాలుగు స్థానాల్లో నిలిచాడు. అంతకు ముందు తన మొదటి గ్రూప్ మ్యాచ్‌లో మలేషియాకు చెందిన అమీన్ ఎమ్‌హెచ్‌డి బుర్హానుద్దీన్‌ను ఓడించాడు. టాప్ సీడ్ సుహాస్ తన గ్రూప్-ఎలో ఇండోనేషియాకు చెందిన హిక్మత్ రామ్దిని, కొరియాకు చెందిన క్యుంగ్ షిన్‌లను ఓడించి సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకున్నాడు. రెండు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు సెప్టెంబరు 1వ తేదీన జరగనున్నాయి. కాగా సుహాస్ యతిరాజ్, సుకాంత్ కదమ్ ఇద్దరు షట్లర్లు సెమీస్‌లో పోటీ పడనున్నారు. గెలిచిన వారు ఫైనల్‌కు వెళ్తారు. దీంతో స్వర్ణం కాని, రజతం కాని భారత్‌కు ఖాయమనేది తేలిపోయింది. సెమీస్‌లో ఓడిపోయిన ఆటగాడు మూడో స్థానం కోసం కాంస్య పతక పోరుకు సిద్ధమవుతాడు. దీని ప్రకారం భారత్‌కు బ్యాడ్మింటన్‌లో రెండు పతకాలు వచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. కాగా ఇప్పటికే పారాలింపిక్స్‌లో శుక్రవారం ఒక్క రోజునే భారత్ 4 పతకాలను గెలుచుకుంది. వాటిలో మూడు షూటింగ్ విభాగంలోను, ఒకటి పరుగు విభాగంలో వచ్చాయి. ఈ నాలుగింటిలో ఒకటి స్వర్ణం కాగా, మరొకటి రజతం, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ ఎస్‌హెచ్-1లో అవని లేఖరా స్వర్ణ పతకం, ఇదే విభాగంలో మోనా అగర్వాల్ కాంస్య పతకం, పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్-1 ఈవెంట్‌లో మనీష్ నర్వాల్ రజత పతకం, 100 మీటర్ల 135 విభాగం పరుగులో ప్రీతి పాల్ కాంస్య పతకాన్ని సాధించారు.

## యుఎస్ ఓపెన్‌లో ఒలింపిక్ విజేతలకు ఝులక్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక యుఎస్ ఓపెన్‌లో సంచలనాల పర్వం కొనసాగుతోంది. పారిస్ ఒలిపిక్స్-2024లో పతకాలు కొల్లగొట్టిన ముగ్గురు ప్రపంచ టాప్ క్రీడాకారులు అనూహ్యంగా గ్రాండ్‌స్లామ్ నుండి నిష్క్రమించారు. తొలుత పారా ఒలింపిక్స్‌లో రజత పతక విజేత, ప్రపంచ టెన్నిస్ సంచలనాలకు కేరాఫ్ అయిన కార్లోస్ అల్కరాజ్ రెండో రౌండ్‌లోనే ఓటమి పాలవ్వగా, ఆ షాక్ నుండి తేరుకునే లోపే పారిస్ ఒలిపింక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన టాప్ సీడ్ ఒవాక్ జకోవిచ్ సైతం పరాజయం పాలయ్యాడు. ఇక కాంస్య పతకంతో మెరిసిన లొరెంజో ముసెట్టి ఖేల్ కూడా మూడో రౌండ్‌లోనే ముగిసింది. ఫేవరెట్‌గా యూఎస్ ఓపెన్‌లో అడుగు పెట్టిన అల్కరాజ్ 74వ ర్యాంకర్ బోటిక్ చేతిలో ఓటమి చెంది బిత్తరపోగా, ఆస్ట్రేలియా కెరటం అలెక్సీ పొపిరిన్ పట్టుదల ముందు జకోవిచ్ తలొగ్గాడు. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో అలెక్సీ 6-4, 6-4, 2-6, 6-4తో జకో జోరును అడ్డుకున్నాడు. అలాగే పారిస్‌లో కంచు మోత మోగించిన లొరెంజో ముసెట్టి పోరాటినిక బ్రాండన్ నకషిమ చెక్ పెట్టాడు.

# ఇక ఒకే ఓవర్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ క్యాన్సిల్!

### రెండు బౌన్సర్‌లను బౌల్డ్ చేయడం రద్దు

### బౌలర్లకు భారత్ క్రికెట్ బోర్డు ఝులక్

### ఐపిఎల్ మెగా వేలానికి ముందే షాకింగ్ న్యూస్



**ఢిల్లీ:** మెగా వేలానికి ముందే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నిబంధనల్లో మార్పులు చేసేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకోనుంది. ఆటను ఆసక్తికరంగా మార్చేందుకు ఐపీఎల్-2024లో రెండు మార్పులు తీసుకొచ్చింది. ఒకే ఓవర్‌లో ఇంపాక్ట్ ప్లేయర్, రెండు బౌన్సర్‌లను బౌల్డ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇంపాక్ట్ ప్లేయర్ జట్టుకు అదపు ఆటగాడిని ఆడే అవకాశం ఇవ్వగా, బౌలర్లకు రెండు బౌన్సర్ల రూపంలో పెద్ద ఆయుధం లభించింది. అయితే ఈ నియమాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం ఆట సమతుల్యతకు భంగం కలిగిస్తోందనే వాదన తెరముందుకు వచ్చింది. ప్రధానంగా ఇంపాక్ట్ ప్లేయర్ నియమాన్ని తొలగించాలనే డిమాండ్ వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ రెండు నిబంధనలను భారత్ క్రికెట్ బోర్డు మరల సమీక్షిస్తోంది. ఈ రెండు నిబంధనలను తొలగిస్తే అది బ్యాట్స్‌మెన్‌పై ప్రభావం చూపుతుందని, కానీ ఖచ్చితంగా బౌలర్ల చేతి నుండి పెద్ద ఆయుధం పోతుంది. కాగా టీ20 అనేది బ్యాట్స్‌మెన్‌ల ఫార్మాట్ అని నమ్ముతుంటారు. బౌలర్లు తమను తాము రక్షించుకునేందుకు చాలా తక్కువ అవకాశాలు కలిగి ఉంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారత్ క్రికెట్ బోర్డు ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ టొమెస్టిక్ టి20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం ఈ నియమాన్ని తీసుకొచ్చింది. బౌలర్లను ఒకే ఓవర్లో రెండు బౌన్సర్లు వేయడానికి అనుమతించడం ద్వారా ప్రయోగాలు చేసింది. దీన్ని క్రికెటర్లు ఘనంగా స్వాగతించారు. అక్కడ విజయం సాధించిన తర్వాత, దీన్ని 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అమలు చేసింది. అయితే అంతర్జాతీ య క్రికెట్‌లో ఒక బౌన్సర్ మాత్రమే అనుమతించనున్నారు. అందుకే ఇప్పుడు వాటిని తొలగించాలని క్రికెట్ బోర్డు ఆలోచన చేస్తోంది. అయితే ఒకవైపు ఇద్దరు బౌన్సర్ల నిబంధనను స్వాగతించగా, ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనపై మాత్రం దుమారం రేగింది. దీంతో 12 మంది ఒకే మ్యాచ్‌లో ఆడగలిగారు. అదే సమయంలో బౌలర్లు కూడా ఘోర పరాజయం పాలయ్యారు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ చివరి సీజన్‌లోనూ అత్యధిక స్కోరింగ్ నమోదైంది. అయితే ఈ నింధనలపై చాలా వివాదాలు రావడంతో భారత్ క్రికెట్ బోర్డు వీటిపై సమీక్షిస్తోంది.

## వెస్ట్ ఢిల్లీ లయన్స్ విజయం

### ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో 7 బంతుల్లో 5 సిక్స్‌లు కొట్టిన క్రిష్



**ఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డిపిఎల్)లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ విజయం సాధించింది. డిపిఎల్-2024 సీజన్‌కు సంబంధించి 21వ మ్యాచ్ వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు, సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్‌కు మధ్య జరిగింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో గెలుపు నమోదు చేసింది. తొలుత ఆడిన పశ్చి ఢిల్లీ జట్టు 20 ఓవర్లలో 178/5 స్కోరు చేయగా, దక్షిణ ఢిల్లీ 15 ఓవర్లు మాత్రమే ఆడగా, 123/5 స్కోరు చేసినప్పటికీ జట్టు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. తొలుత టాస్ గెలిసి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్ క్రిష్ యాదవ్ అంకిత్ కుమార్‌తో కలిసి తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అంకిత్ 21 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 28 పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హృతిక్ షొకీన్ వేగంగా పరుగులు చేయడంలో విఫమయ్యాడు.


18 బంతుల్లో 16 పరుగులతో నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అదే సమయంలో మరో ఎండ్ నుండి క్రిష్ తన తుపాన్ బ్యాటింగ్‌ను కొనసాగించాడు. చివరికి సెంచరీని కూడా సాధించగలిగాడు. క్రిష్ 68 బంతల్లో 106 పరుగులు చేశాడు. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు కూడా ఉన్నాయి. దీంతో వెస్ట్ ఢిల్లీ లయన్స్ 5 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసి విజయం సాధించింది. సౌత్ ఢిలీన సూపర్ స్టార్స్ తరపున రాఘవ్ సింగ్ 2 వికెట్లు తీశాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సౌత్ ఢిల్లీకి బ్యాడ్ స్టార్స్ లభించింది. ఓపెనర్ సౌరభ్ దేస్వాల్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టాడు ప్రియాంష్ ఆర్య వేగంగా పరులు చేసేందుకు ప్రయత్నించి 9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 24 పరుగులు చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ ఆయుష్ బడోని దూకుడు చూపించాడు. అతను కేవలం 7 బంతుల్లో 5 సిక్సర్లు కొట్టి 30 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే అతను ఔట్ అయిన వెంటనే మిగిలిన బ్యాట్‌మెన్స్ త్వరగా పరుగులు చేయలేకపోయారు. దీని కారణంగా, సౌత్ ఢిల్లీ ఆట ఆగిపోయే సమయానికి నిర్ణీత స్కోరు కంటే 4 పరుగులు వెనకబడి ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత సెంచరీలు ఆడిన వెస్ట్ ఢిల్లీకి చెందిన క్రిష్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

## రెండోటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఆలౌట్

### 256 పరుగుల ఆధిక్యంలో ఇంగ్లండ్



**ఢిల్లీ:** రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక స్వల్ప స్కోరుకే పరిమితమైంది. ఇంగ్లండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 196 పరుగులకే శ్రీలంక ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోరు 358/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ 427 పరుగులకు ఆలౌట్ అయింది. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో 5 వికెట్లు, మిలాన్ రత్నాయకే 2 వికెట్లు, లహేరు కుమార మరో 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక 55.3 ఓవర్లలో 196 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇక 256 పరుగుల అధిక్యంలో ఇంగ్లండ్ కొనసాగుతోంది. కమిందు మెండీస్ 120 బంతుల్లో 74 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లతో ఒంటరి పోరాటం చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, అట్కిన్‌సన్, ఒలీ స్టోన్, మాథ్యూ పాట్స్ తలా 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ కోల్పోయి 25 పరుగులు చేసింది. డాన్ లారెన్స్ 7 పరుగులకే ఔట్ కాగా, కెప్టెన్ ఓలీ పోప్ (2 బ్యాటింగ్), బెన్ డకెట్ (15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. చేతిలో 9 వికెట్లు ఉన్న ఇంగ్లండ్ ఓవరాల్‌గా 256 పరుగుల ఆధిక్యతలో ఉంది. కాగా ఇంగ్లండ్ యువ పేస్ బౌలర్ అట్కిన్‌సన్ 115 బంతుల్లో 118 పరుగులు, 14 ఫోర్లు, 4 సిక్సులు చేసి లార్డ్స్ ఆనర్ బోర్డులో చోటు దక్కించుకున్నాడు. శ్రీలంకతో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో అద్భుత బ్యాటింగ్ ఆకట్టుకున్న అట్కిన్‌సన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 26 ఏళ్ల అగ్కిన్‌సన్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇదే తొలి శతకం కావడం విశేషం. గత నెలలో వెస్టిండీస్ సిరీస్ ద్వారా లార్డ్స్‌లోనే అంతర్జాతీయ టెస్టు అరంగేట్రం చేసిన అతడు ఆడిన మొదటి మ్యాచ్ 2 ఇన్నింగ్స్‌ల్లో 5 వికెట్ల ప్రదర్శనతో మొత్తం 12 వికెట్లు తీసి ఇప్పటికే లార్డ్స్ ఆనర్ బోర్డులో తన పేరు నమోదు చేసుకున్నాడు. ఇప్పుడు బ్యాటింగ్ ప్రతిభతో మరోసారి అందులో చోటు దక్కించుకున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.